జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జ్‌లు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

కృష్ణ బుధవారం 14 జనవరి 2026 సంపుటి : 01 సంచిక : 14 పేజీలు : 12 వెల : 4/- PRGI No. APTEL/26/A0119,
విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి
Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## నిధులు పొందిన రాష్ట్రాల్లో
# ఏపీ మూడోది




- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్
- గత 19 నెలల్లో ఆరోగ్య రంగానికి 48 శాతం నిధులు తమ శాఖ వెచ్చించింది
- మిగిలిన నిధుల విడుదల కోసం కేంద్ర ఆర్థిక శాఖతో తక్షణమే చర్చించాలి
- పూర్తి స్థాయిలో కేంద్ర సాయం సాధించాలని అధికారులకు మంత్రి ఆదేశం
- ఏపీలో ఎన్డీయే ప్రభుత్వ కృషిని కేంద్రం గుర్తించింది

**అమరావతి**

15వ ఆర్థిక సంఘం సిఫార్సు మేరకు రాష్ట్రంలో ఆరోగ్య రంగానికి రూ. 567 కోట్ల గ్రాంట్‌ను కేంద్రం విడుదల చేసిందని ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఇవి ఆఖరి విడత నిధులని ఆయన తెలిపారు. గత 19 నెలల్లో ఆరోగ్య రంగానికి 48 శాతం నిధులు తమ శాఖ వెచ్చించిందని వివరించారు. మంగళవారం రాజధాని అమరావతిలో ఉన్నతాధికారులతో 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ వ్యయంపై మంత్రి సత్యకుమార్ సమీక్షించారు. అనంతరం - మిగతా3లో




## భారత ఆవిష్కరణలకు నెట్‌ఫ్లిక్స్ చేయూత

- కేంద్ర ప్రభుత్వంతో కీలక భాగస్వామ్యం
- కేంద్ర ప్రభుత్వంతో చేతులు కలిపిన నెట్‌ఫ్లిక్స్
- 'నయే భారత్ కీ నయీ పెహచాన్' పేరుతో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం
- 8 భారత స్టార్టప్‌ల విజయగాథలపై యానిమేటెడ్ చిత్రాలు
- వివిధ యూనివర్సిటీల విద్యార్థులతో చిత్రాల రూపకల్పన
- ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా ఈ కార్యక్రమం

## ప్రభుత్వ బడుల్లో చదివిన
# విద్యార్థుల ప్రతిభ

**అభినందించిన సీఎం చంద్రబాబు**



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు మరియు ఇతర వెనుకబడిన తరగతులకు చెందిన పిల్లలకు ఉచిత, నాణ్యమైన ఆవాస విద్యను అందించే లక్ష్యంతో 1983లో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలను ప్రారంభించింది. ప్రస్తుతం, రాష్ట్రవ్యాప్తంగా 67 బాలుర సంస్థలు మరియు 123 బాలికల సంస్థలతో కలిపి మొత్తం 190 సాంఘిక సంక్షేమ గురుకుల సంస్థలు ఐదవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు విద్యను అందిస్తూ పనిచేస్తున్నాయి. 2022లో, అన్ని ఏపీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ మరియు జూనియర్ కళాశాలలకు 'డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకులాలు'గా పేరు మార్చబడింది. 2025-26 యొక్క ముఖ్య విజయాలు.. ఎస్సెస్సీ ఉత్తీర్ణత శాతం: 98.59 శాతం, ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత శాతం: 98.41 శాతం,ఎ షైనింగ్ స్టార్ అవార్డుల కింద - మిగతా3లో

## క్షుద్ర రాజకీయాలు మానుకోకుంటే నీకు రాజకీయ గల్లంతే

**జగన్‌కు మంత్రి సవిత హెచ్చరిక**

**టీఆర్ఎస్ పార్టీవాళ్లకు, మీకున్న చీకటి ఒప్పందం ఏమిటి?**



**పెనుకొండ/శ్రీసత్యసాయి**

'రాయలసీమను సస్య శ్యామలం చేయాలని సీఎం చంద్రబాబునాయుడు అహర్నిశలు కృషి చేస్తుంటే, రాయలసీమ బిడ్డగా సహకరించడం మానేసి, జగన్ విషం కక్కుతున్నారు... స్వార్థ రాజకీయాల కోసం అన్నదమ్ముల్లా ఉండే తెలంగాణా, ఏపీ ప్రజల మధ్య బీఆర్ఎస్ నేతలతో కలిసి చిచ్చుపెడుతున్నారు.... కోర్టులో కేసులు వేసి, రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని నేనే ఆపించానని బీఆర్ఎస్ - మిగతా3లో



## రాష్ట్రాలకు సుప్రీం హెచ్చరిక

- విద్యాసంస్థలు, ఆసుపత్రులు, బస్టాండ్లు, క్రీడా సముదాయాలు, రైల్వే స్టేషన్ల వంటి ప్రజా ప్రదేశాల నుంచి వీధి కుక్కలను తొలగించాలి
- వాటిని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన డాగ్ షెల్టర్లకు తరలించాలి
- రాష్ట్రాలు సరైన చర్యలు తీసుకోకుంటే పెద్దలను, పిల్లలను కుక్కలు కరిస్తే అధిక మెత్తంలో రాష్ట్రాలు పరిహారం చెల్లించేలా ఆదేశిస్తాం
- అదేవిధంగా కుక్కలకు ఫుడ్ పెట్టేవారు వారి ఇంట్లోని వాటిని పెంచుకొని అక్కడే వాటికి తిండిపెట్టండి".

# ప్రజలతో మమేకమై..




- ప్రజల ఆశయాల సాధనకు అండగా ఉంటానని హామీ
- సంక్రాంతి వేడుకల్లో సీఎం చంద్రబాబు..
- తెలుగు ప్రజలకు భోగి శుభాకాంక్షలు తెలిపిన ఏపీ సీఎం చంద్రబాబు
- భోగి మంటలు ప్రతి కుటుంబానికి కొత్త వెలుగులు తేవాలని ఆకాంక్ష
- అందరి జీవితాలు భోగభాగ్యాలతో వర్ధిల్లాలని మనసారా కోరుకుంటున్నట్లు వెల్లడి

**తిరుపతి**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సొంత గ్రామమైన నారావారిపల్లెలో సంక్రాంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలతో కలిసి సరదాగా గడిపారు. తన నివాసం ముందున్న మైదానంలో చుట్టుపక్కల ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన గ్రామీణ క్రీడా పోటీలను సీఎం చంద్రబాబు, నారా భువనేశ్వరి దంపతులు స్వయంగా వీక్షించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేసి, పిల్లలతో ఫొటోలు దిగి వారిలో ఉత్సాహం నింపారు. ఈ వేడుకల్లో నారా, నందమూరి కుటుంబాలకు చెందిన చిన్నారులు కూడా పాల్గొనడం విశేషం. సొంతూరులో పండుగ జరుపుకొంటూనే.. అటు కుటుంబ సభ్యులు, ఇటు సామాన్య ప్రజలతో సమయాన్ని గడుపుతూ.. సీఎం అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. రాజకీయ హడావుడికి దూరంగా, గ్రామీణ వాతావరణంలో జరిగిన ఈ వేడుకలు స్థానికుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. - మిగతా3లో




## త్వరలో తీపి కబురు

- ఈపీఎఫ్ఓ, ఈఎస్ఐసీ వేతన పరిమితి పెంపు?
- ఉద్యోగుల సామాజిక భద్రతా పథకాలను మరింత బలోపేతం
- ప్రస్తుత సమాచారం ప్రకారం, ఈ రెండు సంస్థల వేతన పరిమితిని నెలకు రూ.25,000 నుంచి రూ.30,000 మధ్య స్థాయికి పెంచాలని భావిస్తోంది

## ఆపరేషన్ సిందూర్ కొనసాగుతోంది



- పాకిస్తాన్‌కు చుక్కలు చూపిస్తాం
- భవిష్యత్‌లో ఎలాంటి కవ్వింపు చర్యలు ఎదురైనా వాటిని సమర్థవంతంగా ఎదుర్కొంటాం
- ఆర్మీ చీఫ్ హెచ్చరిక



## ఇరాన్‌లో భగ్గుమన్న ప్రజాగ్రహం

- నిరసనల్లో 2 వేల మంది మృతి
- ఇరాన్‌లో నిరసనల్లో వేల మంది మృతి
- రాయిటర్స్‌కు వెల్లడించిన ఇరాన్ ప్రభుత్వ అధికారి
- ఆర్థిక సంక్షోభంతో దేశవ్యాప్తంగా చెలరేగిన ఆందోళనలు

# సమ్ థింగ్ స్పెషల్‌గా పవన్

**కాకినాడ :** పొత్తు కుదుర్చడంలో ఆయనదే కీరోల్. ఇంకో పది, పదిహేనేళ్లు కలిసే ఉంటామని చెప్తున్నది కూడా ఆయనే. ఎవరెన్ని కుట్రలు చేసినా కూటమి ఒకటిగానే ఉంటుందని.. జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పదే పదే చెప్తున్నారు. కూటమి లాంగ్ లీవ్ అంటూ పవన్ స్టేట్‌మెంట్ ఇవ్వడం ఇదే మొదటి సారి కాదు. అయినా ఈసారి పిఠాపురం వేదికగా పవన్ చేసిన వ్యాఖ్యలు అయితే సమ్‌థింగ్ స్పెషల్‌గా మారాయి. ఇంటా, బయటా అందరికీ ఓ సంకేతం పంపించేలా ఆయన చేసిన ప్రకటన ఇప్పుడు పెద్ద చర్చకు దారితీస్తోంది. నిజానికి కూటమి విషయంలో చంద్రబాబు కంటే ముందే పవన్ ఓపెన్ స్టేట్‌మెంట్లు ఇస్తూ వస్తున్నారు. తాము కలిసే ఉంటామని.. ఇంకో 15ఏళ్లు చంద్రబాబే సీఎంగా ఉండాలని చెప్తూ వస్తున్నారు. అయితే ఈ సారి పవన్ చేసిన వ్యాఖ్యలు సొంత పార్టీ నేతలను ఉద్దేశించే అన్న చర్చ జరుగుతోంది. జనసేనలో కొందరు నేతలు.. టీడీపీ, బీజేపీ నేతలతో కలిసి ముందుకు సాగకపోవడంతో పాటు.. అలయన్స్‌కు భంగం కలిగించేలా బిహేవ్ చేస్తున్నారట. అక్కడక్కడ సమస్యలు ఉన్నాయని..వాటిని పెద్దగా చేసి చూపించే ప్రయత్నం జరుగుతోందనేది పవన్ దృష్టికి వచ్చిందట. దీంతో సమయం సందర్భంగా చూసి మరీ.. పిఠాపురం వేదికగా.. అటు రాజకీయ ప్రత్యర్థులకు.. ఇటు సొంత పార్టీ జనసేన నేతలకు పవన్ క్లియర్ కట్ ఇండికేషన్ ఇచ్చారని టాక్ నడుస్తోంది. చంద్రబాబుకు, తనకు మధ్య మంచి సయోధ్య ఉందని కూడా పవన్ స్పష్టం చేశారు. ఇద్దరి మధ్య ఎలాంటి విభేదాలు, గ్యాప్‌లు లేవని చెప్పుకొచ్చారు పవన్. సేమ్‌టైమ్ పిఠాపురంలో కొందరు చేస్తున్న కుట్రలు ఫలించవంటూ.. తమ రాజకీయ ప్రత్యర్థులను గట్టిగానే టార్గెట్ చేశారు పవన్. గత ప్రభుత్వం కేవలం బూతులు తిట్టడం, అక్రమ కేసులు పెట్టడంపైనే దృష్టి పెట్టిందని, ఇప్పుడు పిఠాపురంలో మళ్లీ అదే పద్ధతులను అమలు చేయాలని చూస్తున్నారని ఫైరయ్యారు. పులివెందులలో సొంత బాబాయిని చంపినా అది వార్త కాదు, కానీ పిఠాపురంలో చిన్న పిల్లల గొడవ పడితే దానికి కులమతాల రంగు పులిమి రచ్చ చేస్తారా అంటూ విమర్శించారు. పిఠాపురంలో అశాంతి సృష్టించాలని చూస్తే, ఇక్కడే కూర్చునే అరాచక శక్తులను ఏరివేస్తానంటూ గర్జించారు సేనాని. తనను మెత్తని మనిషిగా భావించి నెత్తికెక్కాలని చూడొద్దన్న పవన్.. గొడవ పెట్టుకోవాలంటే తాను కూడా సిద్ధమేనంటూ సవాల్ చేసి మరింత ఇంట్రెస్టింగ్ చర్చకు దారి తీశారు. కూటమిని వీక్ చేసేందుకు కొందరు కుట్రలు చేస్తున్నారని, అలాంటి ప్రయత్నాలు చేసేవారు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.ఏపీలో టీడీపీ, బీజేపీ.. కూటమి ఏర్పాటులో జనసేన అధినేత పవన్ కీరోల్ ప్లే చేశారనేది ఓపెన్ సీక్రెట్. ఈ విషయంపై పవన్ కూడా పలుసార్లు క్లారిటీ ఇచ్చారు. అదే పవన్ కల్యాణ్ ఇప్పుడు కూటమి లాంగ్ లీవ్



అని పదేపదే చెప్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెక్స్ట్ డే నుంచే పవన్ ఈ స్లోగన్‌ను బలంగా వినిపిస్తున్నారు. చాలాకాలం పాటు కూటమి అధికారంలో కొనసాగాలని, అనుభవం ఉన్న చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలని ఆకాంక్షిస్తున్నారు. లేటెస్ట్‌గా పిఠాపురంలో జరిగిన సంక్రాంతి వేడుకల్లో కూడా ఆయన ఇదే అంశాన్ని మరోసారి గుర్తు చేయడం ఆసక్తికరంగా మారింది.రాజకీయ ప్రత్యర్థులు అధికార పక్షాన్ని బలహీనపర్చాలని కోరుకోవడం, ప్రయత్నించడం కామనే. ఈ క్రమంలో గతంలోనే వైసీపీకి తేల్చి చెప్పారు పవన్. మీరెన్ని ప్రయత్నాలు, కుట్రలు చేసినా కూటమిని విడదీయలేదరని గతంలోనే పలుసార్లు ఓపెన్ స్టేట్‌మెంట్లు ఇచ్చారు. అయితే ఈ సారి పవన్ వార్నింగ్‌లు మాత్రం బయటి వాళ్లకంటే.. సొంత పార్టీ నేతలకే ఎక్కువ తాకుతున్నాయట. కూటమిలో ఉన్న మూడు పార్టీల మధ్య పైస్థాయిలో సఖ్యత ఉన్నా, గ్రౌండ్ లెవెల్‌లో సమన్వయం లోపించిందన్న ప్రచారం ఉంది. అక్కడక్కడ లీడర్ల ఆధిపత్య పోరు, హవా చూపించాలన్న ప్రయత్నాలతో ఐక్యతకు ముప్పుగా మారొచ్చన్న ఆందోళన ఉంది. ఈ క్రమంలోనే కిందిస్థాయి కార్యకర్తలు, నేతలకు క్లియర్ కట్ ఇండికేషన్ పంపించేందుకే పవన్ ఇలాంటి స్టేట్‌మెంట్ ఇచ్చారంటున్నారు.

**ఆ రెండు జిల్లాలు...**

రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో కూటమి నేతల మధ్య విభేదాలున్నాయి. టీడీపీ అత్యధిక స్థానాల్లో గెలిచింది. జనసేన కేవలం 21 స్థానాల్లో మాత్రమే విజయం సాధించింది. 175 నియోజకవర్గాల్లో 21 నియోజకవర్గాలంటే లెక్కలో పెద్ద అంకె కాదన్నది అందరికీ తెలుసు. కానీ పవన్ కల్యాణ్ మాత్రం ఆ ఇరవై ఒక్క నియోజకవర్గాలు మాత్రమే కాకుండా మిగిలిన నియోజకవర్గాల్లో కూటమి నేతల మధ్య నెలకొన్న విభేదాలను గురించి పెద్దగా పట్టించుకోవడం లేదు. ఒకరకంగా చెప్పాలంటే పవన్ కల్యాణ్ ఎప్పటిలాగానే ఆ రెండు జిల్లాలకే పరిమితమయి తన రాజకీయాలు చేసే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. పవన్ కల్యాణ్ తరచూ తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలతో పాటు అప్పుడప్పుడు గిరిజన ప్రాంతాలకు వెళ్లి వస్తున్నారు.కూటమి నేతల మధ్య విభేదాలను పరిష్కరించుకోవడానికి ఎన్నికల ముందు నుంచే అన్ని పార్టీలతో కలసి సమన్వయ కమిటీని ఏర్పాటు చేసుకున్నాయి. రాష్ట్ర స్థాయిలో ఒకటి, జిల్లా స్థాయిలో మరొక సమన్వయ కమిటీలు ఏర్పడ్డాయి. కానీ రెండేళ్లవుతున్నప్పటికీ ఈ జిల్లా సమన్వయ కమిటీ కానీ, రాష్ట్ర స్థాయి సమన్వయ కమిటీ కానీ కలసి కూర్చుని చర్చించలేదు. విభేదాలపై దృష్టి పెట్టలేదు. ఎన్నికలకు ఇంకా సమయం ఉందని పవన్ కల్యాణ్ అనుకుంటూ ఉండవచ్చు. కానీ అప్పటికి నేతల మధ్య గ్యాప్ పెరిగి పూడ్చలేనంతగా తయారవుతుందని, మొగ్గలోనే విభేదాలను తుంచేస్తే కూటమి పదికాలాల పాటు పదిలంగా ఉంటుందన్న సూచనలు వెలువడుతున్నాయి. గ్యాప్ పెరిగే కొద్దీ పార్టీని వీడే వారి సంఖ్య కూడా ఎక్కువవుతుందన్న విషయాన్ని గ్రహిస్తే మంచిది.

# రాజధాని రచ్చ

**అమరావతి :** అమరావతి రాజధాని విషయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ , ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అవలంబిస్తున్న తీరు రాజకీయ వర్గాల్లోనే కాకుండా సామాన్య ప్రజల్లోనూ తీవ్ర చర్చకు దారితీస్తోంది. ఒక ప్రధాన రాజకీయ పార్టీ రాష్ట్ర భవిష్యత్తుకు సంబంధించిన కీలకమైన అంశంపై కాలక్రమేణా తన వైఖరిని మార్చుకుంటూ రావడం, ఆ పార్టీ రాజకీయ పరిపక్వతను , విశ్వసనీయతను ప్రశ్నార్థకం చేస్తోంది.రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సాక్షిగా అమరావతిని రాజధానిగా నిర్ణయించినప్పుడు, అప్పటి ప్రతిపక్ష నేతగా జగన్ మోహన్ రెడ్డి హృదయపూర్వకంగా ఆమోదం తెలిపారు. రాజధాని కనీసం 30 వేల ఎకరాల్లో ఉండాలి, అప్పుడే అది మహా నగరమవుతుంది అని ఆనాడు ఆయన చేసిన ప్రసంగాలు నేటికీ రికార్డుల్లో ఉన్నాయి. అయితే, అధికారంలోకి వచ్చిన తర్వాత అదే 33 వేల ఎకరాల సేకరణను తప్పుబట్టడం, దానిని ఒక రియల్ ఎస్టేట్ కుంభకోణంగా చిత్రించడం ప్రజల్లో మొదటి అనుమాన బీజాన్ని నాటింది. 2019 ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు కంటే గొప్పగా అమరావతిని నిర్మిస్తాం అని ప్రజలకు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన జగన్, అనూహ్యంగా మూడు రాజధానుల నినాదాన్ని తెరపైకి తెచ్చారు. వికేంద్రీకరణ పేరుతో అమరావతిని కేవలం శాసన రాజధాని కే పరిమితం చేయడం వల్ల వేల సంఖ్యలో రైతులు రోడ్డున పడ్డారు. ఐదేళ్ల పాటు అభివృద్ధిని పూర్తిగా నిలిపివేసి, న్యాయస్థానాల్లో కేసులు వేస్తూ కాలయాపన చేయడం వల్ల రాజధాని ప్రాంతం ఒక శిథిలారణ్యంగా మారిందిమూడు రాజధానుల విధానానికి మద్దతు లభించలేదు. ఎన్నికల్లో మునుపెన్నడూ లేని విధంగా 11 సీట్లకు పడిపోయిన తర్వాత, వైసీపీ తన పంథాను మార్చుకున్నట్లు కనిపించింది. మళ్ళీ తాము కూడా అమరావతినే రాజధానిగా కొనసాగిస్తామని సజ్జల ప్రకటించారు. కానీ ఇప్పుడు కొత్తగా అమరావతిని నదీగర్భంలో కడుతున్నారంటూ జగన్ చేస్తున్న వ్యాఖ్యలు మరో కొత్త



గందరగోళానికి తెరలేపాయి. రివర్ బేసిన్ అంటే ఏమిటో స్పష్టత లేకుండా ఇటువంటి ఆరోపణలు చేయడం కేవలం అభివృద్ధిని అడ్డుకోవడమేనని విమర్శలు వస్తున్నాయి. గతంలో ఇదే అమరావతిలో తన నివాసాన్ని నిర్మించుకున్నప్పుడు లేని పర్యావరణ ముప్పు, ఇప్పుడు ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంటేనే కనిపిస్తోందా అని సామాన్య జనం ప్రశ్నిస్తున్నారు. రాజకీయాల్లో వ్యూహాలు మారవచ్చు కానీ, ఒక రాష్ట్ర మనుగడకు సంబంధించిన ప్రాజెక్టుపై విధానం మాటిమాటికీ మారకూడదు. జగన్ , వైసీపీ అనుసరిస్తున్న ఈ "యూ-టర్న్" రాజకీయం వల్ల ప్రజల్లో పార్టీ పట్ల నమ్మకం సడలుతోంది. ఒకసారి రాజధాని అని, మరోసారి కాదని, మళ్ళీ అవునని, ఇప్పుడు మునిగిపోతుందని చెప్పడం ద్వారా వైసీపీ తన సొంత కేడర్‌ను కూడా అయోమయంలో పడేస్తోంది. నిత్యం మాట తప్పను.. మడమ తిప్పను అని చెప్పే నాయకుడు, రాజధాని విషయంలో ఇన్నిసార్లు మాట మార్చడం ఆయన రాజకీయ జీవితంలో ఒక పెద్ద మైనస్‌గా మిగిలిపోయే ప్రమాదం ఉంది. ప్రజలు రాజకీయ పార్టీల నుంచి ఆశించేది స్థిరత్వం. ఈ గందరగోళం ఇలాగే కొనసాగితే, రాబోయే రోజుల్లో కూడా ప్రజల నుంచి సానుకూల స్పందన రావడం కష్టమే. ఇప్పటికైనా విమర్శల కోసం విమర్శలు మానేసి, నిర్మాణాత్మకమైన వైఖరిని అవలంబించడమే ఆ పార్టీకి శ్రేయస్కరం అనేది ఎక్కువ మంది భావన.

## అసెంబ్లీలో రప్పా...రప్పా రాజకీయం

**నెల్లూరు :** అసెంబ్లీ శీతాకాల సమావేశాలు ఫిబ్రవరిలో జరగనున్నాయి. కూటమి అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర దాటుతోంది. ప్రతిపక్ష హోదా ఇవ్వనిదే సభకు హాజరుకామని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్పష్టం చేసింది. ఇప్పటికీ అదే స్టాండ్ తో ఉంది. మరోవైపు వరుసగా పని దినాలు కలుపుకొని శాసనసభకు 60 రోజులపాటు హాజరు కాకుంటే ఎమ్మెల్యేలపై సస్పెన్షన్ వేటు పడే అవకాశం ఉంది. ఇప్పటికే శాసనసభ ఎథిక్స్ కమిటీ సమావేశం జరిగింది. వైసీపీ ఎమ్మెల్యేల గైర్హాజరుపై చర్చించారు. ప్రభుత్వానికి నివేదించనున్నారు. స్పీకర్ ద్వారా మరోసారి నోటీసులు జారీ చేసే అవకాశం ఉంది. సాధారణంగా అసెంబ్లీ శీతాకాల సమావేశాలు నవంబర్ నుంచి జనవరి మధ్య జరగాలి. కానీ ఈసారి ఆలస్యం జరిగింది. ఫిబ్రవరిలో సమావేశాలు ఉంటాయని తెలుస్తోంది. దాదాపు పది రోజులపాటు సభను కొనసాగించాలని స్పీకర్ నిర్ణయించినట్లు సమాచారం.అయితే ఈసారి కూటమి ప్రభుత్వం శాసనసభ సమావేశాల్లో వ్యూహాత్మకంగా వ్యవహరించనున్నట్లు తెలుస్తోంది. గడిచిన ఏడాదిన్నర కాలంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు గురించి సమగ్రంగా వివరించనున్నారు ఈ సభ ద్వారా. అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్ట్, విశాఖలో పరిశ్రమల ఏర్పాటు, ఏపీకి భారీగా వస్తున్న ప్రాజెక్టులు, తయారీ రంగం పరిశ్రమలు.. ఇలా ప్రతి అంశం గురించి సమగ్రంగా చర్చించే వీలుగా సభలు ఉండనున్నాయి. అర్థవంతమైన చర్చకు తెర లేపనున్నారు. ముఖ్యంగా విపక్ష పాత్రను కూడా అధికార పార్టీ ఎమ్మెల్యేలు పోషించనున్నారు. ప్రజల తరఫున బలమైన వాయిస్ వినిపించి ప్రభుత్వం నుంచి సమాధానాలు రాబట్టనున్నారు. అందుకే లోతైన అధ్యయనం చేయాలని పార్టీ ఎమ్మెల్యేలకు చంద్రబాబు సూచించారు. మంత్రులు కూడా సమగ్ర వివరాలతో సభకు హాజరుకావాలని ఇప్పటికే సంకేతాలు పంపించారు.ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చిన నాటికి రాష్ట్ర పరిస్థితి ఎలా ఉంది? ఇప్పుడు ఎలా ఉంది అనే అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ఇచ్చే అవకాశం ఉంది. ఎందుకంటే ఇటీవల పెట్టుబడులను ఆకర్షించడంలో ఏపీ దేశంలోనే ప్రథమ స్థాయిలో నిలిచింది. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రాష్ట్రాలకు వచ్చిన పెట్టుబడుల ప్రతిపాదనల్లో.. 25% ఏపీకి రావడం నిజంగా శుభపరిణామం. ఇందులో సగం పెట్టుబడులు వచ్చిన ఏపీ అభివృద్ధి సాధించినట్టే.

## ప్రజలతో మమేకమై..

-మొదటిపేజీ తరువాయి

నారావారిపల్లెకు చుట్టు పక్కల ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పిల్లలు ఈ క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఒక్కో స్కూల్‌కు చెందిన పిల్లలతో సీఎం చంద్రబాబు దంపతులు వేర్వేరుగా గ్రూప్ ఫొటోలు దిగారు. ఈ క్రీడల్లో నారా, నందమూరి కుటుంబ చిన్నారులు పాల్గొనడం విశేషం. వీరిలో గెలుపొందిన వారికి ఇతర పిల్లలతో సమానంగా బహుమతులు అందజేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో నారా దేవాన్ష్ పలు పోటీల్లో పాల్గొని ఆకట్టుకున్నారు.

**పరదాల సంస్కృతికి భిన్నంగా..**

పరదాల సంస్కృతికి పూర్తిగా భిన్నంగా, సొంతూరు నారావారిపల్లెలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలతో నేరుగా మమేకమయ్యారు. క్రీడా పోటీల అనంతరం ఇంటికి వెళ్లే మార్గమంతా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.

**అర్జీల స్వీకరణ..**

ముఖ్యమంత్రి స్వయంగా తమ అర్జీలు స్వీకరించడంపై ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. చుట్టు పక్కల జిల్లాల నుంచి ప్రత్యేకంగా తరలివచ్చిన ప్రజలు కూడా చంద్రబాబుకు అర్జీలు అందజేశారు. సమస్యలు విన్న సీఎం చంద్రబాబు అక్కడికక్కడే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం ప్రజల్లో విశ్వాసాన్ని పెంచింది.

**ప్రజాపాలనకు నిదర్శనంగా కార్యక్రమం..**

గ్రామీణ క్రీడలకు ప్రోత్సాహం, చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ, ప్రజల అర్జీలను స్వయంగా స్వీకరించడం వంటి చర్యలు చంద్రబాబు ప్రజాపాలనకు నిదర్శనంగా నిలిచాయి. నారావారిపల్లెలో జరిగిన ఈ కార్యక్రమానికి స్థానికంగా విశేష ఆదరణ లభించింది.

**అధికారులకు ఆదేశాలు..**

ప్రజల నుంచి తీసుకున్న వినతి పత్రాలను సీఎం చంద్రబాబు పరిశీలించారు. కొన్ని సమస్యలపై అక్కడికక్కడే అధికారులతో ఫోన్‌లో మాట్లాడి తక్షణ పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. తమ సమస్యలను ముఖ్యమంత్రి నేరుగా వినడంపై సామాన్య ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## క్షుద్ర రాజకీయాలు మానుకోకుంటే నీకు రాజకీయ గల్లంతే

-మొదటిపేజీ తరువాయి

నాయకుడు హరీష్ రావు అంటుంటే వైసీపీ బ్యాచ్ ఎందుకు ఖండించలేదు... బీఆర్ఎస్ నేతలతో వారికున్న చీకటి ఒప్పందం ఏమిటి..? .. ఇలా కుట్ర రాజకీయాలకు పాల్పడితే ఇప్పుడున్న 11 సీట్లు కూడా గల్లంతై... నీ చేతిలో ప్రజలు గుండు సున్నా పెట్టడం ఖాయం' అని జగన్ ను రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత హెచ్చరించారు. పెనుకొండలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఏపీలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలోగాని, నదుల అనుసంధానంలో గాని సీఎం చంద్రబాబు పాత్ర మరువలేనిదన్నారు. ముఖ్యంగా రాయలసీమను సస్యశ్యామలంగా చేయడానికి ఆయన రేయింబవళ్లు కృషి చేస్తున్నారన్నారు. తెలంగాణాలోని రాజకీయ పక్షాలు తమ ఉనికి కోసం సీఎం చంద్రబాబు పేరును పావుగా చేసుకుని క్షుద్ర రాజకీయాలు చేస్తున్నాయన్నారు. రాయలసీమ బిడ్డగా వాటిని ఖండించాల్సిన జగన్, తన కరపత్రం మీడియా ద్వారా సీఎం చంద్రబాబుపైనా, కూటమి ప్రభుత్వంపైనా విషం కక్కుతున్నారన్నారు.

**బీఆర్ఎస్ నేతలతో జగన్ కున్న ఒప్పందం ఏమిటి..?**

కోర్టులో కేసుల వేసి, రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని తానే ఆపించానని బీఆర్ఎస్ నాయకుడు, మాజీ మంత్రి హరీష్ రావు ప్రకటించిన విషయాన్ని మంత్రి సవిత గుర్తు చేశారు. హరీష్ రావు వ్యాఖ్యలపై జగన్ గాని, ఆయన బ్యాచ్ గాని ఎందుకు స్పందించలేదని స్పందించలేదన్నారు. రాయలసీమకు జలాలివ్వకుండా బీఆర్ఎస్ నేతలు అడ్డుపడుతుంటే, జగన్ ఎందుకు మౌనంగా ఉంటున్నారని ప్రశ్నించారు. వారితో జగన్ కున్న చీకటి ఒప్పందం ఏమిటని నిలదీశారు. బీఆర్ఎస్ నేతలతో జగన్ కు విడదీయరాని బంధం ఉందంటూ, తాడేపల్లిలోని ఆయన ప్యాలెస్ ముందు కేసీఆర్ తో కలిసి ఉండే భారీ ఫ్లెక్సీని ఏర్పాటు చేశారని తెలిపారు.

**రాయలసీమకు వరద జలాలివ్వడం అన్యాయమా..?**

వెనుకబడిన రాయలసీమను సస్య శ్యామలం చేయడానికి సీఎం చంద్రబాబునాయుడు సముద్రంలో కలిసిపోతున్న గోదావరి వరద జలాలివ్వాలని సంకల్పించారని మంత్రి సవిత తెలిపారు.

## ప్రభుత్వ బడుల్లో చదివిన విద్యార్థుల ప్రతిభ

-మొదటిపేజీ తరువాయి

107 మంది విద్యార్థులు ఎస్సెస్సీ మరియు ఇంటర్మీడియట్‌లో జిల్లా మరియు మండల స్థాయి మెరిట్ అవార్డులను అందుకున్నారు, వీరికి రూ. 19.35 లక్షల ప్రోత్సాహకాలు అందించబడ్డాయి. ఎస్సెస్సీలో 585 పైబడి మార్కులు ఇంటర్మీడియట్‌లో 983 పైబడి మార్కులు సాధించిన 82 మంది విద్యార్థులను రాష్ట్ర స్థాయిలో సన్మానించారు. ఎ 55 మంది విద్యార్థులు ఐఐటీలు, ఎన్ఐటీలు మరియు ఎంబీబీఎస్‌లో ప్రవేశాలు పొందారు, వీరికి గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక్కొక్కరికి రూ. 1 లక్ష చొప్పున బహుమతిగా అందించారు. 116 మంది విద్యార్థులు ఆర్‌జియుకెటిలలో ప్రవేశాలు పొందారు. అజీమ్ ప్రేమ్‌జీ విశ్వవిద్యాలయం సహకారంతో ప్రిన్సిపాల్‌లకు నాయకత్వ శిక్షణ మరియు ఉపాధ్యాయులకు సామర్థ్య నిర్మాణ కార్యక్రమాలు అమలు చేయబడ్డాయి. కోటక్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ సహకారంతో మూడు సంవత్సరాల ఇంగ్లీష్ కమ్యూనికేటివ్ స్కిల్స్ ప్రోగ్రామ్ అమలు చేయబడింది. మౌలిక సదుపాయాల అభివద్ధి కోసం రూ. 79.18 కోట్లు మంజూరు చేయబడ్డాయి.

## నిధులు పొందిన రాష్ట్రాల్లో ఏపీ మూడోది

-మొదటిపేజీ తరువాయి

మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ.. మిగిలిన నిధుల విడుదల కోసం కేంద్ర ఆర్థిక శాఖతో తక్షణమే చర్చించాలని ఉన్నతాధికారులను ఈ సందర్భంగా ఆదేశించారు. పూర్తి స్థాయిలో కేంద్ర సాయం సాధించాలని వారికి మంత్రి స్పష్టం చేశారు. ఈ కూటమి ప్రభుత్వ హయాంలో 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగం పెరగడంపై కేంద్రం సంతృప్తి వ్యక్తం చేసిందన్నారు. ఏపీలో ఎన్డీయే ప్రభుత్వ కృషిని ఈ సందర్భంగా కేంద్రం గుర్తించిందన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులు పూర్తి స్థాయిలో పొందిన జాబితాలో ఆంధ్రప్రదేశ్ మూడో రాష్ట్రంగా ఉందన్నారు. దీనిపై వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ హర్షం వ్యక్తం చేశారు

## ఏపీలో ఎక్కడ చూసినా సంక్రాంతి శోభ

**తిరుపతి :** ఆంధ్రప్రదేశ్‌లో సంక్రాంతి సందడి ఈసారి సరికొత్త శోభను సంతరించుకుంది. వైసీపీ ఐదేళ్ల పాలనలో పండుగ అంటే కేవలం కాసినోలు, కోడి పందాలు, జూద వినోదాలే అన్నట్లుగా సాగిన పరిస్థితి నుంచి, నేడు తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా రాష్ట్రం కళకళలాడుతోంది. పాలకుల ఆలోచనా ధోరణి మారితే ప్రజల ఉత్సాహం ఎలా ఉంటుందో ప్రస్తుత ఏపీ వేడుకలే నిదర్శనంగా నిలుస్తున్నాయి.రాజధాని అమరావతి పరిధిలోని విజయవాడ పున్నమి ఘాట్, భవానీ ద్వీపంలో ప్రభుత్వం ఆవకాయ్-అమరావతి సినిమా, సంస్కృతి, సాహిత్యోత్సవం నిర్వహిస్తోంది. తెలుగువారి ఐకానిక్ రుచి ఆవకాయ పేరుతో జరుగుతున్న ఈ వేడుకల్లో సాహిత్యం, కళలు, సినిమా విశ్లేషణలు , సాంస్కృతిక కార్యక్రమాలతో కృష్ణమ్మ తీరం ఆధ్యాత్మిక, సామాజిక చైతన్యానికి వేదికైంది. జూదానికే పరిమితం కాకుండా, తెలుగు మేధో సంపత్తిని ప్రపంచానికి చాటాలనే లక్ష్యం ఇక్కడ కనిపిస్తోంది.డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తన సొంత నియోజకవర్గమైన పిఠాపురాన్ని పీఠికాపురం పేరిట ఆధ్యాత్మిక, సంప్రదాయ వేడుకలకు కేంద్రంగా మార్చారు. మూడు రోజుల పాటు జరిగే ఈ సంక్రాంతి మహోత్సవంలో గంగిరెద్దుల ఆటలు, హరిదాసుల కీర్తనలు, జానపద కళారూపాలతో పాతకాలపు పల్లెటూరి పండుగ వాతావరణాన్ని తలపిస్తోంది. పీఠికాపురం పురావైభవాన్ని గుర్తు చేస్తూ సాగుతున్న ఈ వేడుకలు స్థానికుల్లో అపూర్వమైన ఉత్సాహాన్ని నింపాయి.గతంలో పండుగ రోజుల్లో అశ్లీల నృత్యాలు, అక్రమ జూద కేంద్రాలతో భయానక వాతావరణం ఉండేదన్న విమర్శలు ఉండేవి. కానీ ఇప్పుడు ప్రభుత్వం అధికారికంగా సాంస్కృతిక ఉత్సవాలను ప్రోత్సహిస్తుండటంతో సామాన్య ప్రజలు కుటుంబాలతో కలిసి పండుగను ఆస్వాదిస్తున్నారు. హరిదాసుల దీవెనలు, ముగ్గుల పోటీలు, సంప్రదాయ వంటకాలతో ప్రతి ఇల్లు ఒక కళానిలయంగా మారింది. ఇది కేవలం పండుగ మార్పు మాత్రమే కాదు, రాష్ట్రంలో వచ్చిన పాలనాపరమైన మార్పుకు ప్రతిబింబం. ఏపీలో ఇప్పుడు కనిపిస్తున్న సంక్రాంతి కళ కేవలం వినోదం కోసం మాత్రమే కాదు

# అమరావతి రాజధాని వల్ల మన రాష్ట్రం వెలిగిపోతుంటే

- మైలవరం నియోజకవర్గం ఎందుకు వెనకబడింది
- జనసేన పార్టీ తరఫున ప్రశ్నించే గొంతుగా మూగ పోయింది
- ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి గార్డుగా పవన్ సేవలు
- మైలవరం ఎమ్మెల్యే వసంత కు మరొక జనసేన నేత సేవలు
- ప్రజల నుంచి వచ్చిన నాయకులు వంగవీటి రంగా
- జనసేన పార్టీ రెబల్ అభ్యర్థి పులిపాక ప్రకాష్





**జి.కొండూరు:(జనవరి 13,ప్రజా జ్యోతి బ్యూరో బి.నాగేశ్వరరావు జి.కొండూరు):**
మండల కేంద్రమైన జి.కొండూరులో..... మంగళవారం జనసేన పార్టీ నాయకులు పులిపాక ప్రకాష్ ఇంటి ప్రాంగణంలో... జరిగిన విలేకరుల సమావేశంలో జనసేన పార్టీ రెబల్ అభ్యర్థి పులిపాక ప్రకాష్ మాట్లాడుతూ.. గత వారం రోజుల క్రితం మైలవరం నియోజవర్గ శాసనసభ్యులు వసంత వెంకటకృష్ణ ప్రసాదు పత్రికా ముఖంగా మాట్లాడుతూ అమరావతి రాజధాని వలన మన రాష్ట్రం ఎన్నో కాంతులతో వెలిగిపోతుందన్నారు. ఆ మాట నిజమే అయితే మైలవరం నియోజకవర్గం ఎందుకు బలహీనంగా మారిందన్నారు. మైలవరం నియోజకవర్గంలో అభివృద్ధి వెలుగు కనిపిస్తుందా..? అని సూటిగా ప్రశ్నించారు. నియోజవర్గంలో మౌలిక వసతులు లేక, రహదారులు ఇప్పటికీ పూర్తికాక, నియోజకవర్గం కాలుష్య పొల్యూషన్ తో... వెదజల్లుతుందని ఆయన హెద్దేవా చేశారు. ఈ సందర్భంగానే... పులిపాక ప్రకాష్ మాట్లాడుతూ,రాష్ట్రంలో జనసేన పార్టీ తరఫున ప్రశ్నించే గొంతుగా మూగ పోయిందన్నారు. ఎన్నికల ముందు జనసేన పార్టీ అధినాయకులు పవన్ కళ్యాణ్ ఏదో చేస్తానని, గొప్పలు చెప్పారని, కానీ నేడు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పదవి తీసుకొని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి గార్డుగా పనిచేస్తున్నాడని, అలాగే మైలవరంలో మరొక జనసేన నేత శాసనసభ్యుడికి గార్డు గా పనిచేస్తున్నాడని హెద్దేవా చేశారు. పవన్ కళ్యాణ్ మరొక 15 సంవత్సరాల పాటు జనసేన,బిజెపి, తెలుగుదేశం కూటమి అధికారంలో ఉండాలని, చెబుతున్నారని, అలాగే రాష్ట్రంలో ఎక్కడైనా జనసేన కార్యకర్తలకు,నాయకులకు ఇబ్బందులు ఏర్పడితే, భరించాలని చెప్పడం ఎంతవరకు సబబు అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు తిట్టినా...కొట్టిన పడి ఉండాలని చెప్పడం సబబు కాదన్నారు. కాపు వర్గం నుంచి వచ్చిన నాయకుడు గతంలో వంగవీటి రంగా ని ఆ నాయకుడు కులం నుండి రాలేదని ప్రజలు మనిషిగా కార్మికుల నాయకుడిగా, అందరివాడిగా ఆనాడు వంగవీటి రంగా ప్రజల నుంచి వచ్చాడని, కానీ నేడు జనసేన నేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కులం నుండి వచ్చిన నాయకుడే కానీ, ప్రజల నుండి వచ్చిన నాయకుడు కాదన్నారు. కుల పునాదుల మీద ఏ పార్టీలు ఎంతోకాలం నిలబడలేవన్నారు. అలాగే మైలవరం నియోజవర్గంలో ప్రతిపక్ష పార్టీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలహీన పడిందని, ప్రజా సమస్యలపై ప్రశ్నించే నాయకుడే కరువు అయ్యారన్నారు.

# తెలుగువారి సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి : మంత్రి ఆనం

- అందరికీ సకల శుభాలు కలగాలి
- రాష్ట్ర ప్రజలందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి.



**ఆత్మకూరు జనవరి 13, ప్రజా జ్యోతి:**
తెలుగువారి సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అయిన సంక్రాంతి పండుగను రాష్ట్ర ప్రజలందరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని, రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి సకల శుభాలు అందించాలని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీ ఆనం రామనారాయణరెడ్డి ఆకాంక్షించారు. భోగి, మకర సంక్రాంతి, కనుమ పర్వదినాలను పురస్కరించుకుని మంత్రి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వర్థిల్లాలని, రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురిసి అన్నదాతలు పాడి పంటలు,భోగ భాగ్యాలు,సిరి సంపదలతో తుల తూగాలని, అందరి కుటుంబాలలో ఆనందం వెల్లి విరియాలని రాష్ట్రం పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్న మంత్రి, ప్రజలందరూ తమ కుటుంబ సభ్యులతో ఆనందంగా సంక్రాంతి పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రజలందరి పై, రాష్ట్రాన్ని సుపరిపాలన వైపు నడిపిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి పై, రాష్ట్ర ప్రభుత్వం పై ఆ భగవంతుని ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆకాంక్షించారు.

# మోతుగూడెంలో ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన

- రూ.30 లక్షల వ్యయంతో నిర్మాణం
- ఆయుర్వేద సేవలు మరింత విస్తృతం



**మోతుగూడెం,జనవరి 13 ప్రజాజ్యోతి:**
మోతుగూడెం గ్రామంలో ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి నిర్మాణానికి మంగళవారం ఘనంగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, ఆయుర్వేద వైద్యులు, జెకేసీ ట్రస్ట్ చైర్మన్, టీడీపీ చింతూరు మండల అధ్యక్షులు మొహమ్మద్ జమాల్ ఖాన్ ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు.ఆసుపత్రి నిర్మాణాన్ని రూ.30 లక్షల ప్రభుత్వ నిధులతో చేపడుతున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా జమాల్ ఖాన్ మాట్లాడుతూ, ఆయుర్వేదం దుష్ఫలితాలు లేకుండా దీర్ఘకాలిక రుగ్మతలను నివారించడంలో ఎంతో ప్రభావవంతమైందని అన్నారు. ఆయుర్వేద సేవలు ప్రజలకు మరింత అందుబాటు లోకి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందించడం అభినందనీయమన్నారు. ఆయుర్వేద ఆసుపత్రులకు అవసరమైన వైద్యులను యుద్ధ ప్రాతిపదికన నియమించడం ఆరోగ్య రంగ అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. ఆరోగ్యానికి మించిన సంపద లేదని, ఆరోగ్యంగా ఉండడమే జీవితంలో అత్యంత పెద్ద భాగ్యమని ఆయన పేర్కొన్నారు. ప్రజలంతా ఆయుర్వేద చికిత్సలను ఆదరించి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుందం శ్రీనివాస్ దొర, సర్పంచ్ ఆకేటి సీత, ఎంపీటీసీ వేగి చిన్న, వైద్యులు విజ్ఞు,షఫీ, వార్డు సభ్యులు దేవుడు, ముంద్రేటి వెంకటేశ్వర్లు,కార్యదర్శి గుంపెనపల్లి మోహన్, మార్కెట్ కమిటీ సభ్యుడు పి. సాల్మన్ రాజు, గ్రామ పెద్దలు ఉలయ్యతో పాటు పలువురు ప్రజాప్రతి నిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలకు సంక్రాతి పండుగ సరుకులు అందించిన స్ఫూర్తి సేవా సమితి



**డోన్ ప్రజాజ్యోతి**
సంక్రాతి పండుగని పురస్కరించుకొని స్ఫూర్తి సేవా సమితి సభ్యులు సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం నాడు డోన్ పట్టణంలో స్ఫూర్తి సంస్థ గుర్తించిన కొన్ని నిరుపేద కుటుంబాలకు దాతల సహకారంతో స్ఫూర్తి సంక్రాతి కానుక కిట్లను అందించారు. కిట్లతో పాటు చీరలను కూడా అందించారు. నిరుపేదలు కూడా సంతోషంగా సంక్రాతి పండుగను జరుపుకోవాలనే ఉద్దేశ్యంతో సంస్థ ఆధ్వర్యంలో పండుగ సరుకులను, చీరలను పంపిణీ చేశామని, సహకారం అందించిన దాతలకు ధన్యవాదములు తెలుపుతున్నామని స్ఫూర్తి సంస్థ అధ్యక్షుడు స్ఫూర్తి మధు అన్నారు. పండుగ సరుకులు అందుకున్న పేదలు దాతలకు, స్ఫూర్తి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి సభ్యులు సంస్థ అధ్యక్షుడు స్ఫూర్తి మధు, టీచర్ గోవింద రెడ్డి, స్ఫూర్తి సభ్యులు భాస్కర్, నారాయణ స్వామి, శివయ్య, వాల్మీకి సురేష్, మున్సిపాలిటీ లక్ష్మీకాంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నామా కొండబాబు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా సంక్రాంతి సంబరాలు

- విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన ప్రముఖులు





**తాళ్లపూడి, జనవరి 13, ప్రజాజ్యోతి న్యూస్**
తాడిపూడి గ్రామంలో ఒకరోజు ముందుగానే మొదలైన సంక్రాంతి పండగ వాతావరణం గ్రామం అంతా నెలకొంది వివరాల్లోకి వెళితే తాళ్లపూడి మండలం తాడిపూడి గ్రామంలో టిడిపి నాయకులు సొసైటీ అధ్యక్షులు నామా వెంకట సుబ్బారావు (కొండబాబు) ఆధ్వర్యంలో మంగళవారం సంక్రాంతి సంబరాల్లో భాగంగా ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ పోటీల్లో సుమారు 25 జట్లు పాల్గొని ఆకర్షణీయమైన ముగ్గులతో సందర్శకులను ఆకట్టుకున్నారు. ఈ ముగ్గుల పోటీలకు తాళ్లపూడి మండల తహసీల్దార్ లక్ష్మీ లావణ్య, ఎంపీడీవో ఎస్ వేణుగోపాల్ రెడ్డి, ఎస్సై టి. రామకృష్ణ, మండల వ్యవసాయాధికారి రుచిత, ఏపీవో సిహెచ్. రమాదేవి ముఖ్య అతిథులుగా విచ్చేసి న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ సంక్రాంతి వంటి సంప్రదాయ పండుగలు గ్రామీణ సంస్కృతి పరిరక్షణకు తోడ్పడటంతో పాటు స్వచ్ఛతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు దోహదపడతాయని అన్నారు. అనంతరం ముగ్గుల పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలను అభినందించి ప్రథమ బహుమతి విజేతగా నిలిచిన మేన్ని గంగాభవాని టీంకి సాయి స్ఫూర్తి యాజమాన్యం, ద్వితీయ బహుమతి విజేతగా నిలిచిన తిరుమలశెట్టి కృష్ణ సాయి టీం కు చెన్నా శ్రీనివాసరావు, తృతీయ బహుమతి విజేత గా నిలిచిన మదమాటి వెంకటలక్ష్మి టీంకి యండపల్లి శేఖర్ విజేతలకు బహుమతులు అందజేశారు. అంతేకాకుండా ఈ ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మిగిలిన టీములకు కూడా బహుమతులు ప్రధానం చేశారు. గ్రామంలోని మహిళలు చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు నామా శ్రీరాములు, తాడిపూడిసర్పంచ్ నామా శ్రీనివాస్ (గోపాలం), మాజీ సర్పంచ్ లింగంపల్లి సత్య నారాయణ, జిల్లా తెలుగు యువత నాయకులు నామా సురేంద్ర కుమార్, సిద్దన రాధాకృష్ణ, సొసైటీ సెక్రెటరీ బొర్రా రామచంద్రం, సాయి స్ఫూర్తి మేనేజింగ్ పార్ట్నర్ లింగంపల్లి సుధీర్ కుమార్, తిరుమలశెట్టి సత్యనారాయణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


# ప్రజల స్పందనతో క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం విజయవంతం



**డోన్ ప్రజా జ్యోతి**
పట్టణంలోని క్లబ్ హౌస్ ఆవరణలో డోన్ శాసనసభ్యులు గౌరవనీయులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి , డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ వారి ప్రత్యేక సహకారంతో బసవతారక్ ఇండో--అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ (స్క్రీనింగ్) శిబిరం ఘనంగా నిర్వహించబడింది. ఈ శిబిరానికి డోన్ పట్టణంతో పాటు పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై, మొత్తం 470 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. నిర్వహించిన పరీక్షల్లో 25 మందిలో క్యాన్సర్‌కు సంబంధించిన ప్రాథమిక లక్షణాలు ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు. వారిని తదుపరి చికిత్సలు మరియు పూర్తి నిర్ధారణ కోసం సంబంధిత ఆసుపత్రులకు రిఫర్ చేసినట్లు టీం కోట్ల నిర్వాహకులు తెలిపారు.ఉచితంగా నిర్వహించిన ఈ వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశాలమైన స్పందన లభించగా, ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపిన ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి కి స్థానిక ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం అన్నివిధాలుగా విజయవంతంగా ముగిసింది.

# మడకశిరలో 34.67 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

- 142 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఎమ్మెస్ రాజు



**మడకశిర, (ప్రజా జ్యోతి) జనవరి 13 ఇన్చార్జ్**
మడకశిర పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రూ.34,67,937విలువైన చెక్కులను 142 మంది లబ్ధిదారుల కు టిడిపి జిల్లా అధ్యక్షులు, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, “కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరంలా మారింది. ఆసుపత్రుల్లో చికిత్స అనంతరం బిల్లులతో అర్జీలు పెట్టుకున్న ప్రతి అర్హుడికీ సకాలంలో చెక్కులు మంజూరవుతున్నాయి,” అని తెలిపారు.గతంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాలనలో సీఎంఆర్ఎఫ్ నిధిని నిర్వీర్యం చేసి, పేదల అవసరాలను విస్మరించారని ఆయన విమర్శించారు. ప్రస్తుతం మడకశిర నియోజకవర్గానికి భారీ స్థాయిలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువనేత మంత్రివర్యులు నారా లోకేష్, జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ , స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు, సింగిల్ విండో అధ్యక్షులు, మండల కన్వీనర్లు, చైర్మన్లు, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# రెండు ద్విచక్ర వాహనాలు ఢీ



**పోరుమామిళ్ల ప్రజాజ్యోతి న్యూస్:**
పోరుమామిళ్ల మండలం ఈదులపల్లి సమీపంలోని హెచ్.పి పెట్రోల్ బంకు వద్ద మంగళవారం రెండు స్కూటర్లు ఎదురెదురుగా ఢీ కొని రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.ఈ ప్రమాదంలో కలసపాడు మండలం కొండపేటకు చెందిన రఘు (20) అనే వ్యక్తి మృతి చెందాడు.మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి.అక్కడే ఉన్న స్థానికులు 108 అంబులెన్సులో సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి గల వివరాలు తెలియాల్సి ఉంది.

# సంబరాల సంక్రాంతి అందరి జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలి

## - రాష్ట్ర ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు

-అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి



**దువ్వూరు, జనవరి 13 ( ప్రజా జ్యోతి )**
సంబరాల సంక్రాంతి ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు నింపాలని, భోగ భాగ్యాలిచ్చే భోగి, సరదాలిచ్చే సంక్రాంతి, కమ్మని కనుమ కొత్త సంవత్సరంలో అందరి కుటుంబాలలో వెలుగులు నింపాలని తెలుగు రాష్ట్రాల్లోని ప్రజలందరికీ అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలుగుదనాన్ని లోకమంతా చాటుతూ మన సాంప్రదాయాన్ని విశ్వమంతా తెలుపుతుతూ 14 న బుధవారం భోగి పండుగ, 15 న గురువారం మకర సంక్రాంతి , 16 న శుక్రవారం కనుమ పండుగ ను సంతోషంగా జరుపుకోవాలని, సంక్రాంతి పండుగ జరుపుకోవడం ఆనందాన్నిచ్చే సంబరాల సంక్రాంతి పండుగ అని, పాడిపంటలతో, పచ్చని పైరులతో సస్యశ్యామలం కావాలని ప్రతి రైతు ఇంట సంతోషాలు వెల్లి విరియాలని, ఈ సంక్రాంతి ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, అందరికీ భోగభాగ్యాలను ఇచ్చే భోగి, సరదాలు తెచ్చే మకర సంక్రాంతి, ఇప్పటినుండి కొత్తగా, సరికొత్తగా మరింత ఆనందాన్ని పంచాలని కోరుకుంటూ తెలుగు రాష్ట్రాల్లోని రెడ్డి బంధువులకు, ప్రజా ప్రతినిధులకు,, అధికారులకు, ప్రజలకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు, సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు అని రెడ్డి సంఘం అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి తెలిపారు.

# జుపిటర్ 4B117 బ్లాక్ గ్రామ్ విత్తనాలతో అధిక దిగుబడులు




**దువ్వూరు, జనవరి 13 ( ప్రజా జ్యోతి )**

జుపిటర్ కంపెనీకి చెందిన 4బీ117 బ్లాక్ గ్రామ్ సాధించవచ్చని కంపెనీ జిల్లా డీలర్ మురళీమోహన్ రెడ్డి తెలిపారు. దువ్వూరు మండలంలోని నేలటూరు గ్రామంలో ఈ కంపెనీకి చెందిన 4బి117 బ్లాక్ గ్రామ్ విత్తనాలతో ఎకరాకు పది కింటల్లో దిగుబడి నెలటూరు గ్రామానికి చెందిన రామకృష్ణారెడ్డి చెందినటువంటి ఆరు ఎకరాల్లో ఈ కంపెనీ విత్తనాలతో మినుము పంటను సాగు చేసి అత్యధిక దిగుబడి సాధించాడు. మంగళవారం నాడు జూపిటర్ కంపెనీ ప్రతినిధులు మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డితో కలిసి పంట పొలాన్ని పరిశీలించి గ్రామంలోని రైతులకు రైతులకు అవగాహన కల్పించారు. పంటను సాగుచేసిన రైతు మాట్లాడుతూ ఈ జుపిటర్ 4బి117 బ్లాక్ గ్రామ్ మంచి దిగుబడిని ఇచ్చాయని. పంట వేర్ల నుండి ఏపుగా కాయలు కాషాయని ఎటువంటి వాతావరణం కైనా ఈ పంట తట్టుకుంటుందన్నారు ఇటువంటి మేలైన విత్తనాలతో పంట పండిస్తే అధిక దిగుబడి వచ్చి రైతులకు చాలా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కడప జిల్లా కడప జిల్లా కంపెనీ డీలర్ మురళీమోహన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో దాదాపు 300 ఎకరాలకు విత్తనాలు సరఫరా చేసామని అన్నిచోట్ల ఇదే విధంగా దిగుబడి వచ్చిందన్నారు. జిల్లాలో మొదటిసారిగా క్షేత్రస్థాయిలో పరిశీలించి విత్తనాలను రైతులకు అందించామన్నారు నాణ్యమైన విత్తనాలు అందించి రైతుల లో ఆనందాన్ని నింపడమే మా శారదా సీడ్స్ లక్ష్యమన్నారు. ఈ జుపిటర్ 4బి117 బ్లాక్ గ్రామ్ విత్తనాలు ఎటువంటి వాతావరణం అయినా తట్టు ఉంటాయని తెగుళ్లు కూడా చాలా తక్కువగా వస్తాయన్నారు. మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి నాణ్యమైన విత్తనాలతో రైతులు అధిక దిగుబడులు సాధించాలన్నారు. ఈ జూపిటర్ 4బి117 బ్లాక్ గ్రామ్ విత్తనాల వలన దిగుబడి చాలా బాగా వచ్చిందని కాయలు కూడా చాలా ఏపుగా కాసాయి అన్నారు. ఈ కంపెనీ విత్తనాలు మొదటిసారిగా దువ్వూరు మండలంలో ని నేలటూరు గ్రామంలో సాగు చేశారని. అన్నారు. పంటలకు రైతులు నిపుణుల సలహాలు పాటించి సకాలంలో ఎరువులు మందులు వాడాలన్నారు. పంటలకు అధికంగా యూరియా వాడకూడదని యూరియా వల్ల పంటలకు నష్టం ఎక్కువ చేస్తుందన్నారు. ఈ మినుపంట సాగు చేసిన రైతు భూమిక అవసరమైనటువంటి పోషక విలువలు గల ఎరువులను వాడి వేలైన నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడి సాధించాడని, రైతులందరూ ఇలాగే మంచి విత్తనాలు వాడి అధిక దిగుబడులను సాధించాలన్నారు. వ్యవసాయ శాఖ రైతులకు ఎప్పుడు అండగా ఉంటుందని రైతులకు పంటలకు అవసరమైనటువంటి సలహాలు సూచనలు ఇస్తుందన్నారు. రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జుపిటర్ సీడ్స్ ఎండి సురేష్ రెడ్డి వ్యవసాయ సిబ్బంది గ్రామంలోని రైతులు పాల్గొన్నారు.

## ఆయుర్వేద ఆసుపత్రి నిర్మాణానికి ప్రజా ప్రతినిధులు, ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ శంకుస్థాపన.



**చింతూరు జనవరి 13 ప్రజాజ్యోతి**

ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి నిర్మాణానికి మోతుగూడెంలో ఏర్పాటుచేసిన శంకుస్థాపన కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు మరియు జెకేసి ట్రస్ట్ చైర్మన్ టిడిపి చింతూరు మండల అధ్యక్షులు మొహమ్మద్ జమాల్ ఖాన్ హాజరై శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆసుపత్రి నిర్మాణం 30లక్షలతో చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. ఆయుర్వేదం అందరికీ అందుబాటులో ఉండేలా ఎటువంటి దుష్ఫలితాలు లేకుండా దీర్ఘకాలిక రుగ్మతలను అరికట్టేలా దోహదపడుతుందని ఆయుర్వేదానికి ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు ఆసుపత్రులు సంబంధిత వైద్యులను నియమించేందుకు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయటం పట్ల చాలా ఆనందకరంగా ఉందని ఆరోగ్యానికి మించిన ఆస్తి ఏది లేదని ఆరోగ్యకరంగా ఉంటే అంతకంటే మించిన భాగ్యం ఉండదని ఆయుర్వేదాన్ని అందరూ ఆదరించి సద్వినియోగం చేసుకోవాలని జమాల్ ఖాన్ ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుందం శ్రీనివాస్ దొర. సర్పంచ్ ఆకేటి సీత, ఎంపీటీసీ వేగి చిన్న, వైద్యులు విజ్జు, షఫీ, వార్డు సభ్యులు దేవుడు, ముండ్రేటి వెంకటేశ్వర్లు. కార్యదర్శి గుంపెన

## ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన :ఎమ్మెల్యే బీవీ




**ఎమ్మిగనూరుజనవరి 13 (ప్రజా జ్యోతి):**

పట్టణంలో కుర్నీ కల్యాణమండపంలో ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి నిర్వహించిన ప్రజాదర్బార్‌కు గోనెగండ్ల మండలంలోని వివిధ గ్రామాల నుంచి సుమారు 150 అర్జీలు వచ్చాయి. ఎమ్మెల్యే దాదాపు 3 గంటలపాటు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజావినతులను సమగ్రంగా పరిశీలించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ముఖ్యంగా కొత్త పెన్షన్లు, ఇండ్ల స్థలాలు, ఇళ్లు, స్థలాలు/భూ సమస్యలు, నీటి కొళాయి కనెక్షన్లు, వీధి లైట్స్ , సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, గ్రావెల్ తదితర సమస్యలపై అర్జీలు అధికంగా వచ్చాయి. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ మార్కుఫెడ్ రైతుల సేవ కేంద్రం ద్వారా కందులు కొనుగోలు ను ప్రారంభించిన ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి



**ఎమ్మిగనూరు జనవరి 13(ప్రజా జ్యోతి):**

స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డును ఎమ్మెల్యే బి.వి. జయ నాగేశ్వర రెడ్డి సందర్శించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కో ఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ లిమిటెడ్ (ఏపీ మార్కుఫెడ్) ఆధ్వర్యంలో, డీసీఎంఎస్ కర్నూలు నిర్వహించిన నాఫెడ్ రైతుల సేవ కేంద్రం ద్వారా కందులు కొనుగోలు ప్రారంభోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతులకు న్యాయమైన మద్దతు ధర లభించేలా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయం అని అన్నారు. పంటలకు గిట్టుబాటు ధర కల్పించడం, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా రైతుల నుంచే కొనుగోళ్లు జరిపి రైతుల ఆదాయం పెంచడమే ప్రభుత్వ లక్ష్యం అని పేర్కొన్నారు. రైతు భరోసా, ఇన్‌పుట్ సబ్సిడీలు, పంట బీమా, మద్దతు ధర కొనుగోళ్లు వంటి పథకాల ద్వారా రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ , శ్రీశైలం ట్రస్ట్ బోర్డు సభ్యులు, డీసీఎంఎస్ మరియు వ్యవసాయ శాఖ అధికారులు, ఎడి మహమ్మద్ ఖాద్రి, ఏవో శివ శంకర్, మార్కెట్ ప్రత్యేక శ్రేణి అధికారి జి చంద్రమౌళి, మార్కెట్ యార్డ్ చైర్మన్ కురువ మల్లయ్య,టీడీపీ పట్టణ అధ్యక్షులు మాచాని మహేష్, స్థానిక నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## తెలుగువారి సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గ్రంథలయ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర

-అందరికీ సకల శుభాలు కలగాలి

-రాష్ట్ర ప్రజలందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన తుగ్గలి నాగేంద్ర.

**తుగ్గలి జనవరి 13, (ప్రజా జ్యోతి)**



తెలుగువారి సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అయిన సంక్రాంతి పండుగను రాష్ట్ర ప్రజలందరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని, రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి సకల శుభాలు అందించాలని టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి మరియు గ్రంథలయ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, ఆకాంక్షించారు. భోగి, మకర సంక్రాంతి, కనుమ పర్వదినాలను పురస్కరించుకుని మంత్రి ప్రజలకు శు భాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురిసి అన్నదాతలు పాడి పంటలు,భోగ భాగ్యాలు,సిరి సంపదలతో తుల తూగాలని, అందరి కుటుంబాలలో ఆనందం వెల్లి విరియాలని రాష్ట్రం పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్న తుగ్గలి నాగేంద్ర, ప్రజలందరూ తమ కుటుంబ సభ్యులతో ఆనందంగా సంక్రాంతి పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రజలందరిపై, రాష్ట్రాన్ని సుపరిపాలన వైపు నడిపిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి పై, రాష్ట్ర ప్రభుత్వంపై ఆ భగవంతుని ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆకాంక్షించారు.

## ఎమ్మిగనూరు జిల్లాపై స్పష్టమైన వైఖరిని తెలియజేయాలని జేఏసీ డిమాండ్

**ఎమ్మిగనూరుజనవరి 13(ప్రజా జ్యోతి):**



జిల్లా సాధన కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ఆందోళనకారులు అడ్డగించి నిరసన తెలియజేయడం జరిగింది. ఎమ్మిగనూరు జిల్లాపై కూటమి ప్రభుత్వం స్పష్టమైన వైఖరిని తెలియజేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మిగనూరు జిల్లాకు అన్ని అర్హతలు ఉన్నాయని విద్య, వైద్యం, ఉపాధి వ్యాపారం, వాణిజ్యం మరియు భౌగోళిక పరిస్థితులు మౌలిక వనరులు అత్యధికంగా ఉన్న నియోజకవర్గం ఎమ్మిగనూరు ప్రాంతమని జేఏసీ నాయకులు తెలిపారు. కేవలం ఎమ్మిగనూరు జిల్లా మాటలకు మాత్రమే పరిమితం కాకూడదని ఉద్యమానికి సంపూర్ణ మద్దతు ప్రకటించాలని జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఆదోని జిల్లాకు మద్దతుగా ప్రత్యక్షంగా పాల్గొన్న వైసీపీ నాయకులు మాదీక్షల వైపు కన్నెత్తి చూడడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ పార్టీలు ఏవైనా ఎమ్మిగనూరు జిల్లాపై స్పష్టమైన వైఖరిని తెలియజేయాలని లేనిపక్షంలో రోడ్లపై తిరగనిచ్చే పరిస్థితి లేదని ఎమ్మిగనూరు ప్రజల కూడా క్షమించారని జేఏసీ నాయకులు హెచ్చరించారు. ఆదోని జిల్లాకు సంపూర్ణ మద్దతు ప్రకటించిన వైసిపి మరి ఎమ్మిగనూరు జిల్లాకు ఎందుకు మద్దతు ప్రకటించలేదని జేఏసీ నాయకులు ప్రశ్నించారు. మాకు జిల్లాగా ఏ నియోజకవర్గాన్ని ప్రకటించిన అభ్యంతరం లేదని పశ్చిమ ప్రాంతం అభివృద్ధి జరగాలని ప్రజల ఆకాంక్ష అని జేఏసీ నాయకులు తెలిపారు. ముఖ్యంగా జిల్లా ప్రకటనకు అన్ని అర్హతలు కలిగి ఉండి ప్రభుత్వ ఆర్థిక భారాన్ని తగ్గించే ప్రాంతం ఎమ్మిగనూరు అని స్థానిక ఎమ్మెల్యే గారికి జేఏసీ నాయకులు విన్నవించుకున్నారు. తక్షణమే ఎమ్మిగనూరు జిల్లాగా ప్రకటించి 5 నియోజకవర్గాలను అభివృద్ధి బాటలో నడిపించాలని కూటమి ప్రభుత్వానికి విన్నవించాలని ఎమ్మెల్యే గారికి తెలియజేశారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు రాజేష్ రంగయ్య చార్లెస్ బతుకమ్మ గోవిందమ్మ ఓబులేసు రాజోలప్ప పేటయ్య చిన్ని ప్రసాద్ లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి సంబరాల్లో మహిళా సృజనాత్మకతకు ఘన గౌరవం






-ఎమ్మిగనూరులో బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ముగ్గుల పోటీలు

-137 మంది మహిళల ఉత్సాహభరిత పాల్గొనడం

-- లక్షల రూపాయల బహుమతుల ప్రదానం చేసిన బుట్టా శివ నీలకంఠ .


**ఎమ్మిగనూరు జనవరి 13(ప్రజా జ్యోతి ):**

సంక్రాంతి పండుగ శుభసందర్భాన్ని పురస్కరించుకుని, ఎమ్మిగనూరు పట్టణంలోని శిల్పా ఎస్టేట్‌లో గల బుట్టా ఫౌండేషన్ కార్యాలయం ఎదుట బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బుట్టా ఫౌండేషన్ అధినేత బుట్టా శివ నీలకంఠ నాయకత్వంలో ప్రజా భాగస్వామ్యంతో ఘన విజయాన్ని సాధించింది. కార్యక్రమ ప్రారంభానికి ముందు పోటీ ప్రాంగణాన్ని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, స్థానిక ప్రజల సమక్షంలో రిబ్బన్ కటింగ్ చేసి బుట్టా శివ నీలకంఠ అధికారికంగా ప్రారంభించారు. ప్రారంభం నుంచే మహిళల ఉత్సాహం, సందడి, కళాత్మక నైపుణ్యం ప్రాంగణం అంతటా కనిపించింది. ఈ ముగ్గుల పోటీలలో ఎమ్మిగనూరు పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల నుండి దాదాపు 137 మంది మహిళలు పాల్గొని సంప్రదాయ విలువలను ప్రతిబింబించేలా, సృజనాత్మకతను ప్రదర్శించేలా విభిన్న రంగులు, డిజైన్లతో అద్భుతమైన ముగ్గులు వేశారు. సంప్రదాయతతో పాటు ఆధునికతను మేళవించిన ఈ ముగ్గులు అందరినీ ఆకట్టుకున్నాయి. పోటీల అనంతరం నిర్వహించిన న్యాయనిర్ణయ ప్రక్రియలో కళాత్మకత, సృజనాత్మకత, సంప్రదాయ పరిరక్షణ, రంగుల సమన్వయం వంటి అంశాలను పరిగణలోకి తీసుకొని విజేతలను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా మొదటి బహుమతి :- రూ.20,000/- (సీరియల్ నెంబర్ -- 66)ను సుష్మ గెలుచుకున్నారు. రెండవ బహుమతి:- రూ.15,000/- (సీరియల్ నెంబర్ -- 120)ను కృష్ణవేణి గెలుచుకున్నారు. మూడవ బహుమతి:- రూ.10,000/- (సీరియల్ నెంబర్ -- 119)ను అనురాధ గెలుచుకున్నారు. నాలుగవ బహుమతి:- రూ.2,500/- (సీరియల్ నెంబర్ -- 121)ను కీర్తి గెలుచుకున్నారు. విజేతలకు బుట్టా ఫౌండేషన్ అధినేత శ్రీ బుట్టా శివ నీలకంఠ గారు స్వయంగా నగదు బహుమతులు అందజేసి అభినందనలు తెలిపారు. అంతేకాకుండా పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్క మహిళను ప్రోత్సహించే ఉద్దేశంతో ప్రత్యేక ప్రోత్సాహక బహుమతులను కూడా పార్టీ నాయకులు, కార్యకర్తల చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బుట్టా శివ నీలకంఠ మాట్లాడుతూ “సంక్రాంతి వంటి సంప్రదాయ పండుగలు మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాల జీవనాడులు. ముఖ్యంగా మహిళల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసే కార్యక్రమాలు సమాజానికి అత్యంత అవసరం. ముగ్గులు కేవలం కళ మాత్రమే కాదు, శు భం--శాంతి--సమృద్ధికి ప్రతీకలు. ప్రతి ఇంటి ముందు వేయబడే ముగ్గులు సానుకూలతను ప్రసరింపజేస్తాయి. ఇలాంటి కళలకు ప్రోత్సాహం ఇవ్వడం ద్వారా మహిళల్లో ఆత్మవిశ్వాసం, ధైర్యం పెరుగుతుంది. భవిష్యత్తులో కూడా బుట్టా ఫౌండేషన్ ద్వారా మహిళల సంక్షేమం, యువత అభివృద్ధి, విద్యా మరియు సాంస్కృతిక కార్యక్రమాలకు నిరంతరం అండగా నిలుస్తాం. ఈ పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరూ విజేతలే” అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం









అనంతరం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బుట్టా ఫౌండేషన్ అధినేత బుట్టా శివ నీలకంఠ గారిని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి గడ్డం అంజి శాలువా కప్పి గజమాలతో సత్కరించడం జరిగింది. మరియు ఎమ్మిగనూరు పట్టణంలోని 8వ వార్డు నాయకులు బండారి యల్లప్ప, బండారి రవికుమార్, కదిరికోట ప్రేమ్ సాగర్, బండారి చక్రవర్తి శాలువా కప్పి, బుట్ట శివ నీలకంఠ గారి ఫోటోను బహుకరించి పూలమాలలతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పార్టీ కార్యకర్తలు, మహిళలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ముగ్గుల పోటీలను విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎమ్మిగనూరులో సంక్రాంతి సంబరాలకు మరింత శోభను చేకూర్చిందని పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు.

# పల్లె పండుగతో గ్రామాలకు సరికొత్త సంక్రాంతి శోభ









-జిల్లాలో పల్లె పండుగ ద్వారా గ్రామాల అభివృద్ధికి రూ. 318 కోట్లు మంజూరు
-రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి
-నూతన రోడ్లు, తాగునీటి పథకాలు, మౌలిక వసతులతో ముస్తాబవుతున్న పల్లెసీమలు
-గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు చెల్లిస్తూ రాష్ట్రాన్ని సుపరిపాలన వైపు పయనింప చేస్తున్నాం
-ఎవరు ఊహించని విధంగా సూపర్ సిక్స్ ను సూపర్ హిట్ చేశాం
-దగదర్తి ఎయిర్పోర్ట్, రైల్వే ప్రాజెక్టులు, జాతీయ రహదారులతో నెల్లూరు జిల్లాలో పారిశ్రామిక ప్రగతి
-సోమశిల హై లెవెల్ కెనాల్ మొదటివిడత పూర్తి కి కృషి చేస్తున్నాం
-ప్రతి పథకాన్ని కూడా మర్రిపాడు మండలానికి తీసుకొస్తున్నాం
-ఆత్మకూరు నియోజకవర్గం లో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డితో కలిసి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన మంత్రి ఆనం
-విపిఆర్ అమృత ధార తో గ్రామీణ ప్రాంతాల దాహార్తి తీరుతోంది : ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి

**ఆత్మకూరు, జనవరి 13,ప్రజా జ్యోతి:**

రాష్ట్రవ్యాప్తంగా తమ ప్రభుత్వం పల్లె పండుగ కార్యక్రమంతో గ్రామాలకు సరికొత్త సంక్రాంతి శోభను తీసుకొచ్చిందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి చెప్పారు. మంగళవారం ఉదయం ఆత్మకూరు నియోజకవర్గంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డితో కలిసి మంత్రి ఆనం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అనంతసాగరం మండలం ఎగువపల్లి, మర్రిపాడు మండలం రాజుపాలెం, ఏఎస్పేట మండలం మదరాబాదు, కావలియడవల్లి, సంగం మండల కేంద్రంలో, చేజర్ల మండలం ఎన్వి కండ్రిగలో విపిఆర్ అమృతధార వాటర్ప్లాంట్లు, సిమెంటురోడ్లను మంత్రి ఆనం, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మర్రిపాడు మండలం రాజుపాలెం గ్రామంలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో గ్రామాల్లో వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో ఈ ఒక్కరోజే ఆరు ప్లాంట్లను ప్రారంభించామని, మొత్తం ఆత్మకూరు నియోజకవర్గం లో ఇప్పటివరకు 27 ప్లాంట్లను వేమిరెడ్డి సొంత నిధులతో నిర్వహిస్తూ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటి అందించడం పట్ల వేమిరెడ్డి సేవాభావాన్ని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం పల్లె పండుగ పేరుతో ప్రతి గ్రామంలో కూడా రహదారులు, మౌలిక వసతుల కల్పనకు పెద్దఎత్తున నిధులు మంజూరు చేసిందని చెప్పారు. పల్లె పండుగ ద్వారా నెల్లూరు జిల్లాలో 318 కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో 567 సీసీ రోడ్లకు 36.12 కోట్లకు నిధులు వెచ్చించామన్నారు. 172 గోకులాల నిర్మాణాలు చేస్తున్నామన్నారు. అనంతసాగరం మండలంలో 79 సిసి రోడ్లకు 5.47 కోట్లు ఖర్చు చేశామన్నారు. ఆత్మకూరు నియోజకవర్గం లో జల్జీవన్ మిషన్ ద్వారా 335 పనులకు 66 కోట్లు నిధులు మంజూరైనట్లు చెప్పారు. పశు సంపద అభివృద్ధి కోసం పశువుల షెడ్లతోపాటు పాటు క్యాటిల్ హాస్టల్స్ కూడా మంజూరు చేసినట్లు చెప్పారు. ప్రజల ఆకాంక్షల మేరకు గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నామని, పల్లె పండుగ అభివృద్ధి పనులు గ్రామాలకు సరికొత్త సంక్రాంతి వెలుగులు తీసుకొచ్చాయని మంత్రి ఆనం చెప్పారు. నెల్లూరు జిల్లాలో దగదర్తి ఎయిర్పోర్ట్ నిర్మాణానికి 487 ఎకరాలకు నిధులు మంజూరు అయినట్లు చెప్పారు. 900 కోట్లతో విమానాశ్రయాన్ని పూర్తి చేయడానికి ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. రైల్వే ప్రాజెక్టులు, జాతీయ రహదారులతో ఆత్మకూరు నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని కూడా మర్రిపాడు మండల అభివృద్ధి కోసం వినియోగిస్తున్నట్లు చెప్పారు. సోమశిల హై లెవెల్ కెనాల్ మొదటి విడత పనులు పూర్తి చేసి మెట్ట ప్రాంతాలను చేస్తామని ఈ సందర్భంగా ఆనం పునరుద్ఘాటించారు. శ్రీవాణి ట్రస్టు ద్వారా ప్రజల ఆకాంక్షల మేరకు గ్రామాల్లో దేవాలయాలను నిర్మించేందుకు త్వరలోనే మంజూరు చేస్తామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 150 ఆలయాల నిర్మాణానికి చర్యలు చేపట్టామన్నారు. 5870 ఆలయాల్లో ధూపదీప నైవేద్యం పథకం ద్వారా ప్రతినెల 10వేలు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. 1058 పురాతన ఆలయాల్లో పునర్నిర్మాణ పనులు మొదలుపెట్టినట్లు చెప్పారు. ఎవరూ ఊహించని విధంగా సూపర్ సిక్స్ పథకాలను విజయవంతంగా అమలు చేశామని మంత్రి ఆనం తెలిపారు. ప్రజలపై భారం పడకుండా ఆర్టీసీకి ప్రభుత్వం కోట్ల రూపాయలు చెల్లిస్తూ ఉచిత బస్సు, స్త్రీ నిధి పథకాలను అమలు చేస్తోందన్నారు. అన్నా క్యాంటీన్ల ద్వారా ఇప్పటివరకు నాలుగు కోట్ల మందికి భోజనం అందించామని, కోట్లాది రూపాయలతో పింఛన్లు క్రమం తప్పకుండా పంపిణీ చేస్తున్నామని చెప్పారు.గ్యాస్ సంస్థలకు ప్రభుత్వమే డబ్బులు చెల్లిస్తూ ప్రజలకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని చెప్పారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రానికి భారీ పెట్టుబడులు తరలివస్తున్నాయని, పోర్టులు, ఎయిర్పోర్టులు, పరిశ్రమల ఏర్పాటుతో రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి బాటలు వేస్తున్నామని అన్నారు. త్వరలోనే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రారంభిస్తామని, పోలవరం ప్రాజెక్టు పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా పల్లె పండుగ పేరుతో గ్రామాల అభివృద్ధికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. గత ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలతో చేసిన 10 లక్షల కోట్ల అప్పులకు వడ్డీలు చెల్లిస్తూ... ఆర్థిక భారాన్ని మోస్తూ తమ ప్రభుత్వం రాష్ట్ర ప్రజానీకానికి సుపరిపాలన అందిస్తోందని చెప్పారు. విపిఆర్ అమృత ధార తో గ్రామీణ ప్రాంతాల దాహార్తి తీరుతోంది. ప్రజలు సంతోషపడేలా గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయి. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ రోజు గ్రామీణ ప్రాంతాల్లో 6 వాటర్ ప్లాంట్లను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. 2017 నుంచి ఇప్పటి వరకు పెట్టిన అన్ని ప్లాంట్ల ను నిర్వహిస్తున్నామని వివరించారు. ఆత్మకూరులో 27 వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేశామన్నారు. పండుగ పూట ఇళ్లకు వచ్చిన అందరికి ఈ ప్లాంట్స్ ఉపయోగపడతాయని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు గారి సారధ్యంలో రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారని అన్నారు. ప్రతి చోటా ప్రజలు సంతోషపడేలా అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పావని, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నిత్యవసర సరుకుల రేట్లు పెంచి రాక్షసానందం పొందుతున్న కూటమి ప్రభుత్వం - రాచమల్లు

**జనవరి 13 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్**

ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మంగళవారం స్థానిక ఆయన నివాసంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ రానున్న సంక్రాంతి పండుగ కు కూటమి ప్రభుత్వం ఒకవైపు నిత్యావసర సరుకుల ధరలు, మరో వైపు మద్యపాన ధరలు పెంచి పేద, మధ్య తరగతి ప్రజలపై అదనపు భారం మోపిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన 20 నెలల కాలంలో నిత్యావసర సరుకుల ధరలు దాదాపు 100 రూపాయల వరకు పెరిగాయని, మద్యపాన ధరలు తమ ప్రభుత్వం తో పోలిస్తే దాదాపు క్వార్టర్ పై 20 రూపాయల వరకు పెరిగిందని వివరించారు. గతంలో ఎన్నికల ముందు నిత్యావసర సరుకుల ధరలు తగ్గిస్తామని, మద్యపాన ధరలు తగ్గించటంతో పాటు కల్తీ మద్యం నివారిస్తామని తెలిపి అందుకు వ్యతిరేకంగా ప్రస్తుతం చేశారని విమర్శించారు. ఈ నేపథ్యంలో ప్రజలకు పండుగ పూట కూడా పచ్చడి మెతుకులే మిగిలాయని వాపోయారు. ఈ రాష్ట్రంలో 20 నెలల కాలంలో దాదాపు 3 లక్షల కోట్ల రూపాయల అప్పులు, బోగస్ కంపెనీలకు ఆస్తుల ధారాదత్తం, విచ్చలవిడిగా అవినీతి జరుగుతోందని విమర్శించారు. ఈ నేపథ్యంలో ప్రజలు ఈ దుర్మార్గ ప్రభుత్వాన్ని భోగి మంటలో దహనం చేయాలని సూచించారు. ఇటీవల వన్ టౌన్ సిఐగా బాధ్యతలు స్వీకరించిన శ్రీరామ్ తన విధులను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని కొనియాడారు. వన్ టౌన్ పోలీసు స్టేషను పరిధిలోని 6 బ్రాందీ షాపులు సమయ పాలన, ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాల్సిందేనని ఆదేశాలు జారీ చేసి, ఎమ్మెల్యే అనూనయులకు కూడా రూల్స్ తప్పనిసరి చేయడం




ఆనందకరమన్నారు. ఆయనతో లాగానే మిగిలిన పోలీసు స్టేషను ల సిఐలు వారి విధులు ఎవరికీ తలొగ్గకుండా నిర్వర్తించాలని కోరారు.

## జాతీయ స్పృహతో సమాజానికి అవగాహన కల్పించిన ముగ్గుల పోటీలు




-ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్లో డీఎస్పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం

**డోన్ ప్రజాజ్యోతి**

జాతినుద్దేశించి సమాజంలోని ప్రజల్లో చైతన్యం తీసుకు రావాలనే లక్ష్యంతో డోన్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్లో డీఎస్పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగాఅవగాహనాత్మక ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో సామాజిక బాధ్యత, రహదారి భద్రత, జాతీయ స్పృహ వంటి అంశాలపై అవగాహన కల్పించారు.ఈ ముగ్గుల పోటీలలో ఆపరేషన్ సింధూర్, మహిళల వరల్డ్ కప్, హెల్మెట్ తప్పనిసరి వినియోగం, డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రమాదాలు వంటి సమకాలీన అంశాలను కేంద్రబిందువుగా తీసుకొని మహిళలు, చిన్నారులు తమ సృజనాత్మకతను రంగుల ముగ్గుల రూపంలో ఆవిష్కరించారు. సమాజానికి మేలుచేసే సందేశాలను కళాత్మకంగా ప్రజల ముందుకు తీసుకురావడంలో ఈ కార్యక్రమం విశేషంగా నిలిచింది.పట్టణానికి చెందిన అనేక మంది మహిళలు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ముఖ్యంగా రహదారి భద్రతపై రూపొందించిన ముగ్గులు అందరి దృష్టిని ఆకర్షించాయి. హెల్మెట్ వాడకం ప్రాణాలను కాపాడుతుందని, మద్యం సేవించి వాహనం నడపడం ఎంతటి ప్రమాదాలకు దారి తీస్తుందో ముగ్గుల ద్వారా స్పష్టంగా వివరించారు. ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రజలు స్వచ్ఛందంగా చట్టాలను పాటించినప్పుడే ప్రమాదాలను తగ్గించవచ్చని అన్నారు. మహిళలు, చిన్నారులు ఇలాంటి కార్యక్రమాల్లో భాగస్వాములవడం ద్వారా సమాజంలో మంచి మార్పు వస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. అవగాహన కల్పించడంలో కళను మాధ్యమంగా ఉపయోగించడం అభినందనీయమని తెలిపారు.కార్యక్రమం ముగింపులో పాల్గొన్న మహిళలు, చిన్నారులను నిర్వాహకులు అభినందించి, ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని తెలిపారు.

## ఎటపాకలో కోడిపందాల బరుల ధ్వంసం పోలీసుల హెచ్చరిక

-చోడవరం,గుండాల,పురుషోత్తపట్నంలో బరులు తొలగింపు
-నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు
-సీఐ కన్నపరాజు,ఎస్సై అప్పలరాజు



**ఎటపాక,జనవరి 13,ప్రజాజ్యోతి:**

సంక్రాంతి పండుగ వేళ కోడిపందాలు,జూదాల నిర్వహణపై ఎటపాక మండల పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు.పండుగను ఆసరాగా చేసుకుని మండలంలోని వివిధ గ్రామాల్లో సిద్ధం చేసిన కోడిపందాల బరులను మంగళవారం పోలీసు,రెవెన్యూ అధికారులు సంయుక్తంగా ధ్వంసం చేశారు.మండలంలోని చోడవరం,గుండాల,పురుషోత్తపట్నం గ్రామాల్లో పందాల కోసం నిర్మించిన బరులను సీఐ ఎం.కన్నపరాజు,తహశీల్దార్ శ్రీనివాస్,ఎస్సై జి.అప్పలరాజు పర్యవేక్షణలో తొలగించారు. ట్రాక్టర్ల సహాయంతో పందాల స్థావరాలను దున్నించి, సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు.అనంతరం ఆయా ప్రాంతాల్లో "కోడిపందాలు, జూదాలు నిషేధం" అని రాసి ఉన్న హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సీఐ కన్నపరాజు మాట్లాడుతూ.. పండుగ సంస్కృతిని విస్మరించి, జూదాల పేరుతో చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.ప్రజలు తమ కుటుంబ సభ్యులతో కలిసి సంక్రాంతిని ఆనందంగా,శాంతియుతంగా జరుపుకోవాలని కోరారు.జూదాల వల్ల సామాన్య ప్రజలు ఆర్థికంగా చితికిపోయే ప్రమాదం ఉందని,అటువంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.మండల వ్యాప్తంగా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని, పందాలు నిర్వహిస్తే కఠినమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## 12 వతరం మఠాధిపతులుగ శ్రీ శ్రీ శ్రీ వెంకటాద్రి స్వామి నియామకం

**బ్రహ్మంగారి మఠం - ప్రజా జ్యోతి**



జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠం 12వ తరం పీఠాధిపతిగా శ్రీ శ్రీ శ్రీ వెంకటాద్రి స్వామిని నియమించినట్టుగా ఉత్తర్వులు జారీ చేయడంతో పీఠాధిపతి నియామక పత్రంపై ఆయన మంగళవారం సంతకం చేశారు. సంవత్సరాలుగా పెండింగులో ఉన్న పీఠాధిపతి నియామకం ఎట్టకేలకు కొలిక్కి రావడం తో మండల ప్రజలు బ్రహ్మంగారి భక్తాదులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పూర్వ మఠాధిపతి శివైక్యం చెందిన తర్వాత మొదటి భార్య సంతానంలోని పెద్ద కుమారుడు వెంకటాద్రి స్వామి, రెండవ భార్య కుమారుడు గోవిందస్వామి మధ్య పీఠాధిపతి నియామకంపై పోటీ ఏర్పడడం జరిగింది కానీ గత వైసిపి ప్రభుత్వంలో దేవాదాయ శాఖ మంత్రి, అప్పటి ఎమ్మెల్యే రఘురాంరెడ్డి, దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో సంధి చేసేందుకు సమావేశం ఏర్పాటు చేసినప్పటికీ అనేక కారణాలవల్ల ఒప్పందం కుదరక ఇరువురు కోర్టును ఆశ్రయించారు. కోర్టు ధార్మిక పరిస్థిత్ ను త్వరత గతిన మఠాధిపతి నియామకం చేయాలని ఆదేశాలు ఇవ్వడంతో ప్రజల అభిప్రాయ సేకరణ కూడ నిర్వహించారు. మంగళవారం అధికారికంగా మఠాధిపతిగ వెంకటాద్రి స్వామిని నియమిస్తున్నట్లు ఉత్తర్వులు వెలువల్లడంతో మఠాధిపతి నియామకంపై తెరవీడింది.

## అంగన్వాడి కేంద్రంలో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు

**దువ్వూరు, జనవరి 13 ( ప్రజా జ్యోతి )**



దువ్వూరు మండలం గుడిపాడు సెక్టార్ లోని అన్ని అంగన్వాడీ కేంద్రంలో ముందుస్తూ సంక్రాంతి సంబరాలు పిల్లలతో మంగళవారం ఘనంగా నిర్వహించారు. సెక్టార్ సూపర్ వైజర్ సౌజన్య ముఖ్య అతిథిగా హాజరై, సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతను, సాంప్రదాయ కార్యక్రమాలను వివరించారు. అంగన్వాడి కేంద్రంలో వివిధ రకాల ముగ్గులు, అలంకరణలతో పాటు, చిన్నారుల వేషధారణలతో కూడిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పిల్లలకు గుడిపాడు 3 అంగన్వాడి కేంద్రంలో భోగిపళ్లు కార్యక్రమం కూడా ఎంతో చక్కగా జరిపారు.ఈ కార్యక్రమాన్ని అంగన్వాడి సిబ్బంది విజయవంతంగా నిర్వహించి ప్రజల మన్ననలు పొందారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ రమ, కొండమ్మ లు పాల్గొన్నారు...

## ఎం.పి.డి ఓ,ఇమ్మానియల్ చేతుల మీదుగా!. ట్రూత్ ఇవాంజిలికల్ చర్చ్ మినిస్ట్రీస్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ!..

**వి.ఆర్.పురం,జనవరి13(ప్రజాజ్యోతి)**



పోలవరం జిల్లా!వరరామచంద్రాపురం మండలం,ఎం.పి.డి.ఓకార్యాలయంలో మండల ఎం.పి.డి.ఓ,మండల అభివృద్ధి అధికారి ఇమ్మనియేల్, చేతులమీదుగా ట్రూత్ ఇవాంజిలికల్ చర్చ్ నూతన క్యాలెండర్ ను ఈరోజు ఆవిష్కరణ చేశారు.వివరాల్లోకి వెళ్తే వరరామచంద్రాపురం,బిసి, కాలనీలో ఉన్న ట్రూత్ ఇవాంజికల్ చర్చిమినిస్ట్రీస్ డైరెక్టర్ రెవరెండ్,కె కృపారావు,సంఘంతో కూడిన చర్చి క్యాలెండర్ ను విశ్వాసులకొరకు ఏర్పాటు చేశారు.మండలఅధికారురి ఎం.పి.డి.ఓ,ఇమ్మానియల్, చేతులుమీదుగాఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎం.పి.డి.ఓ, ఇమ్మనియేల్ మాట్లాడుతూ!కృపా భారతి,చారిటబుల్ ట్రస్టు ద్వారా జరుగుతున్న కార్యక్రమాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. చిల్డ్రన్ ట్యూషన్,భోజనాలు,పిల్లలకు బహుమతులు,సాంస్కృతిక కార్యక్రమాలు,నిర్వహిస్తూ స్టూడెంట్స్ కోసం ప్రత్యేక ట్యూషన్ ఏర్పాట్లు అడిగివివరాలు.తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాజ్యోతి రిపోర్టర్ నాగేంద్ర బాబు,కృపా భారతి చారిటబుల్ ట్రస్టు చెర్మెన్ కె కృపారావు తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ యువ పార్లమెంట్--2026లో ప్రకాశించిన ప్రొద్దుటూరు విద్యార్థిని సాహిత్య ప్రతిభ!




**జనవరి 13 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్**

భారతీయ యువ పార్లమెంట్--2026లో పట్టణానికి చెందిన మోరే వెంకట సాహిత్య జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ ప్రతినిధిగా భారతీయ యువ పార్లమెంట్ 2026లో ఘనవిజయం సాధించారు. దేశవ్యాప్తంగా ఎంపికైన ప్రతినిధుల మధ్య సాహిత్య ఆంధ్రప్రదేశ్ తరపున ఆకట్టుకునే ప్రసంగం చేసి, "మహిళల భద్రత" అనే అంశంపై తన దృక్పథన్ని ప్రతిపాదించారు. భారత మాజీ కేబినెట్ మంత్రి స్మృతి జూబిన్ ఇరానీ, ఇతర కేంద్ర మంత్రులు, ప్రతిష్ఠాత్మక డెలిగేట్లు హాజరైన ఈ వేదికపై సాహిత్య ప్రసంగం ప్రశంసల వర్షం కురిపించింది. తన స్ఫూర్తిదాయక ఆలోచనలు, నిశితమైన పరిశీలనతో ఆమె ప్రేక్షకుల మనసులు గెలుచుకున్నారు. ఈ ప్రతిష్టాత్మక వేదికలో ఆమె న్యాయ, న్యాయ వ్యవహారాల మంత్రిత్వ శాఖను ప్రతినిధ్యం వహించే గౌరవం దక్కించుకున్నారు. అంతేకాదు, భారతీయ యువ పార్లమెంట్ 2026 బ్రాండ్ అంబాసడర్‌గా ఎంపికయ్యారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశవ్యాప్తంగా టాప్ 5 రాష్ట్రాల్లో స్థానం పొందడం సాహిత్య ప్రదర్శనకే ప్రతిఫలమని నిర్వాహకులు అభినందించారు. "ప్రతీ మహిళ భయంలేని భవిష్యత్తు కోసం చట్టం కేవలం పుస్తకాల్లో కాకుండా, ప్రజల మనసుల్లో ఉండాలని సాహిత్య తన ప్రసంగంలో పేర్కొంది. సాహిత్య ప్రస్తుతం ఇన్స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియాలో శిక్షణ పొందుతున్నారు. అంకితభావం, ప్రతిభ, ప్రజాభిముఖ ఆలోచనలతో జాతీయ స్థాయిలో ప్రతిభను చాటిన ఆమె, యువతకు ఆదర్శంగా నిలిచారు.

## మండల సర్వ సభ్య సమావేశం 19

**-ప్రజా సమస్యలపై అధికారుల సమీక్ష**

**మడకశిర, (ప్రజా జ్యోతి) జనవరి 13: మడకశిర ఇంచార్జ్**



అగళి మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 19వ తేదీన మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ గంగాధర్ తెలిపారు. ప్రతి మూడు నెలలకోసారి నిర్వహించే ఈ సమావేశం ఎంపీపీ అధ్యక్షతన జరగనుంది. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ, "ప్రభుత్వ పథకాల అమలు, మండల అభివృద్ధి కార్యక్రమాల పురోగతి, ప్రజా సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై ఈ సమావేశంలో సమగ్రంగా చర్చించనున్నాం," అని పేర్కొన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు సమయానికి హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు, మండల స్థాయి ప్రజా ప్రతినిధులు పాల్గొననున్నారు. గ్రామీణాభివృద్ధి, పథకాల అమలు, ప్రజల నుంచి వచ్చిన వినతులు, సమస్యల పరిష్కారంపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించే అవకాశం ఉంది.

## అక్షర సూర్యుడు టీచర్ మాదన్న

**-ద.ర.సం.ఆధ్వర్యంలో ఘనంగా మాదన్న గారి సంస్మరణ సభ**

**జనవరి 13 ( ప్రజా జ్యోతి ఎమ్మిగనూరు అర్బన్ ప్రతినిధి )**

తెలుగు సాహిత్య అభివృద్ధికి టీచర్ మాదన్న కృషి మరువనిదని, తెలుగు సాహిత్య గగనంలో మాదన్న అస్తమించని అక్షర సూర్యుడుగా వెలుగొందుతున్నారని, మాదన్న మరణం తెలుగు సాహితి లోకానికి తీరని లోటు అని ఏఐసీసీ రాష్ట్ర కార్యదర్శి డా.మల్లెల ఆల్ ఫ్రెడ్ రాజు, సాహిత్య వేత్త,అధ్యాపకులు పౌరో హితం మారుతి,కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు యస్.దేవ సహాయం,దళిత రచయితల సంఘం (ద.ర.సం.) గౌరవాధ్యక్షులు కదిరికోట ఆదెన్నలు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కెవిపిఎస్ ఆఫీసు నందు దళిత రచయితల సంఘం (దరసం) ఆధ్వర్యంలో వ్యవస్థాపక అధ్యక్షులు,ఉపాధ్యాయులు ఆరెకంటి భాస్కర్ అధ్యక్షతన మాదన్న గారి సంస్మరణ సభ ఘనంగా జరిగింది. ఈ సంస్మరణ సభకు వివిధ సంఘాల ప్రతినిధులు, తెలుగు సాహిత్య ప్రియులు, రచయితలు, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని మాదన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సంస్మరణ సభలో వక్తలు మాట్లాడుతూ గోనెగండ్ల మండలం,గంజహళ్ళి గ్రామానికి చెందిన పసెద్దుల మాదన్న 30 ఏళ్ళు సుదీర్ఘంగా విద్యాశాఖలో ఉపాధ్యాయుడిగా సేవలందించారని, తెలుగు సాహిత్యం, తెలుగు భాషాభివృద్ధికి నిరంతరం సంఘర్షణతో పరితపించారని , ఆయన కవిత్వాలు,నవలలు, కథలు, పుస్తకాల రచనలు సమాజాన్ని మేలు కొల్పే విధంగా ఉన్నాయన్నారు. నా పంతం మార్చుకోను, నేను అంతం అయినా అక్షర రుపంలో దళిత చైతన్యానికి రవళి నై వస్తా మూగబోయింది నా స్వరమే కానీ,మట్టికి మన్నయింది నా శరీరమే కానీ, సాహితీ ప్రపంచంలో నేనెప్పటికీ ఆశ నై,భాష నై, ఘోష నై వినిపిస్తూనే ఉంటా నంటుంది మాదన్న గారి ఆత్మ అని వక్తలు కవిత్వం రూపంలో అక్షర నివాళులర్పించారు. మాదన్న గారికి రాజ్యాంగ పీఠిక పై అమితమైన గౌరవం కలిగి ఉన్న గొప్ప వ్యక్తి అని కొనియాడారు. మాదన్న గారి ఆశయాలను కొనసాగించాలని వక్తలు సాహితీ ప్రియులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు రాష్ట్ర నాయకులు దేవ ప్రసన్న రాజు,బిటీఏ జిల్లా అధ్యక్షులు జి. భాస్కర్,టీచర్ అంపయ్య, జనార్ధన్, ఏపీవో సోగనూరు రామన్న, అడ్వకేట్ సుందర రాజు, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గంజహల్లి మహా దేవ్ మాదిగ,జై భీమ్ ఎమ్మార్పీస్ జిల్లా అధ్యక్షులు సుమాల మత్తు, పూలే అంబేద్కర్ ఐడియాలజీ కన్వీనర్ ఏ.సి దేవదానం, ప్రైవేట్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి.రంగస్వామి,కేవీపీస్ నాయకులు అంతోనీ, తిమ్మన్న, మాల రాజా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## హీరో కిరణ్ అబ్బవరం గారిని మర్యాదపూర్వకంగా కలిసిన మనోజ్ కుమార్

**బద్వేల్ జనవరి 13 (ప్రజా జ్యోతి న్యూస్**



గండికోట ఉత్సవాలలో భాగంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ హీరో కిరణ్ అబ్బవరం గారిని మంగళవారం నాడు ప్రొద్దుటూరులో మర్యాదపూర్వకంగా మనోజ్ కుమార్, శ్రీధర్ కుమార్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి , కొండారెడ్డి కలిసి కిరణ్ అబ్బవరం గారికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

# 150 కోట్ల అమృత పథకం పేరుకేనా?

**-ఇస్లాంపురంలో మురుగు నీళ్లా**

**-చిన్నారి మాటలతో కాంగ్రెస్ ఇంచార్జ్ ఇర్ఫాన్ భాష ఆవేదన!**

**జనవరి 13 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్**

ప్రొద్దుటూరు పట్టణంలో కోట్ల రూపాయలు ఖర్చు చేసిన తాగునీటి పథకాలు ప్రజలకు ఉపయోగపడకుండా కేవలం కాగితాలకే పరిమితమవుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా ఇస్లాంపురం ప్రాంతంలో నెలల తరబడి మురికి నీరు సరఫరా అవుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అమృత్ పథకం కింద దాదాపు 150 కోట్ల రూపాయలు వెచ్చించినప్పటికీ, ఈ ప్రాంత ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పేరుకే 'అమృత్ ' పథకం కానీ, ఇళ్లకు వస్తోంది మాత్రం మురుగు కలిసిన నీరేనని విమర్శిస్తున్నారు. ఈ నేపథ్యంలో నేడు సోమవారం ప్రొద్దుటూరు పట్టణంలోని ఇస్లాంపురం ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ పర్యటన నిర్వహించారు. 12వ, 13వ వార్డులను కలుపుతూ ఉన్న ప్రాంతంలో ప్రజలతో మాట్లాడి, వారు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. పర్యటన సందర్భంగా అక్కడ నివసిస్తున్న ఓ చిన్నారిని ఇర్ఫాన్ భాష ప్రశ్నించగా, అతను చెప్పిన మాటలు ఆయనను తీవ్రంగా కలిచివేశాయి. కలుషిత నీరు తాగడం వల్ల అనారోగ్యానికి గురై, స్కూల్‌కు వెళ్లాల్సిన వయసులో హాస్పిటల్‌కు వెళ్లాల్సి వస్తోందని ఆ చిన్నారి చెప్పడంతో, ఇది అత్యంత బాధాకరమైన విషయమని ఇర్ఫాన్ భాష ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఇస్లాంపురం మసీధిలో ఉజు చేసుకునేదానికి కూడా ఈ నీళ్లు దుర్గంధపూరితంగా ఉన్నాయని ప్రజలు వాపోతున్నారు. ఈ సందర్భంగా ఇర్ఫాన్ భాష మాట్లాడుతూ ఇస్లాంపురం ప్రాంతంలో ఉన్న పైప్‌లైన్ దాదాపు 70 ఏళ్ల కాలం ఐనది అని కానీ దాని 30 ఏళ్ల కాలపరిమితి పూర్తి చేసుకుని పూర్తిగా శిథిలావస్థకు చేరిందన్నారు. పైప్‌లైన్ ముక్కలు ముక్కలుగా పాడైపోయి, బాత్రూంల నుంచి వచ్చే మురికి నీరు తాగునీటి లైన్లో కలుస్తోందని తెలిపారు. ప్రతి నెల కనీసం 20 నుంచి 25 రోజులు మురికి నీరు ఇళ్లకు వస్తోందని, తాగునీరు అనే పదమే ప్రజలు మర్చిపోయే పరిస్థితి నెలకొని ఉందని మండిపడ్డారు. కోట్ల రూపాయలు ఖర్చు చేశామని పాలకులు గొప్పలు చెప్పుకుంటున్నారని, బ్యాంకుల నుంచి రుణాలు తీసుకొని నెలకు లక్షల రూపాయలు చెల్లిస్తున్నామని చెప్పుకుంటున్నారని, కానీ దాని ఫలితం మాత్రం ప్రజలకు కనిపించడం లేదని ప్రశ్నించారు. 150 కోట్ల అమృత పథకం



ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకా? లేక కాగితాలపై ఖర్చులకేనా? అని నిలదీశారు. గత రెండు సంవత్సరాలుగా అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా సమస్య అలాగే కొనసాగుతోందని, ఫోటోలు తీసి వెళ్లడం తప్ప శాశ్వత పరిష్కారం చూపడం లేదని విమర్శించారు. ఇస్లాంపురం ప్రాంతంలోని తుప్పుపట్టిన ప్రధాన పైప్‌లైన్‌ను పూర్తిగా తొలగించి, నూతన తాగునీటి పైప్‌లైన్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యపై ఎమ్మెల్యే, మున్సిపల్ కమిషనర్, జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. లేదంటే ప్రజల పక్షాన కాంగ్రెస్ పార్టీ ప్రజలతో కలిసి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తుందని హెచ్చరించారు.

## ఘనంగా కూటమి నాయకుల ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

**కూనవరం,జనవరి 13, (ప్రజాజ్యోతి):**

సంక్రాంతి పండగను పురస్కరించుకుని తెలుగుదేశం--బీజేపీ--జనసేన కూటమి నాయకుల ఆధ్వర్యంలో కూనవరం మండలంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. టిడిపి మండల అధ్యక్షులు యడవల్లి భాస్కర్ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గాలిపటాలు,ముగ్గుల పోటీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ పోటీల్లో మహిళలు,పిల్లలు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటారు. పోటీల్లో ప్రథమ,ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన వారికి నిర్వాహకులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కూనవరం ఎస్సై రామకృష్ణ మాట్లాడుతూ, సంక్రాంతి వంటి సంప్రదాయ పండుగలు గ్రామీణ సంస్కృతి, సామాజిక ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని అన్నారు. మహిళలు, పిల్లలు చురుకుగా పాల్గొనడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు యడవల్లి భాస్కర్ రావుతో పాటు,మాజీ జెడ్పిటిసి కన్యకా పరమేశ్వరి,పాయం వెంకయ్య, పోడియం అప్పారావు, చలకాని ఉమామహేశ్వరరావు, కూనవరం సర్పంచ్ హేమంత్, నోముల రామారావు, బట్టు భాస్కర్ రావు, మడకం చిన్ని తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సంక్రాంతి పండగను ప్రజలతో



కలిసి ఆనందంగా జరుపుకోవడం ద్వారా గ్రామంలో పండుగ వాతావరణం మరింత ఉత్సాహంగా మారిందని స్థానికులు తెలిపారు.

## శ్రీ సర్వ లక్ష్మినరసింహ స్వామిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్

**శిరివెళ్ళ జనవరి 13 ప్రజా జ్యోతి న్యూస్**

సిరివెళ్ల మండల పరిధిలోని నల్లమల అడవిలో గల శ్రీ లక్ష్మీ సర్వ నరసింహ స్వామి ఆలయాన్ని నంద్యాల జిల్లా కలెక్టర్ కుటుంబ సమేతంగా దర్శించి స్వామివారికి పూజలు నిర్వహించారు., ఆలయ ఈవో జయ చంద్రారెడ్డి రేచర్ల నాగేంద్ర దంపతులు మరియు మహేష్,చిన్న, మధు తదితరుల ఆధ్వర్యంలో అర్చక స్వాములు నంద్యాల జిల్లా కలెక్టర్ గారికి పూర్ణకుంభంతో వేదమంత్రాల మధ్య ఘన స్వాగతం పలికారు. సర్వ నరసింహ స్వామిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ గారిని ఆలయం తరఫున పట్టు వస్త్రాలతో సన్మానించి వేద పండితుల ఆశీర్వాదం అందించారు. సర్వ నరసింహస్వామి ఆలయ దర్శనానికి వచ్చిన జిల్లా కలెక్టర్ గారికి టిడిపి యువ నాయకుడు రేచర్ల నాగేంద్ర ఆలయ అభివృద్ధి గురించి వినతి పత్రం అందజేశారు. గత కొన్ని సంవత్సరాలుగా అభివృద్ధి పనులు మధ్యలోనే ఆగిపోయాయని ఆలయ ప్రహరీ ధ్వజస్తంభం తదితర ప్రధానమైనటువంటి వసతులు లేక కొన్ని ఆధ్యాత్మిక కార్యక్రమాలు నోచుకోవడం లేదని అన్నారు. ప్రతి ఏటా సంక్రాంతికి పారువేట ఉత్సవం నిర్వహించే వారమని పారువేట గొర్రెను సైతం వదిలి విజేతను ప్రకటించేవారమని స్వామివారికి కల్యాణాలు స్వాతి నక్షత్ర వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించే వారమని తెలియజేశారు. ఆగిపోయిన అభివృద్ధి పనులు తిరిగి ప్రారంభించేలా తగిన చర్యలు తీసుకోవాలని వినతి పత్రం ద్వారా అందజేశారు ఈ సందర్భంగా నంద్యాల జిల్లా కలెక్టర్ గారు అటవీశాఖ అధికారులతో మాట్లాడి ఆలయ అభివృద్ధి



పనులను కొనసాగించేలా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో పలువురు అధికారులు ప్రముఖులు పాల్గొన్నారు.

## అక్షర సూర్యుడు టీచర్ మాదన్న

**-ద.ర.సం.ఆధ్వర్యంలో ఘనంగా మాదన్న సంస్మరణ సభ**

**జనవరి 13 ( ప్రజా జ్యోతి ఎమ్మిగనూరు అర్బన్ ప్రతినిధి )**

తెలుగు సాహిత్య అభివృద్ధికి టీచర్ మాదన్న కృషి మరువనిదని, తెలుగు సాహిత్య గగనంలో మాదన్న అస్తమించని అక్షర సూర్యుడుగా వెలుగొందుతున్నారని, మాదన్న మరణం తెలుగు సాహితి లోకానికి తీరని లోటు అని ఏఐసీసీ రాష్ట్ర కార్యదర్శి డా.మల్లెల ఆల్ ఫ్రెడ్ రాజు, సాహిత్య వేత్త,అధ్యాపకులు పౌరో హితం మారుతి,కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు యస్.దేవ సహాయం,దళిత రచయితల సంఘం (ద.ర.సం.) గౌరవాధ్యక్షులు కదిరికోట ఆదెన్నలు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కెవిపిఎస్ ఆఫీసు నందు దళిత రచయితల సంఘం (దరసం) ఆధ్వర్యంలో వ్యవస్థాపక అధ్యక్షులు,ఉపాధ్యాయులు ఆరెకంటి భాస్కర్ అధ్యక్షతన మాదన్న గారి సంస్మరణ సభ ఘనంగా జరిగింది. ఈ సంస్మరణ సభకు వివిధ సంఘాల ప్రతినిధులు, తెలుగు సాహిత్య ప్రియులు, రచయితలు, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని మాదన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సంస్మరణ సభలో వక్తలు మాట్లాడుతూ గోనెగండ్ల మండలం,గంజహళ్ళి గ్రామానికి





చెందిన పసెద్దుల మాదన్న 30 ఏళ్ళు సుదీర్ఘంగా విద్యాశాఖలో ఉపాధ్యాయుడిగా సేవలందించారని, తెలుగు సాహిత్యం, తెలుగు భాషాభివృద్ధికి నిరంతరం సంఘర్షణతో పరితపించారని , ఆయన కవిత్వాలు,నవలలు, కథలు, పుస్తకాల రచనలు సమాజాన్ని మేలు కొల్పే విధంగా ఉన్నాయన్నారు. నా పంతం మార్చుకోను, నేను అంతం అయినా అక్షర రుపంలో దళిత చైతన్యానికి రవళి నై వస్తా మూగబోయింది నా స్వరమే కానీ,మట్టికి మన్నయింది నా శరీరమే కానీ, సాహితీ ప్రపంచంలో నేనెప్పటికీ ఆశ నై,భాష నై, ఘోష నై వినిపిస్తూనే ఉంటా నంటుంది మాదన్న గారి ఆత్మ అని వక్తలు కవిత్వం రూపంలో అక్షర నివాళులర్పించారు. మాదన్న గారికి రాజ్యాంగ పీఠిక పై అమితమైన గౌరవం కలిగి ఉన్న గొప్ప వ్యక్తి అని కొనియాడారు. మాదన్న గారి ఆశయాలను కొనసాగించాలని వక్తలు సాహితీ ప్రియులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు రాష్ట్ర నాయకులు దేవ ప్రసన్న రాజు,బిటీఏ జిల్లా అధ్యక్షులు జి. భాస్కర్,టీచర్ అంపయ్య, జనార్ధన్, ఏపీవో సోగనూరు రామన్న, అడ్వకేట్ సుందర రాజు, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గంజహల్లి మహా దేవ్ మాదిగ,జై భీమ్ ఎమ్మార్పీస్ జిల్లా అధ్యక్షులు సుమాల మత్తు, పూలే అంబేద్కర్ ఐడియాలజీ కన్వీనర్ ఏ.సి దేవదానం, ప్రైవేట్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి.రంగస్వామి,కేవీపీస్ నాయకులు అంతోనీ, తిమ్మన్న, మాల రాజా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రిపబ్లిక్ పరేడ్ కి రుద్రవరం ఆదర్శ పాఠశాల నుండి 4 గురు విద్యార్థులు ఎంపిక

**రుద్రవరం ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 13**

జనవరి 26వ తేదీన నిర్వహించనున్న రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా జరిగే ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు గణతంత్ర దినోత్సవ పరేడ్ కార్యక్రమానికి రుద్రవరం ఆదర్శ పాఠశాల నుండి 4 విద్యార్థులు ఎంపిక కావడం పాఠశాలకు అత్యంత గర్వకారణంగా నిలిచింది. ఈ ప్రతిష్ఠాత్మక రిపబ్లిక్ దినోత్సవ పరేడ్ కార్యక్రమానికి ఎంపికైన విద్యార్థులు చరణ్ కుమార్ 9వ తరగతి, బాలాజీ 9వ తరగతి, హారిక 9వ తరగతి, ఆశ్విత 9వ తరగతి, ఈ విద్యార్థులు తమ క్రమశిక్షణ, దేశభక్తి, శారీరక దృఢత్వం మరియు నిరంతర సాధనతో ఈ అరుదైన అవకాశాన్ని సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర రావు తెలిపారు. ముఖ్య మంత్రీ చంద్ర బాబు నాయుడు సమక్షంలో రిపబ్లిక్ దినోత్సవ పరేడ్‌లో పాల్గొనడం విద్యార్థుల జీవితంలో మరచిపోలేని అనుభవంగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులను పరేడ్‌కు సిద్ధం చేయడంలో కీలక పాత్ర పోషించిన స్కౌట్ మాస్టర్ శ్రీనివాసులు, మరియు గైడ్ టీచర్ లక్ష్మి అంకితభావం, కృషి ప్రశంసనీయమని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వారిని ప్రత్యేకంగా అభినందించారు. ప్రస్తుతం ఎంపికైన ఈ నలుగురు విద్యార్థులకు ఈ నెల 10వ తేదీ నుండి 25వ తేదీ వరకు గుంటూరు నగరంలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణలో పరేడ్ నడక విధానం, శారీరక వ్యాయామాలు, క్రమశిక్షణ, జాతీయ కార్యక్రమాల ప్రోటోకాల్‌పై సమగ్రంగా శిక్షణ అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ ఎంపిక రుద్రవరం ఆదర్శ పాఠశాలలోని ఇతర విద్యార్థుల్లో, మండల కేంద్రంలో ఉన్న ప్రతి ఒక్క విద్యార్థి తన దేశభక్తి భావనను మరింత పెంపొందించి, జాతీయ,రాష్ట్ర కార్యక్రమాల్లో ఇంకా చురుకుగా పాల్గొనేలా ప్రోత్సహిస్తుందని పాఠశాల ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయ బృందం అభిప్రాయపడింది. ఈ కార్యక్రమానికి సంబంధించిన మార్గదర్శకాలు, సహకారం మరియు ప్రోత్సాహం అందించిన జె.డి. తెహర సుల్తానాఏ ఎం ఓ ,నంద్యాల జిల్లా అధికారులు లకి, మండల




అధికారులకి,ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు మరియు శిక్షణ అందించిన ఉపాధ్యాయులకు పాఠశాల తరఫున హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# ఈ సంక్రాంతి ప్రతి కుటుంబంలో ఆనందం నింపాలి

**-మండల ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు**
**-క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి**
**-మాజీ ఎంపీపీ సుంకర వెంకటాద్రి**



**వరికుంటపాడు జనవరి 13 (ప్రజాజ్యోతి ప్రతినిధి) కె. సంతోష్**

క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని ప్రభుత్వ మాజీ ఎంపీపీ సుంకర వెంకటాద్రి అన్నారు. మంగళవారం వరికుంటపాడు మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం వెనుక గౌండ్ లో సుంకర అండ్ బోయిడి బ్రదర్స్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్లమెంటును మాజీ ఎంపీపీ సుంకర వెంకటాద్రి ప్రారంభించారు. ముందుగా వరికుంటపాడు మండల ప్రజలకు, అధికారులకు, కూటమి నాయకులకు, కార్యకర్తలకు భోగి, సంక్రాంతి, కనుము శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు వారి వారసత్వానికి, మనుషులంతా కలిసి ఉంటే కలిగే ఆనందాలకు, మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి అని, ఈ పండుగ అందరి కుటుంబాలలో అష్ట ఐశ్వర్యాలు, సుఖ సంతోషాలు, సకల సౌభాగ్యాలు కలుగ జేసి ఆనందంగా జరుపుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రజలకు ఒక అద్భుతమైన రాజధానిగా అమరావతిని తీర్చిదిద్దేందుకు, రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రభుత్వానికి సంక్రాంతి లక్ష్మి కరుణ కటాక్షాలు పుష్కలంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అలాగే క్రీడలు శరీర దారుఢ్యంతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని, క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరూ గెలుపు ఓటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధననే ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరికుంటపాడు గ్రామ కమిటీ అధ్యక్షులు నల్లగొండ్ల వెంగళరావు, మాజీ ఉపసర్పంచ్ సుంకర రాధ కృష్ణ,సంధి రెడ్డి మాలకొండ రాయుడు,షేక్ పేరయ్య, క్రీడాకారులు పాల్గొన్నారు

# పూనెం సత్యనారాయణ స్మారక టోర్నమెంట్ విజేత మన చొక్కనపల్లి జట్టే

**వి.ఆర్.పురం,జనవరి13(ప్రజా జ్యోతి)**









వరరామచంద్రాపురం, మండల స్థానిక రేఖపల్లి, గ్రామంలో అమరజీవి, మాజీ సర్పంచ్ కామ్రేడ్ పూనెం సత్యనారాయణ, జ్ఞాపకార్థం నిర్వహించిన! మినీ టోర్నమెంట్, అత్యంత ఉత్సాహభరితంగా ముగిసింది. ఆదివారం జరిగిన ముల్కనపల్లి, చొక్కనపల్లి, ఇరుజట్లు హెూరాహెూరీ తలపడ్డాయి. ఫైనల్ మ్యాచ్‌లో చొక్కనపల్లి, జట్టు,అద్భుతమైన ప్రదర్శన కనబరిచి ఘనవిజయం సాధించింది. ఫైనల్ మ్యాచ్ టోర్నమెంట్ ఆరంభంనుండి నిలకడగా రాణిస్తూ వచ్చిన చొక్కనపల్లిజట్టు, ఫైనల్ పోరులోనూ అదేజోరును కొనసాగించింది. ప్రత్యర్థి జట్టుపైపైచేయి సాధించి, టైటిల్‌ను కైవసంచేసుకుంది. క్రీడాకారులు చూపిన ప్రతిభనుచూసి ప్రేక్షకులు, క్రీడాఅభిమానులు పెద్దఎత్తున హర్షం వ్యక్తంచేశారు. బహుమతుల ప్రధానం చేశారు. విజయం సాధించిన చొక్కనపల్లి, విన్నర్, జట్టుకు టోర్నమెంట్ నిర్వాహకులు ట్రోఫీతో పాటు10,000/-రూపాయల నగదు అందజేశారు. రెండో బహుమతి రన్నర్, జట్టు ములకలపల్లి,7000/- రూపాయల బహుమతి, ఎం.పీ.పీ, కారం లక్ష్మి, స్థానిక సర్పంచ్ పూనం సరోజిని, ఎస్సై సంతోష్ కుమార్, చేతులమీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ పూనెంసత్యనారాయణ, ప్రజాసేవలో ఎంతో చురుగా ఉండేవారని, గుర్తు చేసుకున్నారు. యువతలో క్రీడా స్ఫూర్తిని నింపేందుకు ఈటోర్నమెంట్ నిర్వహించామని తెలిపారు. ఈకార్యక్రమంలో టోర్నమెంట్ కమిటీ నెంబర్ గౌతమ్, సింటు, త్రిమూర్తులు, గ్రామప్రజలు ఇరుజట్లు టీం నెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడలలో విశేషంగా రాణించాలి

**జనవరి 13 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్**



యువత క్రీడలలో విశేషంగా రాణించాలని నంద్యాల కొండారెడ్డి యువసేన ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాల క్రీడా పోటీల ప్రారంభోత్సవంలో పాల్గొన్న వక్తలు తెలిపారు. మంగళవారం స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ మైదానంలో నంద్యాల కొండారెడ్డి యువసేన ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు యోగివేమన ఇంజనీరింగ్ కళాశాల నాన్ టీచింగ్ యూనియన్ అధ్యక్షులు రసూల్ గౌస్ నిర్వహించిన క్రికెట్, పుట్ బాల్, బ్యాడ్మింటన్, ఖోఖో, కబడ్డీ సంక్రాంతి క్రీడా సంబరాలని ముఖ్య అతిధులుగా పాల్గొన్న ప్రొద్దుటూరు యూత్ క్లబ్ యూనియన్ అధ్యక్షులు మార్తల సుధాకర్ రెడ్డి, ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు బద్వేలు శ్రీనివాసుల రెడ్డి, కడప పార్లమెంట్ టిడిపి ప్రధాన కార్యదర్శి వై.ఎస్ జబీబుల్లా, శ్రీ అగస్తేశ్వర స్వామి ఆలయ చైర్మన్ వంగల నారాయణరెడ్డి, టిడిపి యువనాయకుడు బచ్చుల ప్రతాప్, కౌన్సిలర్ జిలాన్, మాజీ కౌన్సిలర్ తలారి పుల్లయ్య, ప్రొద్దుటూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుధాకర్, పొలిమేర నవీన్ కుమార్ రెడ్డి, చీమల రాజశేఖర్ రెడ్డి, చెన్న కృష్ణా రెడ్డి, నాగేంద్ర,వసిద్దయ్య తదితరులు ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా కోస్తాంధ్ర లో క్రీడలు నిర్వహించడం ఆనవాయితీ అని, ప్రస్తుతం ప్రొద్దుటూరు లో కూడా చాలా వరకు ఈ విధమైన క్రీడలు నిర్వహిస్తున్నారని కొనియాడారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తూ, ఉన్నత స్థాయికి చేరుకుని నవ్యాంధ్ర నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రొద్దుటూరు క్రీడాకారులు దేశానికి ప్రాతినిధ్యం వహించే స్థాయికి ఎదగాలని సూచించారు. పాల్గొన్న క్రీడాకారులందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

# సంక్రాంతి సందర్భంగా కోడి పందాలు, జూదం నిర్వహిస్తే కఠిన చర్యలు: ఎస్సై రాజ కుళ్లాయప్ప హెచ్చరిక

**-పండుగ శాంతిగా జరుపుకోండి -- పోలీసుల విజ్ఞప్తి**

**మడకశిర, (ప్రజా జ్యోతి) జనవరి 13: మడకశిర ఇన్చార్జ్**



సంక్రాంతి పండుగ సందర్భంగా గుడిబండ మండలంలో కోడి పందాలు, జూదం వంటి అక్రమ కార్యకలాపాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని గుడిబండ పోలీస్ స్టేషన్ ఎస్సై రాజ కుళ్లాయప్ప హెచ్చరించారు. ప్రజలు శాంతియుతంగా, సాంప్రదాయబద్ధంగా పండుగను జరుపుకోవాలని ఆయన కోరారు. అక్రమ కార్యకలాపాలు నేరంగా పరిగణించబడతాయని, ఎవరైనా ఇలాంటి చర్యలకు పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. గ్రామ పెద్దలు, యువత, సంఘాలు పోలీసులకు సహకరించాలని, సమాజంలో శాంతి భద్రతలు కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆయన సూచించారు.

# రాయాపురంలో దుర్గాదేవి ఆలయ ప్రతిష్ఠకు ఆహ్వానం

**-ఎన్. రఘువీరా రెడ్డికి ఆలయ ఆహ్వానం**

**మడకశిర, (ప్రజా జ్యోతి) జనవరి 13: మడకశిర ఇంచార్జ్**



గుడిబండ మండలంలోని యస్. రాయాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన దుర్గాదేవి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన మహెూత్సవాన్ని పురస్కరించుకుని ప్రముఖులకు ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మాజీ మంత్రివర్యులు ఎన్. రఘువీరా రెడ్డి, మాజీ శాసనసభ్యులు సుధాకర్, మడకశిర తాలూకా కుంచిటిగా ఒక్కలిగా చైర్మన్ అనంతరాజుకు ప్రత్యేకంగా ఆహ్వానం అందజేసి, కార్యక్రమానికి హాజరయ్యేలా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎస్. రాయాపురం గ్రామపంచాయతీ ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక సర్పంచ్ పులి రాజు, ఎంపీటీసీ సభ్యులు కరియన్న, సీకే పనింద్ర, పులి రాజు, రఘునాథ్, ఈరన్న తదితరులు పాల్గొన్నారు. గ్రామస్థుల సహకారంతో ఆలయ నిర్మాణం పూర్తవడంతో, భక్తుల ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీకగా విగ్రహ ప్రతిష్ఠను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. పూజా కార్యక్రమాలు, హెూమాలు, ప్రత్యేక పూజలతో విగ్రహ ప్రతిష్ఠను వైభవంగా నిర్వహించేందుకు గ్రామస్థులు, ఆలయ కమిటీ సభ్యులు సమిష్టిగా కృషి చేస్తున్నారు. ఈ మహెూత్సవాన్ని విజయవంతం చేయడానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై దైవానుగ్రహాన్ని పొందాలని నిర్వాహకులు కోరుతున్నారు.

# ఈతేరు గ్రామపంచాయతీలో డీడీఓ ఆకస్మిక తనిఖీ

**-ఎస్డబ్ల్యూ పి సి షెడ్ నిర్వహణపై అసంతృప్తి -- 15 రోజుల్లో సరిదిద్దాలని ఆదేశం**

**బాపట్ల జనవరి 13 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**



బాపట్ల మండలం ఈతేరు గ్రామపంచాయతీలో బాపట్ల డివిజనల్ డెవలప్మెంట్ అధికారి సి.హెచ్. విజయలక్ష్మి మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్ డబ్ల్యూ పిసి షెడ్ నిర్వహణను పరిశీలించగా, పూర్తిస్థాయిలో నిర్వహణలో లేకపోవడంపై ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. వెంటనే అవసరమైన చర్యలు చేపట్టి షెడ్‌ను పూర్తి స్థాయిలో నిర్వహణలోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేశారు. అనంతరం గ్రామపంచాయతీ రికార్డులు, ఇంటి పన్ను వసూళ్లకు సంబంధించిన వివరాలను పరిశీలించిన డీడీఓ, పత్రాలు సక్రమంగా నిర్వహించకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇంటి పన్ను వసూళ్లు వేగవంతం చేయడంతో పాటు, అన్ని రికార్డులను 15 రోజుల్లోపు పూర్తిస్థాయిలో సిద్ధం చేసుకుని ఉంచాలని ఆదేశించారు. అనంతరం మరల తనిఖీ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి ఏ. షణ్ముఖరావును వ్యక్తిగతంగా బాధ్యత వహించి రికార్డుల నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని ఆదేశించారు. గ్రామంలో పారిశుధ్య నిర్వహణ, పన్నుల వసూళ్లు, ప్రభుత్వ పథకాల అమలు పట్ల మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఈ తనిఖీలో గ్రామ సర్పంచ్ దమ్ము మార్తమ్మ డీడీఓ వెంట పాల్గొన్నారు.

# కృష్ణపట్నంలో ఆర్ డి ఎస్ ఎస్ పనులు



**ముత్తుకూరు జనవరి 13 (ప్రజా జ్యోతి)**

కృష్ణపట్నం గ్రామంలో మంగళవారం ఆర్ డి ఎస్ ఎస్ పనులు నిర్వహించారు. గ్రామంలో త్రీఫేస్ విద్యుత్ సరఫరా చేసే క్రమంలో ఈ పనులు జరిగినాయి. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కృషి వల్ల ఈ స్కీం ద్వారా గ్రామంలోని ప్రతిచోట నూతన విద్యుత్ స్తంభాలు నిర్మాణం జరిగింది. మరో రెండు రోజుల్లో పనులు పూర్తవుతాయని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. మండల తెలుగు యువత కమిటీ అధ్యక్షుడు రాగాల శివకృష్ణ సమక్షంలో ఈ పనులు కాంట్రాక్టర్లు చేశారు

# నగరం తహసిల్దార్ కార్యాలయంపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**-భూ అర్జీల పెండింగ్‌పై తీవ్ర అసంతృప్తి**
**-- డిజిటల్ కీపై కలెక్టర్ ఆగ్రహం**



**బాపట్ల జనవరి 13 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**

భూ సమస్యలు, రెవెన్యూ అంశాలకు సంబంధించి ప్రజల నుంచి వచ్చిన అర్జీలను నిర్దిష్ట గడువులో పరిష్కరించాల్సిందేనని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ తహసిల్దార్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం నగరం మండల తహసిల్దార్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి, పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.కార్యాలయంలోని ప్రతి విభాగాన్ని పరిశీలించిన కలెక్టర్, దస్త్రాలు, రిజిస్టర్లు, సిబ్బంది హాజరు వివరాలను స్వయంగా తనిఖీ చేశారు. మంజూరైన పోస్టులు, ప్రస్తుతం పనిచేస్తున్న సిబ్బంది, వారి విధులపై తహసిల్దార్‌ను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. భూములకు సంబంధించిన దరఖాస్తులు పెద్ద సంఖ్యలో పెండింగ్‌లో ఉండడంపై తహసిల్దార్‌ను నిలదీశారు.రీ సర్వే పట్టాదారు పాస్‌బుక్స్ అంశంపై కలెక్టర్ ప్రత్యేకంగా ఆరా తీశారు. రీ సర్వే పూర్తయ్యాక 329 పాస్‌బుక్స్ జారీ చేయాల్సి ఉండగా, ఇప్పటివరకు 97 పాస్‌బుక్స్‌కు విచారణ పూర్తయ్యిందని అధికారులు తెలిపారు. మరో 95 విచారణ దశలో ఉండగా, 43 అర్జీలు పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. మొత్తం 175 మంది రైతుల భూములకు సంబంధించిన ఆర్.ఓ.ఆర్. దస్త్రాల స్వచ్ఛీకరణ చేపట్టినట్టు తెలిపారు. దస్త్రాల పరిశీలనలో భాగంగా పెద్దవరం గ్రామానికి చెందిన బెల్లంకొండ వెంకటేశ్వరమ్మ అర్జీని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. వెబ్‌ల్యాండ్ ద్వారా వివరాలు పరిశీలించి, ఆమెకు ఫోన్ చేసి రీ సర్వే జరిగిన తీరుపై ప్రశ్నలు వేశారు. సర్వే సమయంలో హాజరు, భూమి విస్తీర్ణం, సాగు వివరాలు, పాత పాస్‌బుక్, సాగు చేస్తున్న పంటలు తదితర అంశాలపై స్పష్టత తీసుకున్నారు. నూతన రాజముద్రతో ప్రభుత్వం జారీ చేసిన రీ సర్వే పాస్‌బుక్ అందిందా లేదా అని కూడా అడిగి తెలుసుకున్నారు.తహసిల్దార్ వద్ద డిజిటల్ కీ లేకపోవడంపై కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. లాగిన్ కూడా తెరవలేని పరిస్థితిలో విధులు ఎలా నిర్వహిస్తారు? భూ సమస్యలపై ఎన్ని అర్జీలు వచ్చాయి, ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయి అన్న సమాచారం కూడా తెలియకపోతే బాధ్యత ఎవరిది? అంటూ ప్రశ్నించారు. ఆపరేటర్‌ను పిలిపించి లాగిన్ తెరవగా, భూ సమస్యలకు సంబంధించి సుమారు 600 అర్జీలు పెండింగ్‌లో ఉన్నట్టు వెలుగులోకి వచ్చింది. డిజిటల్ కీ మరో వ్యక్తి వద్ద ఉండడాన్ని తప్పుబట్టి, వెంటనే అన్ని దస్త్రాలను పూర్తిగా డిజిటలైజ్ చేయాలని ఆదేశించారు. అనంతరం మీసేవ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, ఆధార్ నవీకరణ ప్రక్రియను పరిశీలించారు. అక్కడ ప్రజలకు అందుతున్న సేవలపై వివరాలు తెలుసుకున్నారు. సమాచారం అందుకున్న రేపల్లె ఆర్డీవో రామలక్ష్మి హుటాహుటిన అక్కడికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.

# గండికోట ఉత్సవాలు .. సినీ పరిశ్రమను ఆకర్షించాయి

**-ఉత్సవాలలో నటుడు కిరణ్ అబ్బవరం**

**చాగలమర్రి జనవరి 13(ప్రజా జ్యోతి)**



రాయలసీమలోని కడప జిల్లా లో జరుగుతున్న గండికోట ఉత్సవాలు సినీ పరిశ్రమను ఆకర్షించాయని సినీ నటుడు కిరణ్ అబ్బవరం అన్నారు. మంగళవారం గండికోట ఉత్సవాలలో పాల్గొన్నారు. అనంతరం ఆయన ప్రొద్దుటూరులోని రాయల్ ఫంక్షన్ హాల్ లో ఫ్యాన్స్ సమక్షంలో మాట్లాడుతూ గండికోట ప్రాంతాన్ని అనేక రాజవంశీయులు అభివృద్ధి చేశారని, పూర్వ వైభవం తెచ్చేందుకు అధికారులు, మంత్రులు విశేష కృషి చేస్తున్నందుకు ప్రభుత్వానికి సినీరంగం అభినందనలు తెలియజేస్తుందన్నారు. షార్ట్ ఫిలిం రైటర్స్ పఠాన్ నాసిర్, కే ఎండి వలి నటుడు కిరణ్ అబ్బవరం తో మాట్లాడారు. నటుడు కిరణ్ అబ్బవరం తో గండికోట ఉత్సవాలు గురించి అడగగా నటుడు కిరణ్ మాట్లాడుతూ గండికోట సాంస్కృతిక చారిత్రక వైభవం ఎంతో ఉన్నతమైందన్నారు. ప్రకృతి రమణీయ దృశ్యమాలిక అయినా గండికోట లోయ అందాలను నన్ను ఆకర్షితుని చేశాయన్నారు. మాధవరాయ స్వామి దేవాలయం, జుమ్మా మసీదు, తదితర ప్రాంతాలను పర్యాటకులను ఆకర్షించడం విశేషం అన్నారు. ఆకాశ విహారయాత్ర చేసేందుకు పర్యాటకులు బారులు తీరిన విధానం ఉత్సవాలలో భాగమన్నారు. దేశవ్యాప్తంగా గండికోట ఉత్సవాలు వ్యాప్తి చెందాయి అన్నారు.

# వృద్ధాశ్రమంలో అన్నదానం..



**చాగలమర్రి, జనవరి 13( ప్రజా జ్యోతి )**

మండల పరిధిలోని నగళ్లపాడు క్రిస్టియన్ ఫెలోషిప్ వృద్ధాశ్రమంలో ఉంటున్న వృద్ధులకు అనాథ రక్షక్ శివ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకులు వల్లంకొండు సాయి సుదర్శన్ రావు మాట్లాడుతూ చింతల చెరువు గ్రామానికి చెందిన బొ రెడ్డి విశ్వనాథరెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఉదయం టిఫిన్, మధ్యాహ్నం అన్నం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వృద్ధులను, అనాథలను, అన్నార్తులను ఆదుకోవడమే ఫౌండేషన్ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో వందవాసి శివ సుబ్బ చక్రధర్, జయసింహారెడ్డి, ఆశ్రమ వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

# మనసు ఫౌండేషన్ సేవలు మరువలేనివి

**-మనసు ఫౌండేషన్ ఫౌండర్ను అభినందించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్..!**

**వరికుంటపాడు జనవరి 13 (ప్రజాజ్యోతి ప్రతినిధి) కె. సంతోష్**

2008 సంవత్సరంలో మొదలైన మనసు ఫౌండేషన్ సేవలు ఇప్పటివరకు ఆగలేదని వారు చేస్తున్న సేవలు ఎన్నటికీ మరువలేనివాని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ కొనియాడారు. వరికుంటపాడు మండల పరిధిలోని కనియంపాడు గ్రామంలో ఉన్నటువంటి మనసు ఫౌండేషన్ లో మంగళవారం మూడు కోట్ల తెలుగు పేజీల డిజిటలైజేషన్ పూర్తి చేసుకున్న సందర్భంగా మనసు ఫౌండేషన్ చైర్మన్ మన్నం వెంకటరాయుడు, మన్నం గోపీచంద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్, అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్, మాజీ శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ విట్టపు బాలసుబ్రమణ్యం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గం లో ఇటువంటి మంచి సేవా కార్యక్రమాలు చేపట్టడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ ఫౌండేషన్ లో 1922 సంవత్సరం కు సంబంధించినటువంటి ఆంధ్ర పత్రిక, వివిధ చారిత్రక పుస్తకాలను డిజిటలైజేషన్ చేయటం వాటిని ప్రజలకు చూపించడం గొప్ప శుభ పరిణామం అన్నారు. మనసు ఫౌండేషన్ చైర్మన్ మన్నం వెంకటరాయుడు, మన్నం గోపీచంద్ చేస్తున్న సేవలు మరువలేనివి అన్నారు. కథనిలయంలో ఉన్న పత్రికలు పుస్తకాల స్కానింగ్ 2008 సంవత్సరంలో మనసు ఫౌండేషన్ సౌజన్యంతో మొదలుపెట్టి అవసరమైన పుస్తకాల స్కానింగ్ సినిమాలకు సంబంధించిన అన్ని రకాల వివరాలను సేకరించి స్కాన్ చేసి ప్రారంభించి, క్రమేపి తెలుగు పుస్తకాలను డిజిటలైజేషన్ చేసి భద్రపరచడం, 2018 సంవత్సరంలో డిజిటలైజేషన్ కోసం శాశ్వత కార్య స్థాపనను ఏర్పాటు చేశారు. అప్పటినుంచి 2022 అక్టోబర్



నాటికి కోటి పుస్తకాలను డిజిటలైజేషన్ చేసి చరిత్ర సృష్టించారు. అప్పటినుంచి 2025 నవంబర్ చివరకు మూడు కోట్ల తెలుగు పేజీలను పూర్తిచేయడం గొప్ప విషయం అన్నారు. అంతేకాకుండా చుట్టుపక్కల గ్రామాలలో ఉన్నటువంటి యువతీ యువకులకు ఉపాధి అవకాశాలను కల్పించడం వారి సేవాస్మృతికి నిదర్శనం అన్నారు

# ఓటీఎం కాంప్లెక్స్ ప్రారంభోత్సవం



**ముత్తుకూరు, జనవరి 13( ప్రజా జ్యోతి)**

ముత్తుకూరు మండలంలో నూతనంగా నిర్మించిన ఇండియన్ కోస్ట్ గార్డ్ స్టేషన్ కృష్ణపట్నం ఓటీఎం కాంప్లెక్స్ను మంగళవారం తూర్పు ప్రాంత కోస్ట్ గార్డ్ కమాండర్ ఇన్స్పెక్టర్ జనరల్ దత్విందర్ సింగ్ సైనీ, టీఎం ప్రారంభించారు. డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ రాజేష్ మిట్టల్, కమాండెంట్ అజిత్‌కుమార్ పరబ్, ఇండియన్ కోస్ట్ గార్డ్ స్టేషన్ కృష్ణపట్నం కమాండింగ్ ఆఫీసర్‌తో పాటు ఇతర సీనియర్ అధికారులు, ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ జనరల్ మాట్లాడారు. ఇండియన్ కోస్ట్ గార్డ్ స్టేషన్ కృష్ణపట్నం ను 2012 సంవత్సరం జూన్ నెల18 తేదీన అప్పటి రక్షణ శాఖ సహాయ మంత్రి డా. ఎం.ఎం. పల్లంరాజు ప్రారంభించారన్నారు. అప్పటి డైరెక్టర్ జనరల్ ఇండియన్ కోస్ట్ గార్డ్ అయిన వైస్ అడ్మిరల్ ఎం.పీ. మురళీధరన్, ఇన్స్పెక్టర్ జనరల్ సత్యప్రకాశ్ శర్మ తదితర సీనియర్ అధికారులు పాల్గొన్నట్లు గుర్తు చేశారు ప్రస్తుతం నూతనంగా ప్రారంభమైన ఓటీఎం కాంప్లెక్స్ తోఐసీజీఎస్ కృష్ణపట్నం పూర్తిగా స్వయం సమృద్ధిగా మారి, తనకు అప్పగించిన బాధ్యతలను మరింత వ్యవస్థబద్ధంగా మరియు సమర్థవంతంగా నిర్వహించ గలదు అన్నారు. మౌలిక సదుపాయాల రూపకల్పనను సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ నిర్వహించగా, నిర్మాణాన్ని ఎం/ఎస్ ఎస్‌సీఎస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, హైదరాబాద్ చేపట్టిందన్నారు. ఇండియన్ కోస్ట్ గార్డ్ స్టేషన్ కృష్ణపట్నం లో మౌలిక సదుపాయాల అభివృద్ధిదేశ సముద్ర ప్రయోజనాలను కాపాడేందుకు ఇండియన్ కోస్ట్ గార్డ్ యొక్క 'సేవ చేయడం మరియు రక్షించడం అనే సంకల్పానికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సేవకు అంకితమైన నాయకుడు గుండ అప్పల సూర్యనారాయణ

**- జిల్లా రాజకీయ చరిత్రలో ఆయన సేవలు చిరస్మరణీయం**

**- అప్పల సూర్య నారాయణకు ఘన నివాళి అర్పించిన ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్**

**శ్రీకాకుళం ,ప్రజాజ్యోతి న్యూస్ :**



ప్రజా సేవకు అంకితమైన నాయకుడు గుండ అప్పల సూర్యనారాయణ అని ఆమదాలవలస ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ పేర్కొన్నారు. మాజీ మంత్రి అప్పల సూర్యనారాయణ ఆకస్మిక మరణం చెందడంతో శ్రీకాకుళం పట్టణం లో వారు స్వగృహం వద్ద గుండ అప్పల సూర్యనారాయణ పార్థిక దేహానికి కూన రవికుమార్ పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. శోక సంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి ,తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గుండ అప్పల సూర్యనారాయణ మంత్రిగా విధులు నిర్వహించే సమయంలో ప్రజలకు ఎనలేని సేవలను అందించి జిల్లా రాజకీయ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచారన్నారు. వారి మరణం రాజకీయ రంగానికి , ముఖ్యంగా శ్రీకాకుళం జిల్లాకు తీరని లోటని తెలిపారు.

# 15 న సంక్రాంతి నేపద్యంలో పురవీధుల్లో ముగ్గుల పోటీలు

**- విజేతలకు బహుమతులు అందించనున్న యంగ్ స్టార్ యూత్ క్లబ్**

**పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్:**



ఈ నెల 15 న మకర సంక్రాంతి పండుగ నేపధ్యంలో యంగ్ స్టార్ క్లబ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించనున్నారు. ఈ మేరకు సంక్రాంతి పండుగ నాడు ఎవరి ఇంటి ముందు వారు చుక్కల రంగవల్లులు ( ముగ్గుల ) వేసి పోటీలలో పాల్గొనాలని యంగ్ స్టార్ యూత్ క్లబ్ అధ్యక్షులు గుడ్ల చంద్ర,క్లబ్ సభ్యులు పిలుపునిచ్చారు. ఈ పోటీలో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా రూ. 2000 , ద్వితీయ బహుమతిగా రూ. 1500 , తృతీయ బహుమతిగా రూ.1000 వీటితోపాటు 10 మందికి ప్రోత్సాహక బహుమతులు అందజేయనున్నామని తెలిపారు. సంక్రాంతి నాడు రాత్రి 9 గంటల నుండి మా కమిటీ ఆధ్వర్యంలో పరిశీలించడం జరుగుతుందని ,కావునా ప్రతీ ఒక్క మహిళా ఈ పోటీలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# సంక్రాంతి శుభాకాంక్షలు తో పూజిత రెడ్డికి సన్మానం

**ముత్తుకూరు, జనవరి 13 (ప్రజా జ్యోతి) ం**



రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ పూజిత రెడ్డికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ మండల మహిళా నాయకురాలు లతారెడ్డి మంగళవారం ఆమెకు సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా చేశారు. శాలువా కప్పి సన్మానించారు. మహిళా సమస్యలపై పోరాటం చేస్తున్న పూజిత రెడ్డికి రుణపడి ఉన్నామని మహిళా నాయకురాలు పేర్కొన్నారు. కార్యక్రమంలో మహిళలు తదితరులు పాల్గొన్నారు

# కమతం శ్రీనాథ్ యాదవ్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ

**విడవలూరు జనవరి 13 ప్రజాజ్యోతి**

మండలంలోని వావిళ్ళ గ్రామంలోని గిరిజన కాలనీ నందు జనసేన మండల పార్టీ అధ్యక్షులు కమతం శ్రీనాథ్ యాదవ్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనాథ్ మాట్లాడుతూ వేసవికాలంలో గిరిజన ప్రజలకు చలికి ఇబ్బందులు పడుతుంటారు అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మరియు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి చేస్తున్న సేవలను చూసి వారిని స్ఫూర్తితో నేడు వావిళ్ళ గ్రామంలో గిరిజన ప్రజలకు దుప్పట్లు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా విద్యార్థులకు వాలీబాల్ కిట్టును కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ సంక్రాంతి సందర్భంగా ప్రజలు కుటుంబంతో ఆనందంగా




గడపాలని మండల ప్రజలకు ఆయన సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో



మల్లికార్జున,రవీంద్ర బాబు,తొక్కులూరు ముత్తు, పోనా సుధాకర్,రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# సేవలో దైవత్వం చాటిన మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులు

**జనవరి 13 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్**



స్థానిక ప్రొద్దుటూరు అన్నవరం నందు టీ.వెంకట సుబ్బమ్మ అనే మహిళ అనారోగ్యం చేత మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి బందువులు ఎవరు ముందుకు రాకపోవడంతో స్థానికులు ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబాహన్ ను సంప్రదించగా వారు వెంటనే స్పందించి ఈరోజు హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు, టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్,అహమ్మద్ హుస్సేన్,అశోక్ కుమార్,కృప ఆగ్ని షారోన్ ట్రస్ట్ సభ్యులు ప్రసన్న కుమార్,కిరణ్ కుమార్ మరియు తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు... మా శ్రీ అమ్మ శరణాలయం లోని వృద్దులకు సహాయం చేయదలచిన ఎవరైనా దాతలు ఉంటే ఈ నెంబర్లను సంప్రదించ వలసిందిగా కోరుచున్నాము.82972 53484, 9182244150.

# సంక్రాంతి సెలవులకు ఊరికి వెళ్లే వారికి సూచనలు ఇచ్చిన డీఎస్పీ కే ప్రమోద్

**ఆళ్లగడ్డ జనవరి 13 ప్రజా జ్యోతి న్యూస్**

1.) ఇటీవల కాలంలో ఆళ్లగడ్డ సబ్ డివిజన్ పరిధి లోని భాగ్య నగరం, కోయలకుంట్ల మరియు ఆళ్లగడ్డ టౌన్ నందు ముగ్గురు గుర్తు తెలియని దొంగలు రాత్రి పూట ఇంటి తాళాలు పగలగొట్టి లోపలికి వెళ్ళి బీరువాలోని బంగారు మరియు డబ్బులు దొంగిలించుకొని పోతున్నారు.

2).ముఖ్యంగా జనావాసాలకు దూరంగా ఉన్న ఇళ్లను సదరు దొంగలు టార్గెట్ చేసి దొంగతనం చేస్తున్నారు. కావున ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

3.) ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం.

4.) సంక్రాంతి కి ఇల్లు వదిలి బంధువుల ఇళ్లకు వెళ్ళే వారు ఇంటిలో ఎలాంటి విలువైన వస్తువులు పెట్టకుండా మీతో పాటే తీసుకుని వెళ్ళడం మంచిది

5).ఊర్లకు వెళ్తున్నప్పుడు పక్కింటి వారిని ఇంటి పరిసరాలను గమనించమని చెప్పాలి.

6).తాళాలు ఇంటి పరిసరాల్లో పెట్టకూడదు .

7.)ఇంట్లో ఉన్న లైట్లు అన్నీ ఆర్పివేయకుండా లైట్లు వేసి ఉంచాలి .

8)ఇంటికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం మంచిది. మన వ్యక్తిగత భద్రత మరియు ఆస్తుల భద్రతకు సీసీ కెమరాలు ఒక్కటే ముఖ్య ఆధారం.

9).అదే విధంగా గ్రామాలలో ఊరిలోకి వచ్చే దారి మరియు ఊరి బయటకు వెళ్లే దారి మరియు ప్రధాన జంక్షన్ ల నందు జజ కెమెరాలు పెట్టుకోవాలి.దీని వల్ల ఎవరెవరు ఊరిలోకి వచ్చేది, పోయేది తెలుస్తుంది.

10.)అనుమానాస్పదంగా తమ వీధుల్లో గాని గ్రామాలలోగానీ తిరిగే కొత్త వ్యక్తుల కదలికలపై 100/112 డయల్ కు ఫోన్ చేసి పోలీస్ అధికారులకు గాని సమాచారం ఇవ్వాలి.

11).సుదూర ప్రాంతాలకు వెళుతున్నట్లైతే, సమీప పోలీసు స్టేషన్లకు మరియు సమీప బంధువులకు సమాచారం ఇవ్వాలని ఆళ్లగడ్డ డిఎస్పీ కే ప్రమోద్ సూచించారు.



# వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలి.

**-రుద్రూర్ సిఐ కృష్ణ**

**ప్రజా జ్యోతి జనవరి 13.**

కోటగిరి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సిపి సాయి చైతన్య ఆదేశాల మేరకు కోటగిరి ఎస్సై సునీల్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత మహోత్సవ రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా యువకులకు గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం సందర్భంగా రుద్రూర్ సీఐ కృష్ణ మాట్లాడుతూ ..... వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని యువకులకు గ్రామస్తులకు తెలిపారు. మద్యం తాగి వాహనం నడపరాదని సూచించారు. వాహనదారులు వాహనం నడిపేటప్పుడు అన్ని జాగ్రత్తలు పాటించాలన్నారు. వాహనం నడిపే యువకులు డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు వాహన పత్రాలను దగ్గర ఉంచుకోవాలని సూచించారు. అనంతరం రోడ్డు భద్రతపై నియమ నిబంధనలను చదివి వినిపిస్తూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కోటగిరి సర్పంచ్ బర్ల మధుకర్ ఎస్ఐ సునీల్ పోలీస్ సిబ్బంది గ్రామపంచాయతీ ఈవో ముజాఫర్ బేగ్ గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కోగటం గ్రామంలో మన ఊరు మన పండగ

**జనవరి 13 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్**



కమలాపురం మండలం కొగటం గ్రామంలో మన ఊరు మన పండగ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి. తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి అధికారులతో కలిసి గ్రామంలోని 125 మంది పేదలకు ఇల్లపట్టాలను పంపిణీ చేశారు. అత్యంత తక్కువ సమయంలోనే దాదాపు నాలుగు కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేశామని ఇంకా రెండు కోట్ల పనులు త్వరలో పూర్తి అవుతాయని తెలిపారు గతంలో ఇదే గ్రామానికి చెందిన ఓ మాజీ ఎమ్మెల్యే మూడుసార్లు ఎమ్మెల్యేగా ఉన్న గ్రామాన్ని అభివృద్ధి చేయలేదన్నారు. మరో నాయకుడు వీఆర్వో గా ఉండి అడిగిన రేటుకు భూమి ఇవ్వకపోవడంతో పేదవాడి భూమి తాను వేరే వారికి ఎక్కించి వారి వద్ద నుండి రిజిస్టర్ చేయించుకున్న ఘనత వారిది అన్నారు. ఈ ఎలక్షన్లో మమ్మల్ని నమ్మి మమ్మల్ని ఆదరించినందుకు గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని ఇంకా ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వాటిని కూడా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం గ్రామంలోని ఇంటింటికి తిరిగి ఎవరికి ఏ అవసరం సమస్య ఉందో కొత్త నరసింహారెడ్డి తెలుసుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామన్నారు.

# ఘోర అగ్ని ప్రమాదం 70 గడ్డివాము కట్టలు దగ్ధం

**రుద్రవరం ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 13**



రుద్రవరం మండలంలోని చిత్రేనిపల్లె గ్రామంలో మంగళవారం ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. గ్రామంలోని కొందరు ఆకతాయిలు సరదాగా గడ్డివాము కట్ట లకు నిప్పు అంటించడంతో మంటలు ఒక్కసారిగా చెలరేగి భారీ ప్రమాదానికి దారితీశాయి. ఎండ తీవ్రతకు మంటలు వేగంగా వ్యాపించి, సుమారు 70 గడ్డివాము కట్ట లు అగ్నికి ఆహుతయ్యాయి. విషయాన్ని గమనించిన గ్రామస్తులు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించి, వారితో కలిసి మంటలను అదుపు చేసేందుకు తీవ్రంగా ప్రయత్నించారు. పశువుల మేత కోసం నిల్వ చేసుకున్న గడ్డి అంతా కళ్లముందే బూడిద కావడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# సంక్రాంతి సంబరాల కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ

**ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 13**

ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆధ్వర్యంలో 2026 సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఎద్దుల పాపమ్మ కాలేజ్ గ్రౌండ్ లో ముగ్గుల పోటీలు, మరియు సాంస్కృతిక కార్యక్రమాలు భరతనాట్యం మరియు కోలాటం ప్రోగ్రామ్స్ నిర్వహించడం జరిగింది. ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ప్రజలందరితో కలిసి భోగిమంటలు వేసి అందులో పాల్గొనడం జరిగింది, అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలతోపాటు కూర్చొని వీక్షించడం జరిగింది. ఎమ్మెల్యే అఖిలప్రియ మాట్లాడుతూ సంక్రాంతి పండగ మీ అందరితో చేసుకోవడం నాకు చాలా సంతోషంగా ఉందని ఈ సంబరాలు చేసుకుంటుంటే సొంత నా ఫ్యామిలీతో ఉన్నట్లు ఉందని ఇప్పుడే కాకుండా రాబోయే రోజుల్లో ఇంకా పెద్ద ఎత్తున కార్యక్రమాలు ఏర్పాటు చేసి ఇంకా ఘనంగా సంక్రాంతి పండుగను నిర్వహించుకుందామని ఎమ్మెల్యే భూమా



అఖిలప్రియ తెలిపారు. అనంతరం ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతి తిరుమల తిరుపతి విఐపి దర్శనం రెండవ బహుమతి ఫ్రిడ్జ్ మూడవ బహుమతి వాషింగ్ మిషన్ నాలుగో బహుమతి కూలర్ ఐదవ బహుమతి



గ్రైండర్ ఇవ్వడం జరిగింది. ముగ్గుల పోటీల్లో మరియు సాంస్కృతిక పోటిల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతి ఇవ్వడం జరిగింది.

# వై ఎస్ ఆర్ కడప జిల్లా లో ప్రణాళిక బద్ధంగా జనగణన - 2027 నిర్వహణ కు చర్యలు

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి**

**జనవరి 13 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్**

జనగణన--2027కు సంబంధించిన ఏర్పాట్లు మరింత సమర్థవంతంగా చేపట్టాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించు కున్నదని సాధారణ పరిపాలన శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఎస్. ఎస్.రావత్ తెలిపారు. మంగళవారం రాష్ట్ర రాజధాని నుండి భారత జనగణన-- 2027 నిర్వహణకు ముందుగా సరిహద్దుల ధృవీకరణ కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలపై సాధారణ పరిపాలన శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి,డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ ఆపరేషన్స్ మరియు సిటిజన్ రిజిస్ట్రేషన్ నివాస్ తో కలసిఅన్నిజిల్లాల కలెక్టర్లతో,జిల్లా రెవెన్యూ అధికారులు మరియు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ నకు వై ఎస్ ఆర్ కడప జిల్లా... కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి వర్చువల్ విధానం లో జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి,డి ఆర్ ఓ విశ్వేశ్వర నాయుడు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాధారణ పరిపాలన శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ....జనగణన--2027కు సంబంధించిన ఏర్పాట్లు మరింత సమర్థవంతంగా చేపట్టాలని ప్రభుత్వంలక్ష్యంగానిర్ణయించుకున్నదనన్నారు.జిల్లాలు,మండల ాలు, రెవెన్యూ గ్రామాలు మరియు చట్టబద్ధ పట్టణాల సరిహద్దుల ధృవీకరణ ప్రక్రియ సంబంధిత అంశాలపై దిశా నిర్దేశం చేశారు..జనగణన- 2027 కు అవసరమైన ప్రభుత్వ ఉత్తర్వులు, నోటిఫికేషన్లు, రికార్డులు మరియు మ్యాపులు సిద్ధంగా ఉంచాలని సూచించారు. వై ఎస్ ఆర్ కడప జిల్లా లో ప్రణాళిక బద్ధంగా జనగణన - 2027 నిర్వహణ కు అన్ని చర్యలు చేపడతామని,సమర్థ వంతంగా పారదర్శక సర్వే



నిర్వహణకు ప్రణాళికతో ముందుకు వెళ్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా నుండి జిల్లా కలెక్టర్ తో పాటు కడప కమిషనర్ మనోజ్ రెడ్డి, సి పి ఓ హిదయతుల్లా,డి ఈ ఓ శంషుద్దీన్,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్ తో బంకు దగ్ధం 1.50 లక్షల నష్టం

**బద్వేల్ జనవరి 13 (ప్రజా జ్యోతి న్యూస్)**

బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని సిద్ధవటం రోడ్ గాంధీనగర్ లో మంగళవారం తెల్లవారుజామున బైసాని సుభద్రమ్మ అనే మహిళ బంకులో మంటలు చెలరేగాయి, అర్ధరాత్రి సమయంలో బంకులో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో గమనించిన స్థానికులు వెంటనే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇవ్వడంతో విషయం తెలుసుకున్న ఫైర్ ఆఫీసర్ చంద్రుడు, సీనియర్ ఎల్ ఎఫ్ బి సుధాకర్, డ్రైవర్ మాబురెడ్డి, ఫైర్ మెన్స్ శ్రీనివాసులు రెడ్డి, నాయక్, హెూంగార్డు రాజశేఖర్ పలువురు సిబ్బంది చెలరేగుతున్న మంటలను దాదాపు 30 నిమిషాల పాటు శ్రమించి మంటలను అదుపు చేశారు, ఈ ఘటనలో బంకులో ఉన్నటువంటి నిత్యవసర సరుకులు అందులో ఉన్న నగదు సుమారు 1,50,000 నష్టం వాటిల్లినట్లు షాపు నిర్వాహకురాలు బైసాని సుభద్ర తెలియజేశారు, ఈ ఘటన విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన జరిగినట్లు ఫైర్ ఆఫీసర్ చంద్రుడు నిర్ధారించారు. సకాలంలో వచ్చి అక్కడ మంటలను అదుపు చేయడంతో బంకు పక్కనే ఉన్నటువంటి ద్విచక్ర వాహనాలకు ఎటువంటి ప్రమాదం జరగకుండా ఉండడంతో స్థానిక ప్రజలు అగ్నిమాపక ఆఫీసర్, సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. విషయం తెలుసుకున్న అర్బన్ సీఐ లింగప్ప గాంధీ నగర్ లోని అర్ధరాత్రి సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో అగ్నికి అహుతి అయిన బంకును అందులో ధ్వంసమైన నిత్యవసర సరుకులను వారు పరిశీలించారు. బంకు పెట్టుకుని కొన్ని ఏళ్లుగా జీవనం సాగిస్తున్న బైసాని సుభద్ర అనే వంటరి మహిళ ఒక్కసారిగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో బంకులో మంటలు చెలరేగి బంకులో ఉన్నటువంటి నిత్యవసర సరుకులు అందులో ఉన్నటువంటి నగదు పూర్తిస్థాయిలో కాలిపోవడంతో దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నామన్నారు నిత్యం వ్యాపారం చేసుకుని జీవనం సాగిస్తుంటున్న మాకు ప్రభుత్వం కానీ అధికారులు కానీ చొరవ తీసుకొని తమకు న్యాయం జరిగేలా చూడాలన్నారు.



# టూ వీలర్ డ్రైవర్స్ హెల్మెట్ తప్పనిసరిగా ధరించవలెను

**జనవరి 13 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్**

వై.ఎస్.ఆర్ కడప జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు ప్రొద్దుటూరు డిఎస్పి భావన సూచన మేరకు ప్రొద్దుటూరు టౌన్ నందు ఆర్టీవో మేడం మరియు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ లు ప్రొద్దుటూరు ట్రాఫిక్ సి.ఐ రాజగోపాల్ మరియు టూ టౌన్ సిఐ సారు వంశీధర్ వన్టౌన్ సిఐ శ్రీరాములు సారు ఎస్సైలు మరియు సిబ్బంది హెల్మెట్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. మంగళవారం 37 వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా టూవీలర్ డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా ఈ దినము ప్రొద్దుటూరు టౌన్ నందు ట్రాఫిక్ నిబ్బందులకు సంబంధించి హెల్మెట్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఇందులో ప్రతి ఒక్కరు కూడా హెల్మెట్ ధరించవలెను. అలాగే డ్రైవ్ చేసేటప్పుడు సెల్ఫోన్ మాట్లాడరాదు అలాగే డ్రింక్ చేసి డ్రైవ్ చేయకూడదు. సీట్



బెల్ట్ కూడా తప్పనిసరిగా వాడవలెను. వంటి తగు ట్రాఫిక్ నిబంధనల గురించి, రూల్స్ గురించి అవగాహన కల్పించడమైనది. రోడ్డు ప్రమాదాలు ముఖ్యంగా మద్యం సేవించి వాహనం నడపడం వల్ల, సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం వల్ల మరియు నిర్లక్ష్యంగా వాహనం



నడపడం వల్ల జరుగుతున్నాయని వీటిని నివారించడానికి పోలీసులు ఇక నుండి కఠినంగా వ్యవహరిస్తారని ప్రొద్దుటూరు ట్రాఫిక్ సి.ఐ రాజగోపాల్ తెలిపారు. టూవీలర్ నడిపేటప్పుడు హెల్మెట్ ధరించడం వల్ల ప్రణాపాయం నుండి బయటపడవచ్చు అని తెలియజేయడమైనది.

# ఆప్తమిత్రుడిని కోల్పోయా

**-నిజాయితీగల ప్రజాప్రతినిధిని రాష్ట్రం కోల్పోయింది**
**-మాజీ మంత్రి గుండ అప్పల సూర్యనారాయణ మృతితో భావోద్వేగానికి గురైన మాజీ మంత్రి తమ్మినేని**
**-పూలమాలలు వేసి నివాళులు అర్పించిన తమ్మినేని**

**శ్రీకాకుళం , ప్రజాజ్యోతి న్యూస్ :**

అటు రాజకీయంగా ,ఇటు కుటుంబ పరంగా ఎంతో ఆత్మీయ బంధం కలిగిన,ఉన్నత వ్యక్తిత్వం ఉన్న తన ఆప్త మిత్రుడిని కోల్పోయా అని మాజీ స్పీకర్ , వైసిపి రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం తీవ్ర ద్రిగ్భాంతి వ్యక్తం చేశారు. శ్రీకాకుళం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే,మాజీ మంత్రి గుండ అప్పల సూర్య నారాయణ సోమవారం ప్రమాదవశాత్తు మృతి చెందడం తో ఈ విషయం వెలసిన తమ్మినేని ఆయన స్వగృహానికి చేరుకుని ,పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుండ అప్పల సూర్యనారాయణ తో తనకు ఉన్న సుదీర్ఘ రాజకీయ, వ్యక్తిగత అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు.ఆయనతో గడిపిన



అనుభవాలు, సాన్నిహిత్యం ఎప్పటికీ మరువలేనివన్నారు. ఒక నిజాయితీగల ప్రజాప్రతినిధిని రాష్ట్రం కోల్పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీకాకుళం నుంచి గుండ అప్పల సూర్యనారాయణ ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించగా ఆముదాలవలస నుంచి తాను ఎమ్మెల్యేగా కొనసాగామన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మంత్రులుగా పనిచేసి, జిల్లా అభివృద్ధికి కృషి చేశామని గుర్తుకు తెచ్చుకున్నారు.ముఖ్యంగా జిల్లా కేంద్రం శ్రీకాకుళం అభివృద్ధిలో ఎమ్మెల్యేగా గుండ అప్పల సూర్యనారాయణ పాత్ర మరువలేనిదన్నారు..తమ



కుటుంబాల మధ్య నాలుగు దశాబ్దాలకు పైగా సన్నిహిత అనుబంధం ఉండేదన్నారు.తన చిరకాల స్నేహితుడి వియోగం తనను తీవ్రంగా కలచివేసిందని భావోద్వేగంతో చెప్పారు. ఈ సందర్భంగా గుండ అప్పల సూర్యనారాయణ సతీమణి గుండ లక్ష్మీదేవిని తమ్మినేని సీతారాం ఓదార్చి, కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.తమ్మినేని తో పాటు ఆయన తనయుడు వైసిపి యువ నాయకులు తమ్మినేని చిరంజీవి నాగ్ అప్పల సూర్యనారాయణ పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# పెద్ద బండిరేవులో ఉత్సాహంగా సంక్రాంతి క్రికెట్ సంబరాలు

**-విజేతలకు బహుమతులు అందజేసిన కొప్పుల రామచందర్‌రావు**



**ఎటపాక,జనవరి 13,ప్రజాజ్యోతి:**

పోలవరం జిల్లా ఎటపాక మండలం విస్సాపురం పంచాయతీ పరిధిలోని పెద్ద బండిరేవు గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఉత్సాహభరితంగా ముగిసింది. గ్రామ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించాలనే లక్ష్యంతో ప్రత్యేకంగా నిర్వహించిన ఈ పోటీల్లో పలు జట్లు హెూరాహెూరీగా తలపడ్డాయి.ఈ టోర్నమెంట్‌లో అద్భుత ప్రతిభ కనబరిచిన జలకం వారి గుంపు జట్టు ప్రథమ స్థానంలో నిలిచి విన్నర్ కప్‌తో పాటు రూ.10 వేల నగదు బహుమతిని సొంతం చేసుకుంది.అలాగే, ఫైనల్‌లో ప్రతిభ చూపిన ఉయిక వారి గుంపు జట్టు రన్నరప్‌గా నిలిచి రూ.5 వేల నగదు బహుమతిని అందుకుంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కొప్పుల రామచందర్‌రావు విజేతలకు తన చేతుల మీదుగా బహుమతులు అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో యువత క్రీడలపై ఆసక్తి చూపడం శుభపరిణామమని,పండుగ సందర్భంలో ఇలాంటి క్రీడా పోటీలు సామాజిక ఐక్యతను మరింత బలపరుస్తాయని అన్నారు.సంక్రాంతి సంబరాలు విజయవంతంగా నిర్వహించేందుకు పూర్తి సహకారం అందించిన కొప్పుల రామచందర్‌రావుకు గ్రామస్తులు,యువత ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తూ ఆయనకు సంక్రాంతి పండుగ శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పేసా చైర్మన్ జలకం ముద్దరాజు,వైస్ చైర్మన్ నూపా జోగారావు,గ్రామ పెద్దలు నూప ఉంగరాజు,సత్యనారాయణ, రవి,జయరాజుతో పాటు క్రీడాకారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
గండికోట ఉత్సవాలు - 2026

# అంబరాన్ని అంటుతున్న సాంస్కృతిక కార్యక్రమాలు!

**-సంస్కృతి,సాంప్రదాయాలను ప్రతిబింబిస్తూ....జానపద కార్యక్రమాలు.**



**జనవరి 13 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్**

గండికోట ఉత్సవాలు - 2026 లో భాగంగా మూడో రోజు మంగళ వారం ప్రారంభం అయిన కార్యక్రమాల కోలాహలం. రఘుకుల తిలకా.... రామ...అంటూ...సాగిన జానపద గానం.. సంక్రాంతివచ్చిందే... తుమ్మెద అంటూ..మహిళలు కోలాటం తో సంక్రాంతి పండుగ ను ముందుగానే గుర్తు చేశారు. జమ్మల మడుగు అమ్మాయిలు చేసిన డాన్స్...ఆకట్టుకున్నది. గండి కోట ఉత్సవాలనుతిలకించేందుకు విచ్చేసిన సందర్శకులు, పర్యాటకులు. ఉత్సవాలను తిలకిస్తున్న ప్రభుత్వ విప్ మరియు జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి తదితరులు...పెద్ద ఎత్తున పర్యాటకులు.

# చింతూరు సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో చింతూరు లో రంగోలి పోటీలు

**చింతూరు జనవరి 13. ప్రజాజ్యోతి**



పోలవరం జిల్లా చింతూరు డివిజన్ కేంద్రంలో చింతూరు సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మంగళ వారం నాడు శ్రీ భాస్కర విద్యా నీకేతన్ హై స్కూల్ ప్రాంగణంలో రంగోలి ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా చింతూరు ఎ ఎస్పీ బొడ్డు హేమంత్ దంపతులు పాల్గొన్నారు. న్యాయ నిర్ణేతలుగా ఎ ఎస్పీ సతీమణి, వ్యవహరించి ముగ్గులను పరిశీలించి విజేతలను ఎంపిక చేశారు. ఇందులో మొదటి బహుమతి , ద్వితీయ బహుమతి , తృతీయ బహుమతి లను పోటీలలో పాల్గొన ప్రతి ఒక్కరికి ప్రత్యేక బహుమతులు అందజేశారు. అనంతరం బోగీ మంటలను ఏర్పాటుచేసి కోలాటలతో సంబరంగా జరుపుకున్నారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎ ఎస్పీ మాట్లాడుతూ ఈ సంక్రాంతి చింతూరు డివిజన్ ప్రజలకు సుఖసంతోషాలను అందించాలని, ప్రజలందరూ పండుగను ఆనందంగా కుటుంబాలతో గడపాలని అసాంఘిక కార్యక్రమాలు దూరంగా ప్రజలు ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో చింతూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ గోపాల్ కృష్ణ,చింతూరు సబ్ ఇన్స్పెక్టర్ రమేష్, భాస్కర స్కూల్ కరస్పాండెంట్ వేణుగోపాల్

## మైదుకూరులో ప్రశాంతంగా సంక్రాంతి వేడుకలు జరుపుకోవాలి - అర్బన్ సి.ఐ. కె. రమణారెడ్డి



**జనవరి 13 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్**

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మైదుకూరు పట్టణంలో వెలిసిన శ్రీ మాధవరాయ స్వామి ఊరేగింపు అత్యంత భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని మైదుకూరు అర్బన్ ఇన్ స్పెక్టర్ పిలుపునిచ్చారు. మంగళవారం మైదుకూరు పోలీస్ స్టేషన్ ఆవరణలో పండుగ ఏర్పాట్లు మరియు భద్రతపై పీస్ కమిటీ (శాంతి సంఘం) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సి.ఐ. మాట్లాడుతూ.. పట్టణంలోని ప్రజలందరూ సోదరభావంతో పండుగను జరుపుకోవాలని, స్వామివారి ఊరేగింపు సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో సుమారు 50 మంది పీస్ కమిటీ సభ్యులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు. పోలీస్ యంత్రాంగం: ఈ కార్యక్రమంలో మైదుకూరు అర్బన్ ఎస్.ఐ కె. చిరంజీవి కూడా పాల్గొని భద్రతా చర్యలపై సూచనలు చేశారు. నియమ నిబంధనలు: ఊరేగింపు మార్గాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా, క్రమశిక్షణతో వ్యవహరించాలని సభ్యులకు సూచించారు. పండుగ వేళ ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో ముందుకు సాగాలని పోలీస్ అధికారులు ఈ సందర్భంగా తెలియజేశారు.

## మండల ప్రజలు సంక్రాంతి పండుగను ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడకుండా పండగ వాతావరణం లో జరుపుకోవాలి!

-జి.కొండూరు ఎస్సై సతీష్ కుమార్..!!

**జి.కొండూరు:(జనవరి 13,ప్రజా జ్యోతి బ్యూరో బి.నాగేశ్వరరావు జి.కొండూరు):**



జి.కొండూరు మండల ఎస్సై. కే.సతీష్ కుమార్ మంగళవారం పత్రికా ముఖంగా మాట్లాడుతూ మండల ప్రజలు సంక్రాంతి పండుగను ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడకుండా,పండగ వాతావరణం లో ఉత్సాహభరితంగా జరుపుకోవాలని తెలిపారు.రాష్ట్రంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని అన్ని వర్గాల ప్రజలు సంక్రాంతి పండుగను జరుపుకుంటున్నారని అలాగే జి.కొండూరు మండలంలో కూడా మండల ప్రజలు ఆహ్లాదకరమైన వాతావరణంలో పండగను జరుపుకోవాలని ఆయన కోరారు. ముఖ్యంగా కోడిపందెం రాయుళ్లు ఎలాంటి వివాదాలకు తావు లేకుండా పండుగ వాతావరణంలో జరుపుకోవాలన్నారు. అలాగే పేకాట రాయుళ్లు ఏ పందాల్లో కూడా జూదం నిర్వహించరాదని ఒకవేళ జూదం నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.అలాగే యువత సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మద్యం సేవించి వేగంగా బైక్లను నడప రాదని పండగ రోజుల్లో ఏదైనా ప్రమాదం జరిగితే వారి కుటుంబాలకు అపారనాష్టం జరుగుతుందని కావున యువత క్రమశిక్షణతో మెలగాలని కే.సతీష్ కుమార్ తెలిపారు. పండగ మూడు రోజుల్లో కూడా ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా రాత్రి బవళ్లు గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్ఐ.సతీష్ కుమార్ తెలిపారు.

## సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ

-అందరినీ ఏకం చేస్తూ, ప్రకృతిని ఆరాధించే మహా పర్వదినం సంక్రాంతి
-తెలుగు ప్రజలందరికీ సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి.

**రాయచోటి జనవరి 13 ప్రజా జ్యోతి**



భారత దేశం సంస్కృతి, సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనమని మంత్రి పేర్కొన్నారు. వివిధ సంస్కృతులు, భాషలు, మతాలు, ఆచారాల సమ్మేళనంగా మన దేశం విరాజిల్లుతోందని అన్నారు. అలాంటి గొప్ప సంస్కృతికి ప్రతీకగా ప్రకృతిని ఆరాధిస్తూ, రైతు జీవితాన్ని ప్రతిబింబించే పండుగే సంక్రాంతి అని వివరించారు. సంక్రాంతి పర్వదినం కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ఆనందంగా జరుపుకునే పండుగగా, సమాజాన్ని ఐక్యపరిచే శక్తి దీనికుందని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి సారథ్యంలో రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధితో ముందుకు సాగుతుందని, మంచి ప్రభుత్వం ప్రజలకు మంచి చేస్తుందని, అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉన్నారని, సీఎం చంద్రబాబు నాయుడు గారు ఈ పండుగ వైశిష్ట్యాన్ని భావితరాలకు తెలియజేస్తున్న స్ఫూర్తి ప్రదాతగా నిలుస్తున్నారని మంత్రి కొనియాడారు.ఈ సంక్రాంతి పర్వదినం సందర్భంగా తెలుగు ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా, అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ మరోసారి హృదయపూర్వక సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## రాయచోటికి జరిగిన అన్యాయాన్ని పునర్విభజనలో సరిదిద్దుకుందాం!!

-రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ని కలిసిన రాయచోటి జిల్లా సాధన జేఏసీ
-జేఏసీ డిమాండ్ ను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తా
-జేఏసీ కి హామీ ఇచ్చిన మండిపల్లి

**రాయచోటి 13 జనవరి ప్రజా జ్యోతి**

రాష్ట్రంలో నియోజకవర్గాల పునర్విభజన జరిగే సందర్భంలో రాయచోటి కి జరిగిన అన్యాయాన్ని పూడ్చుకుందామని రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాయచోటి జిల్లా సాధన జేఏసీ నాయకులతో అన్నారు. జేఏసీ నాయకులు మంగళవారం ఉదయం మంత్రి మండిపల్లి క్యాంప్ ఆఫీసులో కలిసి 14 మండలాల కేంద్రంగా ఉన్న రాయచోటిని ప్రత్యేక జిల్లా చేయడానికి కృషి చేయాలని రాయచోటి ప్రత్యేక జిల్లా చిత్రపటం తో కలిపి వినతి పత్రం అందజేశారు. 3 లక్షల 49 వేల జనాభాతో పోలవరం, 6 లక్షల 4వేలతో అల్లూరి సీతారామరాజు జిల్లాలో ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అదేవిధంగా రాయచోటి కేంద్రంగా ఉన్న 14 మండలాలలో 8 లక్షల పైబడి జనాభా ఉన్న రాయచోటిని ప్రత్యేకంగా గుర్తించి జిల్లా చేయడానికి కృషి చేయాలని మంత్రిని జేఏసీ నాయకులు కోరారు. దీనికి స్పందించిన మండిపల్లి అన్నమయ్య జిల్లాలోని రైల్వే కోడూరు ను తిరుపతి తిరుపతిలోనూ రాజంపేట ని కడప లోను మదనపల్లి ను ప్రత్యేక జిల్లా చేయడం వలన భౌగోళికంగా రాయచోటి ఏకాకి అయిందని ఈ పరిస్థితుల దృష్ట్యా రాయచోటిని మదనపల్లిలో కలిపే పరిస్థితి వచ్చిందని అన్నారు. రాష్ట్రంలో నియోజకవర్గాల పునర్విభజన జరగబోయే సందర్భంలో ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి రాయచోటి కి జరిగిన అన్యాయాన్ని పూర్తిగా చర్చించి రాయచోటికి రాయచోటికి ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుందామని జేఏసీ నాయకులతో అన్నారు . జేఏసీ వారు ఇచ్చిన 14 మండలాల రాయచోటి ప్రత్యేక జిల్లా చిత్రపటాన్ని తాను పూర్తిగా పరిశీలించారని ఈ విషయాన్ని కూడా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని జేఏసీ



నాయకులతో ఆయన అన్నారు. మంత్రిగారిని కలిసిన వారిలో అధ్యక్షులుటి.ఈశ్వర్,ప్రధాన కార్యదర్శి ఎస్.రామాంజనేయులు జేఏసీ నాయకులు,జీవానందం గిరిబాబు యాదవ్, వీరబల్లి శ్రీనివాసులు రమేష్, చంద్రశేఖర్, మారుతి శంకర్, వల్లం తాతయ్య , శివకుమార్, ఉత్తేజ్ కుమార్, మల్లికార్జునశ్రీనివాసు రాజు,నాగరాజు శ్రీకాంత్,లక్ష్మీనారాయణ, రాయచోటి చెన్న కృష్ణ, నూరుల్లా జనసేన నాయకులు వినయ్ తుల తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి వేళా పేదల ముఖాల్లో చిరునవ్వులు

– పట్టుశాలి పేద ప్రజలకు చీరలు పంపిణీ చేసిన పట్టుశాలి సంక్షేమ సంఘం

**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :**

సంక్రాంతి పండుగ నేపథ్యంలో ప్రతీ ఒక్కరూ ఆనందోత్సవాల మధ్య పండుగను జరుపుకోవాలని పట్టుశాలి సంక్షేమ సంఘం సభ్యులు చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. పంపిన సూర్యం జ్ఞాపకార్థం వారి మనుమలు , మనుమరాలు సహాయంతో పొందూరు మండల కేంద్రంలో ఈ పంపిణీ కార్యక్రమాన్ని జరిపారు. ఈ సందర్భంగా పట్టుశాలి సంక్షేమ సంఘం అధ్యక్షులు పుంద్రు రామకృష్ణ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ కుటుంబాల మధ్య ఐక్యతను ,సమాజంలో మానవనీయ విలువలను పెంపొందించే మహత్తర పండుగ అని తెలిపారు. ఇటువంటి పండుగ వేళల్లో అవసరమైన వారికి సహాయం చేయడం ద్వారా పండుగ సార్దకత మరింత



పెరుగుతుందన్నారు. పట్టుశాలి పేద ప్రజలకు పట్టుశాలి సంక్షేమ సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ,భవిష్యత్ లో ఇటువంటి కార్యక్రమాలు మరెన్నో కొనసాగిస్తామని తెలిపారు. ఈ బాబు డాక్టర్ , డాక్టర్ బసవా ఆనంద్ , అట్ల



మణి మాస్టారు , రిటైర్డ్ ఉపాధ్యాయులు కోరుకొండ విజయ్ కుమార్, దండా సూరిబాబు ,కుల పెద్దలు చేతుల మీదుగా ప్రజలకు చీరలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పట్టుశాలి సంక్షేమ సంఘం సభ్యులు , ప్రజలు పాల్గొన్నారు.

## ఎక్కడైతే రాయచోటినిజిల్లాగాపోగొట్టుకున్నామో అదే జిల్లాను మళ్లీ నిలబెట్టే బాధ్యత నాది

-గడికోట శ్రీకాంత్ రెడ్డి

**రాయచోటి జనవరి 13 ప్రజా జ్యోతి**

రాయచోటి చరిత్ర గర్వపడే గడ్డ. ఉద్యమాలకు, త్యాగాలకు, ఆత్మగౌరవానికి నిలువెత్తు సాక్ష్యం. అలాంటి రాయచోటిని జిల్లాగా గుర్తింపు కోల్పోయిన రోజు ప్రతి రాయచోటి బిడ్డ గుండెల్లో బాధ, ఆవేదన తుఫానులా ఎగిసింది. ఆ బాధను మాటల్లో చెప్పలేరా కానీ ఆ బాధను చర్యలుగా మార్చే ధైర్యం ఉన్న నాయకుడు మాత్రం ఒక్కరే -- గడికోట శ్రీకాంత్ రెడ్డి. రాయచోటి జిల్లా కావాలన్నది వ్యక్తిగత ఆశ కాదు అది ప్రజల హక్కు. అభివృద్ధి కోసం, ఉద్యోగాల కోసం, పరిపాలన సౌలభ్యం కోసం, యువత భవిష్యత్తు కోసం రాయచోటి జిల్లాగా ఉండాల్సిందే. ఈ నిజాన్ని గట్టిగా గ్రహించి, రాజకీయ ప్రయోజనాలకు అతీతంగా ప్రజల గొంతుకగా నిలిచిన నాయకుడు గడికోట శ్రీకాంత్ రెడ్డి.ఎక్కడ తప్పు జరిగిందో అక్కడే సరిదిద్దాలి అన్న సిద్ధాంతంతో ముందుకు సాగుతున్న ఈ నాయకుడు, మాటలకే పరిమితం కాకుండా ప్రజల మధ్య ఉండి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటూ పోరాటానికి సిద్ధమవుతున్నాడు. రాయచోటి జిల్లా కోసం పోరాటం చేయడం ఆయనకు రాజకీయ లాభం కాదు అది ఆయన బాధ్యత.ప్రజల నమ్మకమే ఆయన బలం. పేదవాడి కన్నీటే తుడవడమేఆయన రాజకీయ ఆజెండా. రాయచోటిని జిల్లాగా తిరిగి నిలబెట్టే వరకు ఈ పోరాటం ఆగదు. ఇది ఒక వ్యక్తి పోరాటం కాదుఇది రాయచోటి ప్రజల ఆత్మగౌరవ యుద్ధం.నేడు రాయచోటి ప్రజలు ఒకటే నిర్ణయం తీసుకోవాలి. మన జిల్లా కోసం, మన భవిష్యత్తు కోసం, మన పిల్లల రేపటి కోసం గడికోట శ్రీకాంత్ రెడ్డి గారి వెంట నిలబడాలి. ఎందుకంటే రాయచోటి జిల్లాగా తిరిగి రావాలంటే -- గడికోట శ్రీకాంత్ రెడ్డి లాంటి నాయకుడు 2029 లో మీూా గ గెలవాలి.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం




**గుంతకల్లు జనవరి 13 (ప్రజా జ్యోతి):**

మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు గుంతకల్లు నియోజకవర్గం మూడు మండలాల 41మంది లబ్ధిదారులకు 28వ విడతలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు ఆయన సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్బంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ నియోజకవర్గం లోని ప్రజలు తమ ఆరోగ్య సమస్యలు బాగాలేక అప్పులు చేసి ఆసుపత్రుల నందు ఆరోగ్యం చూపించుకుని తమ పరిస్థితి ఇదని తనకు అర్జీ పెట్టుకున్నారని వారికి ఒక అన్నగా అండగా నిలిచి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారం తో వారికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేయడం జరిగింది అని తెలిపారు. కేవలం మన నియోజకవర్గం లో దాదాపుగా 41మంది లబ్ధిదారులకు 21,08,708రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశామని,రాష్ట్ర స్థాయిలో ఎక్కువగా సీఎం రిలీఫ్ ఫండ్ అందించిన నియోజకవర్గం మన నియోజక వర్గం అని ఈసందర్బంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తెలిపారు.ఈ కార్యక్రమం లో గుంతకల్లు నియోజకవర్గం కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గొర్ల బిక్షాలు సామ్రాజ్యం జ్ఞాపకార్థం పేదలకు దుప్పట్ల పంపిణీ

**బాపట్ల జనవరి 13 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**




తల్లిదండ్రుల జ్ఞాపకాలను సేవారూపంలో నిలిపే ఉద్దేశంతో నిర్వహించిన కార్యక్రమం బాపట్లలో మానవత్వానికి ప్రతీకగా నిలిచింది. బాపట్ల పట్టణంలోని మేధా కాలేజ్ ప్రాంగణంలో బీసీ సంఘం నాయకులు గొర్ల శ్రీనివాసరావు తమ తల్లిదండ్రులు గొర్ల బిక్షాలు -- సామ్రాజ్యం జ్ఞాపకార్థంగా పేదలకు దుప్పట్లు, భోజన ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు చాల పిల్ల ముప్పలలేని శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని, తన చేతులమీదుగా 120 మంది నిరుపేదలకు దుప్పట్లు మరియు భోజన ప్యాకెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,తల్లిదండ్రులను గౌరవిస్తూ, వారి జ్ఞాపకార్థం గ్రామపంచాయతం పరిధిలోని నిరుపేదలకు సహాయం చేయడం ఎంతో ఆనందంగా ఉంది. గొర్ల శ్రీనివాసరావు చూపిస్తున్న సేవా భావం ఆదర్శప్రాయమైనది. ఇలాంటి కార్యక్రమాల ప్రేరణతో త్వరలో తాము ఒక చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి సామాజిక సేవల్లో మరింత చురుకుగా పాల్గొనబోతున్నాం అని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గ్లోబల్ డయాగ్నోస్టిక్స్ ఎండి అండ్ ఫౌండర్ ఎం. లక్ష్మణ్ మాట్లాడుతూ,తల్లిదండ్రుల జ్ఞాపకార్థం వైద్య శిబిరాలు, సేవా కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప ఆలోచన. అలాంటి కార్యక్రమాల్లో మేమూ భాగస్వాములమవుతూ సేవలందిస్తున్నాం. సేవే పరమార్థమన్న భావనను ఇలాంటి కార్యక్రమాలు ప్రజల్లో బలంగా నాటుతున్నాయి అని అన్నారు. ఈ సేవా కార్యక్రమంలో ఎంఈఓ జి. ఏడుకొండలు, విలియంబుత్ మాజీ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్యామ్ లివింగ్స్టన్, సీపీఐఎం జిల్లా జనరల్ సెక్రెటరీ గంగయ్య, మాజీ కౌన్సిలర్ పులి వాసు తదితర ప్రముఖులు పాల్గొని కార్యక్రమాన్ని అభినందించారు. తల్లిదండ్రుల జ్ఞాపకాలను సేవామయంగా నిలిపే ఇటువంటి కార్యక్రమాలు సమాజానికి దిశానిర్దేశం చేస్తున్నాయని పలువురు ప్రశంసించారు.

# పర్యావరణ పరిరక్షణ మనందరి సామాజిక బాధ్యత

**-హరిత సొసైటీ వ్యవస్థాపకులు ఆర్.హరిబాబు**
**-బురిడి కంచరాం గ్రామంలో మొక్కలు నాటిన హరిత సొసైటీ**

**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:**

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి వ్యక్తిగత సామాజిక బాధ్యతగా భావించాలని హరిత సొసైటీ వ్యవస్థాపకులు ఆర్.హరిబాబు అన్నారు. పొందూరు మండలం బురిడి కంచరాం గ్రామంలో హరిత సొసైటీ, బురిడి కంచరాం శ్రీ అభయాంజనేయ యువజన కమిటీ ఆధ్వర్యంలో జరిగిన వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడారు. అభివృద్ధి, పట్టణీకరణ నెపంతో విచక్షణా రహితంగా వన విధ్వంసం చేస్తుంటే భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, నీరు, ఆహారం ఎలా లభిస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. యువ జనాభా అధికంగా ఉన్న భారతదేశంలో గ్రామీణ యువశక్తిని సరైన మావవతా విలువలతో భవిష్యత్ కు సిద్ధం చేయడం వలన వ్యక్తిగతంగానే కాక, తన చుట్టూ ఉన్న పరిసరాలలో మార్పు సాధించడం ద్వారా గ్రామాభివృద్ధికి తద్వారా



దేశాభివృద్ధికి కూడా తోడ్పాటు అందించవచ్చని ఈ సందర్భంగా తెలిపారు. ప్రస్తుత పరిస్థితులలో పర్యావరణ పరిరక్షణ యొక్క ఆవశ్యకత, ఒక్కసారి వాడి పారేసే పాలిథీన్, ప్లాస్టిక్ వలన పర్యావరణానికి, జీవకోటికి జరిగే అనర్ధాల గురించి హరిత సొసైటీ జనరల్ సెక్రెటరీ పి.తవిటినాయుడు గ్రామస్తులకు అవగాహన కలిగించారు. పర్యావరణ పరిరక్షణ, భవిష్యత్ తరాల ఆరోగ్యం దృష్ట్యా ఒక్కసారి వాడి పారేసే పాలిథీన్, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించే దిశగా గ్రామస్తులు చర్యలు తీసుకోవాలని, దానికి తమవంతు సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా తెలియజేసారు.బురిడి కంచరాం గ్రామంలో గల శ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆలయ ప్రాంగణంలో హరిత ఉద్యాన వన ఏర్పాటుకు అవసరమైన కొబ్బరి, మామిడి, ఉసిరి, గన్నేరు, వివిధ పూల మొక్కలు సమకూర్చామని సొసైటీ కోశాధికారి కలిశెట్టి ఆదినారాయణ అన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో గ్రామస్తుల సహకారంతో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో హరిత సొసైటీ కార్యకర్తలు చిన్నంనాయుడు, ఎ.ఎస్.ఐ ధనలక్ష్మి , కెంబూరి అప్పల నాయుడు, గ్రామ పెద్దలు అప్పలనాయుడు, రమణ , ఇప్పిలి సూరయ్య, సన్యాసినాయుడు , భాస్కరరావు, గణేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం క్రికెట్ టోర్నీ విజేతగా 'మెయిన్ టీమ్

**కూటమి ప్రభుత్వం ప్రత్యేక జీవో ద్వారా పోలీస్, విద్యాశాఖల్లో 420 ఉద్యోగాలను క్రీడాకారుల కోసం కేటాయించిందని తెలిపారు.లి**
**పోలవరం నియోజవర్గంలో క్రీడాకారులను ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన శిక్షణ, మౌలిక సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో క్రికెట్‌తో పాటు కబడ్డీ, వాలీబాల్, ముగ్గుల పోటీలు వంటి సాంప్రదాయ క్రీడలను కూడా నిర్వహించాలని సూచించారు.**

**జనవరి.. 13 (ప్రజాజ్యోతి పోలవరం ప్రతినిధి)**

సంక్రాంతి పండుగ సంబరాల్లో భాగంగా పోలవరం హైస్కూల్ గ్రౌండ్‌లో స్థానిక యువత ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ మంగళవారం ఘనంగా ముగిసింది. ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్ మ్యాచ్‌లో పోలవరం మెయిన్ టీమ్ ఘన విజయం సాధించి ట్రోఫీ ని కైవసం చేసుకుంది. హెూరాహెూరీగా ఫైనల్ పోరు ఫైనల్



మ్యాచ్‌లో పోలవరం మెయిన్ టీమ్ మరియు కమ్మరగూడెం టీమ్‌లు తలపడ్డాయి. ఇరు జట్లు హెూరాహెూరీగా తలపడగా, చివరికి పోలవరం మెయిన్ టీమ్ విన్నర్ గా, కమ్మరగూడెం టీమ్ రన్నర్ గా నిలిచాయి. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథరిటీ (శాప్ ) డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, ఆంధ్రప్రదేశ్ ట్రైకర్ చైర్మన్ బోరగం శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా హాజరై విజేతలకు నగదు బహుమతులు అందజేశారు.

ప్రథమ బహుమతి: విజేత జట్టుకు 20,000 రూ /- శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి అందజేశారు.

ద్వితీయ బహుమతి: రన్నరప్ జట్టుకు 10,000 రూ /- ట్రైకర్ చైర్మన్ బోరగం శ్రీనివాసులు అందజేశారు.

ఈ సందర్భంగా శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి మాట్లాడుతూ క్రీడాకారులకు ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను వివరించారు: ఉద్యోగ అవకాశాలు: కూటమి ప్రభుత్వం ప్రత్యేక జీవో ద్వారా పోలీస్, విద్యాశాఖల్లో 420 ఉద్యోగాలను క్రీడాకారుల కోసం కేటాయించిందని తెలిపారు. పోలవరం మండల క్రీడాకారులను ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన శిక్షణ, మౌలిక సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో క్రికెట్‌తో పాటు కబడ్డీ, వాలీబాల్, ముగ్గుల పోటీలు వంటి సాంప్రదాయ క్రీడలను కూడా నిర్వహించాలని సూచించారు. పాల్గొన్న వారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు విజయ్ నాయక్, నరేష్ చౌదరి, టోర్నమెంట్ నిర్వాహకులు, స్థానిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు.

# హెల్మెట్లు ధరించండి ప్రాణాలను కాపాడుకోండి

**-అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం లక్కిరెడ్డిపల్లె సీఐ కృష్ణంరాజు నాయక్**

**లక్కిరెడ్డిపల్లె జనవరి 13 ప్రజా జ్యోతి**

హెల్మెట్ ధరించడంతో యాక్సిడెంట్లో ప్రాణాలు నుండి బయటపడవచ్చు అని లక్కిరెడ్డిపల్లె సిఐ కృష్ణంరాజు నాయక్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని మర్రిచెట్టు వద్ద నుండి లక్కిరెడ్డిపల్లె ఎస్సై గోల్కొండ శోభతో కలిసి పోలీస్ సిబ్బంది,ధ్విచక్ర వాహనదారులు లక్కిరెడ్డిపల్లె మూడు రోడ్ల కూడలి వరకు హెల్మెట్ ధరించి ర్యాలీ నిర్వహించి,వాహనదారులకు హెల్మెట్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ కృష్ణంరాజు నాయక్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ పురస్కరించుకుని పట్టణాల నుండి గ్రామాలకు వచ్చే ద్విచక్ర వాహనదారులు వారి ప్రయాణాలలో తప్పక హెల్మెట్ ధరించాలని సూచించారు. అతివేగం ప్రమాదకరమని అన్నారు. తల్లిదండ్రులు వారి పిల్లలకు ద్విచక్ర వాహనాలను ఇవ్వకుండా జాగ్రత్త పడాలన్నారు. హెల్మెట్ ధరించడం తో చిన్నచిన్న ప్రమాదాలే కాకుండా పెద్ద ప్రమాదాల నుండి కూడా బయటపడవచ్చునని అన్నారు. ప్రతి వాహనదారుడు హెల్మెట్ ధరించడం తప్పనిసరిగా అలవాటు చేసుకోవాలని సూచించారు. హెల్మెట్ లేని ప్రయాణం సురక్షితం కాదని,



హెల్మెట్ లేనిపక్షంలో తప్పక అపరాధ రుసుము కట్టాల్సి ఉంటుందని అన్నారు. కావున ప్రతి వాహనదారుడు వారి రోజు వారి ప్రయాణంలో హెల్మెట్ వాడకం అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది బాలరాజు, గంగాధర్, ఫయాజ్, ఫిరోజ్, ద్విచక్ర వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

# మేడారం జాతర ఫుల్ షెడ్యూల్

**వరంగల్ :** ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరుగాంచిన మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతరకు రంగం సిద్ధమైంది. జనవరి 29న సమ్మక్క దేవత గద్దెపై ప్రతిష్ఠించబడటంతో పాటు, భక్తుల మొక్కుల సమర్పణ, దేవతల వనప్రవేశంతో జాతర ముగుస్తుంది. తెలంగాణ ప్రభుత్వం రూ. 100 కోట్లకు పైగా నిధులతో విస్తృత ఏర్పాట్లు చేస్తోంది.ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరుగాంచిన మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతరకు సమయం దగ్గర పడుతోంది. ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారం గ్రామం వనదేవతల రాక కోసం ముస్తాబవుతోంది. కోట్లాది మంది భక్తుల ఆరాధ్య దైవాలైన సమ్మక్క-సారలమ్మల మహా జాతర గడియలు సమీపిస్తుండటంతో అటవీ ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. నాలుగు రోజుల పాటు అశేష జనవాహిని మధ్య జరిగే ఈ మహా ఉత్సవానికి ఇప్పటికే పూజారులు ముహూర్తాలు ఖరారు చేశారు.

**జాతర కీలక ఘట్టాలు.. పూర్తి షెడ్యూల్ ఇదే..**

మహా జాతరకు రెండు వారాల ముందు నుంచే మేడారంలో ఆచార వ్యవహారాలు మొదలవుతాయి.

జనవరి 14 గుడిమెలిగే పండగ: దేవతలకు ధూపదీప నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

జనవరి 21న మండమెలిగే పండగ: జాతర విజయవంతం కావాలని కోరుతూ పూజారులు దేవతలను ప్రార్థిస్తారు. ఈ రెండు పండుగలు ముగియడంతోనే మేడారంలో జాతర వాతావరణం పీక్ స్టేజ్‌కు చేరుకుంటుంది.

వనదేవతలు గద్దెలకు చేరుకునే క్రమం అత్యంత భక్తిశ్రద్ధల మధ్య సాగుతుంది.

జనవరి 27: మహబూబాబాద్ జిల్లా నుంచి పగిడిద్దరాజు, కన్నెపల్లి నుంచి జంపన్న మేడారానికి పయనమవుతారు.

జనవరి 28: కన్నెపల్లి నుంచి సారలమ్మ, కొండాయి నుంచి



గోవిందరాజులు, పూనుగొండ్ల నుంచి పగిడిద్దరాజు గద్దెలపై కొలువుదీరుతారు.

**జనవరి 29 (కీలక ఘట్టం)**

చిలుకలగుట్ట నుంచి కుంకుమ భరిణె రూపంలో ఉన్న సమ్మక్క దేవతను పూజారులు తీసుకువచ్చి గద్దెపై ప్రతిష్ఠిస్తారు. ఈ సమయంలో భక్తుల పూనకాలు, శివసత్తుల విన్యాసాలతో అడవి దద్దరిల్లుతుంది.

జనవరి 30: భక్తులు సమర్పించే నిలువెత్తు బంగారం (బెల్లం) మొక్కులతో గద్దెలు నిండిపోతాయి.

జనవరి 31: దేవతల వనప్రవేశంతో జాతర ముగుస్తుంది.

ఫిబ్రవరి 4న నిర్వహించే తిరుగువారం పండుగతో ఉత్సవాలు అధికారికంగా సమాప్తమవుతాయి.

**ప్రభుత్వ ఏర్పాట్లు – అభివృద్ధి పనులు**

ఈసారి రికార్డు స్థాయిలో భక్తులు వస్తారనే అంచనాతో తెలంగాణ ప్రభుత్వం రూ. 100 కోట్లకు పైగా నిధులతో ఏర్పాట్లు చేస్తోంది. గద్దెల ప్రాంగణంలో భక్తుల రద్దీని తట్టుకునేలా క్యూలైన్లను వెడల్పు చేశారు. జంపన్న వాగు వద్ద స్నాన ఘట్టాలను ఆధునీకరించారు. ఆర్టీసీ వేల సంఖ్యలో ప్రత్యేక బస్సులను నడుపుతోంది. అడవిలో తాత్కాలిక వైద్య శిబిరాలు, నిరంతర విద్యుత్ సరఫరా కోసం ప్రత్యేక గ్రిడ్లను ఏర్పాటు చేశారు. లక్షలాది మంది భక్తులు వచ్చినా ఇబ్బంది కలగకుండా వేల మంది సిబ్బందితో పారిశుధ్య పనులను పర్యవేక్షిస్తున్నారు.

## ఎమ్మెల్యే వసంత కు,మండల ప్రజలకు భోగి--సంక్రాంతి--కనుమ శుభాకాంక్షలు..!!

**జి.కొండూరు తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు వేములకొండ వెంకటేశ్వరరావు, కార్యదర్శి లంక నాగేశ్వరరావు...!!**

**జి.కొండూరు:(జనవరి 13,ప్రజా జ్యోతి బ్యూరో బి.నాగేశ్వరరావు జి.కొండూరు):**

జి.కొండూరు తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు వేములకొండ వెంకటేశ్వరరావు అలాగే కార్యదర్శి లంక నాగేశ్వరరావు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తూ...మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ కు,జి.కొండూరు మండల ప్రజలకు, తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు భోగి, సంక్రాంతి మరియు కనుమ పండుగల సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ పండుగలు ప్రతి కుటుంబానికి సుఖసంతోషాలు, ఆరోగ్యం, ఐశ్వర్యం కలిగించాలని, రైతులకు మంచి పంటలు పండాలని వారు ఆకాంక్షించారు. ప్రజలందరి జీవితాల్లో ఆనందం వెల్లివిరియాలని,రాష్ట్రం అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలని కోరుకున్నారు.



## మాజీ ఎమ్మెల్యే విజయమ్మ చేతుల మీదుగా సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**బద్వేల్ జనవరి 13 (ప్రజా జ్యోతి న్యూస్)**

బద్వేల్ నియోజకవర్గంలోని పలువురు లబ్ధిదారులకు రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ. 24,19,131/- (ఇరవై నాలుగు లక్షల పందొమ్మిది వేల నూట ముప్పై ఒక్క రూపాయలు) విలువైన చెక్కులను బద్వేల్ టీడీపీ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే విజయమ్మ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు నిరుపేదల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని కొనియాడారు. ఖరీదైన వైద్యం చేయించుకోలేని స్థితిలో ఉన్న సామాన్యులకు సీఎం రిలీఫ్ ఫండ్ ఒక సంజీవనిలా మారుతోందని ఆమె పేర్కొన్నారు. బద్వేల్ నియోజకవర్గంలో రితేష్ రెడ్డి గారి ఆధ్వర్యంలో బాధితుల అభ్యర్థనలను త్వరితగతిన పరిష్కరించి, సీఎం నిధి నుండి సహాయం అందేలా చూస్తున్నామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ టౌన్ అధ్యక్షులు గుర్రంపాటి వెంగళ్రెడ్డి, ముస్లిం మైనారిటీ నాయకులు బిగ్ బాస్, అట్లూర్ మండల పార్టీ అధ్యక్షులు మల్లికార్జున రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు సుధారాణి, టీడీపీ పట్టణ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఉపాధ్యాయుడు

**బద్వేల్ జనవరి 13 (ప్రజా జ్యోతి న్యూస్)**

భర్త మరణంతో ఆసరా కోల్పోయిన అనాధ మహిళకు నగదు మరియు నిత్యావసరాల సరుకులను అందజేసి మానవత్వం చాటుకున్న మూలపల్లి పాఠశాల ఉపాధ్యాయుడు కొన్ని నెలలకు ముందు సొంత ఖర్చుతో' మరుగుదొడ్డిని' కూడా ఏర్పాటు చేసి మానవత్వం చాటుకున్న ఉపాధ్యాయుడు. కాశినాయన మండలం నరసాపురం గ్రామానికి చెందిన గోసల సుబ్బమ్మ అనే మహిళ పూసలు అమ్ముకుంటూ జీవనం సాగించేది రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితి గోసల సుబ్బమ్మది, ఆరు



సంవత్సరాలుగా షుగర్ వ్యాధితో బాధపడుతూ ఇటీవల షుగర్ ఎక్కువై కాలు పూర్తిగా దెబ్బతిని జీవనాధారం కోల్పోయింది, ఆసరాగా ఉన్న భర్త కూడా కొన్ని రోజుల కిందట గుండెపోటుతో మరణించడం జరిగింది ఆమె జీవన పరిస్థితి విదారకరం. ఆమె పరిస్థితి తెలుసుకున్న మూలపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడైన జీ.వి .చంద్రశేఖర్ ఆచారి ఆమె వైద్య ఖర్చుల నిమిత్తం 8000 రూపాయలు నగదును, సంక్రాంతి పండుగ సందర్భంగా తన స్నేహితుల సహకారంతో 6000 వేల రూపాయలు విలువచేసే నిత్యవసర సరుకులు, సంక్రాంతి పండుగకు కొత్త బట్టలు ఏర్పాటు చేయడం జరిగింది. గతంలో ఇదే ఉపాధ్యాయుడు మానవత్వం చాటుకుని గోసల సుబ్బమ్మకు మరుగుదొడ్డిని కూడా 40 వేల రూపాయలతో ఏర్పాటుచేసి మానవత్వం చాటుకున్నాడు. మానవత్వంతో సుబ్బమ్మ కుటుంబానికి సహాయం చేసిన మూలపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయుడైన జీ.వి. చంద్రశేఖర ఆచారిని గ్రామస్తులు అభినందించడం జరిగింది. సుబ్బమ్మ కుటుంబం కృతజ్ఞతలు తెలిపారు.

## ఇల్లెందు మండలంలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్

**ఇల్లెందు :** ఇల్లెందు మండలంలో అధికార కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. కాంగ్రెస్‌కు చెందిన 150 కుటుంబాలు, ఐదుగురు వార్డు సభ్యులు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దిండిగాల రాజేందర్ ఆధ్వర్యంలో ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జి హరిప్రియ నాయక్ సమక్షంలో మంగళారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఇల్లెందు మండలం మర్రిగూడెం పంచాయతీలో బీఆర్ఎస్ పార్టీ మర్రిగూడెం నాయకురాలు యదలపల్లి రేణుక ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మర్రిగూడెం, కొమ్ముగూడెం గ్రామ పంచాయతీలకు చెందిన ఇండిపెండెంట్, ఎన్డీ పార్టీలో గెలిచిన ఐదుగురు వార్డు మెంబర్లు, అధికార కాంగ్రెస్ పార్టీ నుండి 100 కుటుంబాలు, అలాగే ఎన్డీ, ఇతర పార్టీల నుండి 50 కుటుంబాలు మొత్తం 150 కుటుంబాలు మండల అధ్యక్షుడు శీలం రమేశ్ అధ్యక్షతన బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రానున్న మున్సిపాలిటీ, ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందనడానికి చేరికలను చూస్తే అర్థమవుతుందన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి అండగా ఉంటామని, ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. అనంతరం వివిధ గ్రామాలకు చెందిన యువకులకు క్రీడా కిట్లను పంపిణీ చేశారు.




# ‘మన శంకరవరప్రసాద్ గారు‘ ఫస్ట్ డే కలెక్షన్స్ ప్రకటన

చిరంజీవి– అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన ‘మన శంకరవరప్రసాద్ గారు‘ సినిమా ఫస్ట్ డే కలెక్షన్స్ ప్రకటించారు. సంక్రాంతి కానుకగా జనవరి 12న విడుదలైన ఈ మూవీ పాజిటీవ్ టాక్ తెచ్చుకుంది. ఇందులో చిరంజీవితో పాటు వెంకటేశ్, నయనతార, కేథరిన్ థ్రెసా, సచిన్ ఖేడ్కేర్ తదితరులు నటించారు. ఈ మూవీని సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మించారు. భోళా శంకర్ వంటి డిజాస్టర్ తర్వాత చిరుకు భారీ హిట్ పడిందని ఫ్యాన్స్ ఫుల్ జోష్‌లో ఉన్నారు. ‘మన శంకరవరప్రసాద్ గారు‘ ప్రీమియర్స్‌తో కలిపి ఫస్ట్ డే భారీ కలెక్షన్స్ రాబట్టింది. ఈ మూవీ ప్రపంచవ్యాప్తంగా రూ. 84కోట్లు రాబట్టినట్లు చిత్ర నిర్మాణ సంస్థ షైన్ స్క్రీన్స్ ప్రకటించింది. మెగాస్టార్ చిరంజీవి కెరీర్‌లోనే రెండో అతిపెద్ద ఓపెనింగ్ చిత్రంగా ‘మన శంకరవరప్రసాద్ గారు‘ నిలబడింది. ‘సైరా నరసింహా రెడ్డి‘ చిత్రానికి మొదటిరోజు రూ. 85 కోట్లు వచ్చిన విషయం తెలిసిందే. ఖైదీ నంబర్ 150‘కి (రూ. 51 కోట్లు), వాల్తేరు వీరయ్య (రూ. 49.10 కోట్లు), గాడ్ ఫాదర్ (రూ. 32.70 కోట్లు), ఆచార్య ( రూ. 52 కోట్లు), భోళా శంకర్ (రూ. 28 కోట్లు) వచ్చాయి.




# 100 ఎకరాల పొలం కావాలి.. నటులు మాత్రం వద్దు

## మీనాక్షి చౌదరి కండీషన్స్ వైరల్

టాలీవుడ్‌లో “లక్కీ హీరోయిన్”గా పేరు తెచ్చుకున్న అందాల భామ మీనాక్షి చౌదరి ప్రస్తుతం వరుస సినిమాలతో ఫుల్ జోష్‌లో కొనసాగుతోంది. గత ఏడాది సంక్రాంతికి విడుదలైన ‘వస్తున్నాం’ సినిమాతో భారీ విజయాన్ని తన ఖాతాలో వేసుకున్న ఆమె, ఇప్పుడు మరోసారి పండగ సీజన్‌ను టార్గెట్ చేస్తోంది. యంగ్ హీరో నవీన్ పోలిశెట్టితో కలిసి నటించిన తాజా చిత్రం ‘అనగనగా ఒక రాజు’ తో ఈసారి కూడా ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన టీజర్, ట్రైలర్, పాటలు మంచి స్పందన తెచ్చుకోగా, ప్రమోషన్స్‌లో మీనాక్షి చౌదరి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ముఖ్యంగా ప్రీ రిలీజ్ ఈవెంట్స్, ఇంటర్వ్యూల్లో ఆమె మాట్లాడిన సరదా వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇటీవల ఓ ప్రమోషనల్ ఈవెంట్‌లో తనకు కాబోయే భర్త గురించి మాట్లాడిన మీనాక్షి చౌదరి, కొన్ని ఆసక్తికరమైన ‘కండిషన్స్’ పెట్టి అందరినీ నవ్వులు పూయించింది. తన భర్త డాక్టర్, నటుడు లేదా మిస్టర్ ఇండియా మాత్రం అసలు కాకూడదని స్పష్టం చేసింది. తాను ఇప్పటికే సినిమా రంగంలో ఉన్నానని, ఇంట్లో మరోసారి అదే ప్రొఫెషన్ అవసరం లేదని చమత్కారంగా వ్యాఖ్యానించింది. అంతేకాదు, తన జీవిత భాగస్వామికి 100 ఎకరాల పొలం ఉండాలి అంటూ చెప్పిన మాటలు ఈవెంట్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వ్యవసాయం, పల్లెటూరి వాతావరణం అంటే తనకు చాలా ఇష్టమని తెలిపింది. ఇక ఇంటి పనుల విషయంలో కూడా మీనాక్షి తన స్టైల్‌లో కండిషన్స్ పెట్టింది. వంట చేయడం, బట్టలు ఉతకడం, ఐరన్ చేయడం వంటి పనులు రావాలని చెప్పి నవ్వులు పూయించింది. అబ్బాయికి గతంలో బ్రేకప్స్ ఉన్నా తనకు ఎలాంటి అభ్యంతరం లేదని, అయితే పొడవుగా ఉండాలని మాత్రం కచ్చితంగా చెప్పింది. రోజుకు రెండు మూడు సార్లు లవ్ ప్రపోజ్ చేస్తూ, గిఫ్ట్స్ ఇచ్చే వ్యక్తే తన “రాజు” అంటూ సరదాగా పేర్కొంది. ఇటీవల కొంతకాలంగా మీనాక్షి చౌదరికి టాలీవుడ్ హీరోలతో ప్రేమాయణం ఉందంటూ పలు రూమర్స్ వినిపించాయి. అయితే వాటన్నింటినీ ఆమె ఖండిస్తూ, పూర్తిగా అబద్ధమని కొట్టి పారేసింది. ప్రస్తుతం తన పూర్తి ఫోకస్ సినిమాలపైనే ఉందని స్పష్టం చేసింది. ‘అనగనగా ఒక రాజు’ సినిమాతో పాటు మీనాక్షి చౌదరి ఇతర భాషల్లోనూ బిజీగా ఉంది. కోలీవుడ్ స్టార్ హీరో విక్రమ్ నటిస్తున్న 63వ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తోంది. అలాగే తమిళంలో ‘వృషకర్మ’ అనే చిత్రంలోనూ కీలక పాత్ర పోషిస్తోంది.

# నాలుగు రోజుల్లో రూ.200 కోట్లు.. ‘ది రాజాసాబ్’ రికార్డు కలెక్షన్స్!

రెబల్ స్టార్ ప్రభాస్ నటించిన ‘ది రాజాసాబ్’మూవీకి మిక్స్‌డ్ టాక్ వచ్చినా.. బాక్సాఫీస్ వద్ద మాత్ర భారీ కలెక్షన్స్‌తో దూసుకెళ్తోంది. తొలి రోజే రూ. 112 కోట్లు వసూలు చేసిన ‘రాజాసాబ్’... నాలుగు రోజుల్లో ప్రపంచ వ్యాప్తంగా 201 కోట్ల రూపాయలకు పైగా వసూళ్లను సాధించింది. ఈ మేరకు మేకర్స్ అధికారికంగా ఓ పోస్టర్‌ని విడుదల చేశారు. సినిమాకు మిశ్రమ స్పందన వచ్చినప్పటికీ ఈ రేంజ్‌లో కలెక్షన్స్ రాబట్టడం చూసి ట్రేడ్ వర్గాలు షాకవుతున్నాయి. అయితే ప్రభాస్ స్థాయికి ఈ కలెక్షన్స్ తక్కువే కానీ.. పోటీలో చిరంజీవి లాంటి సినిమాలు ఉన్నప్పటికీ ఈ స్థాయిలో రావట్టడం గొప్ప విషయం. మారుతి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని పిపుల్ మీడియా ఫ్యాక్టర్ బ్యానర్ పై టీజీ విశ్వప్రసాద్ నిర్మించారు. కృతి ప్రసాద్. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ హీరోయిన్లుగా నటించారు. సంక్రాంతి కానుకగా ఈ నెల 9న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. హాలీడేస్ సీజన్ లో ఫస్ట్ వీక్ “రాజా సాబ్“ హ్యూజ్ నెంబర్స్ క్రియేట్ చేస్తుందనే అంచనాలు ఏర్పడుతున్నాయి.




# భాషతో సంబంధం లేదు.. నచ్చితే ఓకే చెప్తా కల్యాణి ప్రియదర్శన్

ఇటీవల ‘లోకా: ఛాప్టర్ 1 – చంద్ర‘ చిత్రంతో అదిరిపోయే విజయాన్ని అందుకున్న నటి ‘కల్యాణి ప్రియదర్శన్‘. అందులో సూపర్ హీరో పాత్రలో నటించి మలయాళంతో పాటు, తమిళం తెలుగు, ప్రేక్షకులను అలరించారు. అంతేకాకుండా మాతృభాషతో పాటూ తెలుగు, తమిళం భాషల్లో కథానాయికిగా నటిస్తూ బిజీగా ఉన్న ఈ బ్యూటీ తాజాగా బాలీవుడ్ లోకి ఎంట్రీ ఇవ్వడానికి రెడీ అవుతున్నారనే ప్రచారం జరుగుతోంది. ఈ సందర్భంగా ఇటీవల ఈ అమ్మడు ఒక భేటీలో పేర్కొంటూ లోకా చిత్రం తరువాత తనకు పలు భాషల్లో పలు అవకాశాలు వస్తున్నాయని చెప్పారు. అయితే మంచి పాత్ర అని అనిపిస్తే నటించడానికి సిద్ధమని పేర్కొన్నారు. మరాఠీ, హిందీ, తెలుగు, తమిళం, మలయాళ భాషలను తాను ఎప్పుడు వేర్వేరుగా చూడనన్నారు. కథ చెప్పడం అన్నది ప్రపంచ భావోద్వేగం అన్నారు. ఒక మంచి కథలో నటించే అవకాశం వస్తే పూర్తి సమయాన్ని కేటాయించి, మనసుపెట్టి నటించడానికి తాను ఎప్పుడు సిద్ధమే అన్నారు. కాగా ఈమె రవి మోహన్ సరసన నటించిన జీనీ చిత్రం నిర్మాణ కార్యక్రమం పూర్తిచేసుకుని త్వరలో తెరపైకి రావడానికి సిద్ధమవుతోంది. కాగా ప్రస్తుతం కార్తీ కి జంటగా మార్షల్ చిత్రంలో నటిస్తున్నారు. మరిన్ని చిత్రాలు తన కోసం ఎదురుచూస్తున్నట్లు తనుస్వయంగా చెప్పారు. అదేవిధంగా తనకు సూపర్ హీరో ఇమేజ్ తెచ్చిపెట్టిన లోకా చిత్రానికి పార్ట్ 2 కూడా ఉంది. ఇందులో కూడా ఆమె నాయకగా నటించే అవకాశాలు మెండుగా ఉన్నాయి. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలో వెలువడే అవకాశం ఉంది.



# బాలీవుడ్‌లో హద్దులు దాటుతున్న పీఆర్ వ్యూహాలు

బాలీవుడ్ నటి తాప్సీ పన్ను ఇటీవల హిందీ చిత్ర పరిశ్రమలో పెరుగుతున్న పబ్లిసిటీ సంస్కృతిపై తన అభిప్రాయాన్ని బహిరంగంగా వ్యక్తం చేశారు. గత రెండేళ్లలో బాలీవుడ్‌లో పీఆర్ వ్యూహాలు పూర్తిగా మారిపోయాయని, ఇప్పుడు ప్రమోషన్ అనేది కేవలం తమ సినిమా గురించి మాట్లాడటానికే పరిమితం కాకుండా, ఇతరులను తక్కువగా చూపించే స్థాయికి వెళ్లిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో కొన్ని పీఆర్ టీమ్స్ తమ సినిమాలకు హైప్ క్రియేట్ చేయడానికి ఇతర నటులు, సినిమాలపై నెగటివ్ కథనాలు ప్లాంట్ చేస్తున్నాయి. ఇది ఒక రకమైన పోటీ కాదు, పూర్తిగా తప్పుదారి పట్టిన విధానం” అని వ్యాఖ్యానించారు. సినిమా కంటెంట్, నటన, కథ బలం గురించి మాట్లాడాల్సిన చోట, వ్యక్తిగత విమర్శలు లేదా ఇతరులపై నిందలు వేయడం ట్రెండ్‌గా మారిందని ఆమె అభిప్రాయపడ్డారు. ఇలాంటి పీఆర్ గేమ్స్‌లో తాను ఎప్పుడూ భాగం కాలేదని తాప్సీ స్పష్టం చేశారు. నేను అలాంటి వ్యూహాలకు దూరంగా ఉండటం పట్ల చాలా రిలీఫ్‌గా ఫీలవుతున్నాను. నా పని నా సినిమాల ద్వారా మాట్లాడాలని నమ్ముతాను. ఇతరులను కిందకు లాగి పైకి రావడం నాకు ఇష్టం లేదు అని ఆమె తెలిపారు. ఈ మాటలు ఇండస్ట్రీలో ఆరోగ్యకరమైన పోటీ అవసరాన్ని గుర్తు చేస్తున్నాయని సినీ విశ్లేషకులు అంటున్నారు. తాప్సీ వ్యాఖ్యలు బాలీవుడ్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. ప్రస్తుతం స్టార్ ఇమేజ్, సోషల్ మీడియా ట్రెండ్స్, వైరల్ కథనాలే సినిమాల భవితవ్యాన్ని నిర్ణయిస్తున్న సమయంలో, ఆమె చేసిన ఈ వ్యాఖ్యలు పీఆర్ వ్యవస్థపై పెద్ద చర్చకు దారి తీస్తున్నాయి.



Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,